తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ | శనివారం 01 ఫిబ్రవరి 2025 | పేజీలు-20

# ఉస్మానియా నూతన ఆస్పత్రికి సీఎం శంకుస్థాపన

మొత్తం 26.3 ఎకరాల విస్తీర్ణంలో నూతన ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణం

2 వేల పడకల సామర్థ్యంతో ఆస్పత్రి నిర్మాణానికి నిర్ణయం తీసుకుంది ప్రభుత్వం.



# ట్రాఫిక్ సమస్యలకు ఇక చెక్

ఎక్కడ రద్దీ ఉన్నా మీ మొబైల్‌కు సమాచారం

సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో ట్రాఫిక్ అలెర్ట్ లాంచ్ ప్రోగ్రాం

"ట్రాఫిక్ పల్స్" పేరుతో ఆన్‌లైన్ ప్లాట్‌ఫాంను ప్రారంభించిన సీపీ అవినాష్ మహంతి

ట్రాఫిక్ ఇబ్బందులపై ముందుగా అలర్ట్ చేయనున్న సైట్

ట్రాఫిక్ సమస్యలను తగ్గించడంతో పాటు ప్రయాణికుల సమయాన్ని ఆదా చేసేందుకు సైబరాబాద్ పోలీసులు "ట్రాఫిక్ పల్స్" పేరుతో ఓ కొత్త ప్లాట్‌ఫాంను అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ ప్లాట్‌ఫాం ఆయా మార్గాల్లో ట్రాఫిక్ సమస్యలను ముందుగా గుర్తించి ప్రయాణికులకు, వాహనదారులకు సమాచారం చేరవేస్తుంది. రియల్ టైమ్ ట్రాఫిక్ అప్డేట్స్ తెలియడంతో ప్రయాణికులు ప్రత్యామ్నాయ మార్గాల్ని ఎంచుకునే అవకాశం ఉంటుంది. ఇంతకీ ఈ ప్లాట్‌ఫాం ఏంటి ఎలా పనిచేస్తుంది? దీనివల్ల ప్రయోజనాలేంటో ఈ కథనంలో తెలుసుకుందాం.



# తెలంగాణ ఆర్థిక సంక్షోభం
# ఆర్థిక ఎమర్జెన్సీ తప్పనిసరి

రాష్ట్ర ఖజానా ఖాళీ.. ఉద్యోగుల జీతాలకూ సమస్యే..

కార్పొరేషన్లు, రాజకీయ నియామకాలు.. ప్రజాధనం దుర్వినియోగం

దుబారా ఖర్చులతో ప్రజాసొమ్ము దుర్వినియోగం.. పెట్టుబడుల ఆహ్వానం.. కేవలం మాటల మూటలే

రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గమనించి, తక్షణమే ఆర్థిక ఎమర్జెన్సీ ప్రకటించాలి

గవర్నర్‌కు బిజెపి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ విజ్ఞప్తి



## ట్రాఫిక్ సమస్యలకు ఇక చెక్

ట్రాఫిక్ సమస్యలను తగ్గించడంతో పాటు ప్రయాణికుల సమయాన్ని ఆదా చేసేందుకు సైబరాబాద్ పోలీసులు "ట్రాఫిక్ పల్స్" పేరుతో ఓ కొత్త ప్లాట్‌ఫాంను అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ ప్లాట్‌ఫాం ఆయా మార్గాల్లో ట్రాఫిక్ సమస్యలను ముందుగా గుర్తించి ప్రయాణికులకు, వాహనదారులకు సమాచారం చేరవేస్తుంది. రియల్ టైమ్ ట్రాఫిక్ అప్డేట్స్ తెలియడంతో ప్రయాణికులు ప్రత్యామ్నాయ మార్గాల్ని ఎంచుకునే అవకాశం ఉంటుంది. ఇంతకీ ఈ ప్లాట్‌ఫాం ఏంటి? ఎలా పనిచేస్తుంది? దీనివల్ల ప్రయోజనాలేంటో ఈ కథనంలో తెలుసుకుందాం.

**ముందుగానే సమాచారం**

మనం ట్రాఫిక్‌లో ఎక్కడైన ఇరుక్కుంటే ముందు ప్రమాదం, ధర్నా, ఇంకేమైనా జరిగి ఉండొచ్చు అనుకుంటాం. లేదా ట్రాఫిక్ పోలీసులు సరిగ్గా పనిచేయకుండా ఏం చేస్తున్నారని తిట్టుకుంటాం. ఇక హైదరాబాద్ లాంటి మహానగరాల్లో అయితే నిత్యం వాహనదారులు ట్రాఫిక్‌తో కుస్తీ పడుతుంటారు. సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో వీటన్నిటికి చెక్ పెట్టేందుకు పోలీసులు ట్రాఫిక్ పల్స్ అనే ఆన్‌లైన్ ప్లాట్‌ఫాంను అందుబాటులోకి తీసుకొచ్చారు. రహదారుల్లో ట్రాఫిక్ జామ్ అయినా, ప్రమాదం జరిగినా, ట్రాఫిక్ ఆంక్షలు, దారిమళ్లింపులున్నా ముందుగానే ప్రయాణికులను ముందే అలెర్ట్ చేస్తుంది. తద్వారా వారు ప్రత్యామ్నాయ మార్గాన్ని ఎంచుకుని ప్రయాణం సులభం చేసుకోవచ్చు. అలాగే వాహనదారులకు సరైన కారణాలు తెలియడం వల్ల ట్రాఫిక్ పోలీసులపై కూడా పాజిటివ్‌నెస్ పెరుగుతుంది.

"ట్రాఫిక్ సమస్యలపై ముందు సైబరాబాద్ సోషల్ మీడియా హ్యాండిల్స్?లో సమాచారం ఇచ్చాము. చాలామంది అందుకు స్పందించారు. అలా వెబ్?సైట్? రూపొందించాలి అనుకున్నాం. ఐదు, ఆరు నెలల నుంచి వెబ్?సైట్? రూపొందించాం. ఇది ట్రాఫిక్ అలర్ట్స్? ఇస్తుంది. ఫోన్? నంబరుతో రిజిస్టర్? చేసుకోవాలి. ట్రాఫిక్? ఉన్నా, దారి మళ్లింపులు ఉన్నా ఫోన్?కు పంపిస్తుంది." అవినాష్ మహంతి, సైబరాబాద్ సీపీ రియల్ టైమ్ ట్రాఫిక్ అలర్ట్ : సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో ట్రాఫిక్ అలెర్ట్ లాంచ్ కార్యక్రమంలో సీపీ అవినాష్ మహంతి ట్రాఫిక్ పల్స్ ఆన్‌లైన్ ప్లాట్‌ఫాంను ప్రారంభించారు. సైబరాబాద్ ట్రాఫిక్ పోలీస్, సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఈ ప్లాట్‌ఫాం అందుబాటులోకి వచ్చింది. ట్రాఫిక్ పల్స్ అంటే సైబరాబాద్ ట్రాఫిక్ పోలీస్ అందిస్తున్న రియల్ టైమ్ ట్రాఫిక్ అలర్ట్ సర్వీస్. ఇది ట్రాఫిక్ సమస్యలను ముందుగా గుర్తించి ప్రయాణికులకు, వాహనదారులకు సమాచారం చేరవేస్తుంది. మొబైల్ నెంబర్, ఓటీపీ నమోదు చేసి ఇందులో రిజిస్టర్ అవ్వాలి. ముఖ్యమైన దారుల్లో ట్రాఫిక్ సమాచారం, ఆంక్షలు, దారి మళ్లింపులు, మార్గదర్శకాలు, ఇతర అప్డేట్స్ అన్నీ వాట్సాప్, గూగుల్ ఆర్సీఎస్, ఎస్?ఎమ్?ఎస్? ద్వారా సమాచారం అందుతుంది. ఈ సమాచారం స్క్రీన్‌పై ఫ్లాష్ మెసేజ్ రూపంలో డిస్‌ప్లే అయ్యేలా కూడా ఇందులో ఫీచర్స్ ఉన్నాయి. అలాగే రద్దీ కారణాలు, సాధారణ పరిస్థితికి తిరిగి రావడానికి పట్టే సమయం వంటి వివరాలను అందిస్తుంది.

ట్రాఫిక్ సమస్యలపై సూచనలు ఇవ్వొచ్చు : వాట్సాప్ ద్వారా ట్రాఫిక్ పోలీసులతో చాట్ చేసి మీ ప్రాంతంలోని ట్రాఫిక్ సమస్యల గురించి సూచనలు ఇవ్వొచ్చు. మీ ప్రయాణ మార్గాలు, ప్రయాణ పద్ధతులను బట్టి మీకు అవసరమైన అప్డేట్లు మాత్రమే పొందేలా కూడా సెటప్ చేసుకోవచ్చు. అందుకే ఈ ట్రాఫిక్ పల్స్ ప్లాట్‌ఫాంలో రిజిస్టరై సమాచారం తెలుసుకుంటూ ప్రయాణం సులభతరం చేసుకోవాలని సీపీ అవినాష్ మహంతి పిలుపునిచ్చారు. సైట్‌లో ఫిర్యాదు కూడా చేయవచ్చు : ఈ ట్రాఫిక్ పల్స్ సేవను సైబరాబాద్ ట్రాఫిక్ పోలీస్, టాన్లా ప్లాట్‌ఫార్మ్ లిమిటెడ్, సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ కలిసి ఉచితంగా అందిస్తున్నారు. దీని వినియోగించే వారి వ్యక్తిగత సమాచారం గోప్యంగా ఉంటుందని, డేటాను ట్రాఫిక్ పల్స్ ఏ ఇతర సంస్థలతో పంచుకోదని పోలీసులు స్పష్టం చేశారు. దీనికి సంబంధించి ఏవైనా సమస్యలుంటే సైబరాబాద్ ట్రాఫిక్ పోలీస్ హెల్ప్‌లైన్ లేదా ట్రాఫిక్ పల్స్ వెబ్‌సైట్‌లో ఉన్న కాంటాక్ట్ ఫామ్‌ను ఉపయోగించొచ్చని సూచించారు.

## ఉస్మానియా నూతన ఆస్పత్రికి సీఎం శంకుస్థాపన

హైదరాబాద్

నూతనంగా నిర్మించనున్న ఉస్మానియా ఆస్పత్రికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. గోషామహల్ స్టేడియంలో ఉస్మానియా ఆస్పత్రి నిర్మాణానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా శుక్రవారం ఉదయం సీఎం భూమి పూజ చేశారు. మొత్తం 26.3 ఎకరాల విస్తీర్ణంలో నూతన ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణం జరుగనుంది. 32 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో నూతన ఆసుపత్రిని నిర్మించనున్నారు. 2 వేల పడకల సామర్థ్యంతో ఆస్పత్రి నిర్మాణానికి నిర్ణయం తీసుకుంది ప్రభుత్వం. రూ.2400 కోట్లతో 14 అంతస్తుల్లో ఆస్పత్రి భవన నిర్మాణం జరుగనుంది. అత్యాధునిక వైద్య సౌకర్యాలతో 30 విభాగాలలో వైద్య సేవలు అందించనున్నారు. కొత్త ఆస్పత్రిలో రోబోటిక్ సర్జరీలు చేసేలా సౌకర్యాలు కల్పించనున్నారు. ప్రపంచస్థాయి ప్రమాణాలతో కొత్త ఆస్పత్రికి డిజైన్ చేశారు. స్టాఫ్, మెడికల్ స్టూడెంట్స్ కోసం ప్రత్యేక భవనాలు నిర్మించనున్నారు. ప్రతీ గదిలో గాలి, వెలుతులు ఉండేలా డిజైన్లు చేశారు. అత్యాధునిక టెక్నాలజీతో కూడిన మార్చురీ ఏర్పాటు చేయనున్నారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా నలువైపులా రోడ్లు వేయనున్నారు. అన్నిరకాల సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు ఇందులో ఉండేలా ఏర్పాటు చేస్తారు. ప్రతి డిపార్ట్‌మెంట్‌కు ప్రత్యేక ఆపరేషన్ థియేటర్లు ఉండనున్నాయి. ప్రతి థియేటర్‌కు అనుబంధంగా పోస్ట్ ఆపరేటివ్, ఐసీయూ వార్డులను నిర్మిస్తారు. ప్రస్తుతం అఫ్జల్‌గంజ్‌లో ఉన్న ఉస్మానియా ఆస్పత్రి శిథిలావస్థకు చేరడంతో కొత్త ఆస్పత్రిని గోషామహల్ స్టేడియంలో నిర్మించాలని నిర్ణయించారు.

# తెలంగాణ ఆర్థిక సంక్షోభం - ఆర్థిక ఎమర్జెన్సీ తప్పనిసరి

**హైదరాబాద్ :** తెలంగాణ ధనిక రాష్ట్రంగా ఏర్పడినప్పటికీ, గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం పాలనలో విఫలమై, రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిందని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ విమర్శించారు. బిజెపి రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న తప్పుడు ఆర్థిక నిర్ణయాలు, దుబారా ఖర్చులు, రాజకీయ నియామకాలు, కోట్లాది రూపాయల ప్రజాసొమ్ముతో అడ్వర్టైజ్ మెంట్ల వల్ల రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మరింత దిగజారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, తక్షణమే రాష్ట్రంలో ఆర్థిక ఎమర్జెన్సీ ప్రకటించాల్సిన అవసరమన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గమనించి, తక్షణమే ఆర్థిక ఎమర్జెన్సీ ప్రకటించాలని గవర్నర్‌కు విజ్ఞప్తి చేస్తున్నామని.. ఇదే విషయాన్ని కేంద్ర ఆర్థిక మంత్రి దృష్టికీ తీసుకెళ్తామని ఎన్వీఎస్ఎస్ తెలిపారు.

**రాష్ట్ర ఖజానా ఖాళీ**

**ఉద్యోగుల జీతాలకూ సమస్యే..**

రాష్ట్ర ప్రభుత్వం ఖజానా గుల్లకావడంతో ఉద్యోగులకు జీతభత్యాలు ఇవ్వలేని పరిస్థితి ఏర్పడింది. ఎఫ్ఆర్‌బీఎం పరిమితికి మించి రాష్ట్రం చేరుకోవడమంటే ప్రమాదఘంటికలను తెలియజేస్తోంది. భారతదేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఈ రకమైన దిగజారిన ఆర్థిక దుస్థితి లేదన్న విషయాన్ని తెలియజేస్తున్నామని ప్రభాకర్ వెల్లడించారు. అయితే, వన్ ట్రిలియన్ వ్యవస్థ దిశగా ముందుకెళ్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనడం చాలా విడ్డూరంగా ఉందన్నారు. నెలవారీ అప్పుల ప్రణాళికతో ముందుకెళ్తూ, త్రైమాసికం, అర్ధవార్షికం, వార్షిక ఆదాయ వనరులను సమకూర్చుకునే విషయాన్ని కూడా పూర్తిగా గాలికొదిలేశారని ఆయన విమర్శించారు. అదేవిధంగా గత బడ్జెట్ వివరాలను గమనిస్తే.. పన్నుల ఆదాయం, పన్నేతర ఆదాయం, బయట నుంచి వచ్చే అప్పులన్నీ చూసుకుంటే.. నికరంగా తగ్గకుండా వచ్చేది కేవలం కేంద్ర ప్రభుత్వం నుంచి వస్తున్న గ్రాంట్ల ద్వారానేనని పక్కాగా తెలియజేశారు. కొత్త అప్పుల కోసం బ్యాంకులను బెదిరించడం రాష్ట్ర ఆర్థిక సంక్షోభాన్ని ప్రతిబింబిస్తోంది. వివాదాల్లో ఉన్న భూములు, న్యాయ చిక్కుల్లో ఉన్న భూములను కార్పొరేషన్లకు కేటాయించి, వాటిని తనఖా పెట్టి రుణం



పొందాలని చూస్తున్నారు. కార్పొరేషన్లకు కేటాయించిన భూముల ద్వారా కొత్త అప్పులు ఇవ్వకుంటే.. తమ బ్యాంకులలో ప్రభుత్వ అకౌంట్లను తప్పించి, డిపాజిట్లు తీసేస్తామని బెదిరిస్తున్నట్లుగా తెలుస్తోంది. కొత్త అప్పుల కోసం బ్యాంకుల ఉన్నతాధికారులను బెదిరింపులకు గురిచేయడం దుర్మార్గం. కార్పొరేషన్లకు కేటాయించిన భూములతో బ్యాంకులపై ఒత్తిడి తెచ్చి రుణం పొందాలనుకోవడం అనైతికమని ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ తెలిపారు.

**కార్పొరేషన్లు, రాజకీయ నియామకాలు ? ప్రజాధనం దుర్వినియోగం**

కాంగ్రెస్ ప్రభుత్వం 35 కొత్త కార్పొరేషన్లకు రాజకీయ నియామకాలు చేసింది. ఈ నియామకాల కారణంగా కొత్తగా ఆఫీసులు, సలహాదారులు, ఇతర సిబ్బంది జీతభత్యాలు, గౌరవ వేతనాలతో భారం ఖజానాపై పడింది. ప్రజాసొమ్మును దుర్వినియోగం చేయడంపైనే రాష్ట్ర ప్రభుత్వం ఆధారపడింది.

**దుబారా ఖర్చులతో ప్రజాసొమ్ము దుర్వినియోగం**

రాష్ట్ర ప్రభుత్వం కొత్త కార్యక్రమం లేదా సంక్షేమ పథకాల ప్రచారానికి కోట్లాది రూపాయలు ఖర్చు చేయడం అనవసరం. రాష్ట్ర ఆదాయం పెరగడం లేదు, కానీ ప్రభుత్వం భారీ వ్యయాలకు పాల్పడుతోందని ఎన్వీఎస్ఎస్ మండిపడ్డారు. నెలనెలా పాలన గడవాలంటే ఎంత అప్పు చేయాలనే దానికోసం ప్రత్యేకంగా క్యాలెండర్ సిద్ధం చేసుకోవడం విచారకరం. రాష్ట్ర ప్రభుత్వ తీరుతో తెలంగాణ రాష్ట్రం ఆర్థిక పరిస్థితి మరింతగా దిగజారే ప్రమాదం ఉంది. ధనిక రాష్ట్రంగా ఏర్పడ్డ తెలంగాణలో ప్రభుత్వ ఆస్తులు కరిగిపోతున్నాయి. కాని రాష్ట్ర ప్రభుత్వంలో మంత్రుల ఆస్తులేమో పెరిగిపోతున్నాయని ఆరోపణలు గుప్పించారు. రాష్ట్ర ప్రభుత్వం దుబారా ఖర్చులను ఆపాలంటే, ఖజానా గుల్లకాకుండా చూడాలని, ఆదాయ వనరులను సరిగ్గా ఖర్చుపెట్టాలని, రానున్న 2-3 నెలలు చాలా క్లిష్టమైనవని ఆయన సూచించారు.

**పెట్టుబడుల ఆహ్వానం.. కేవలం మాటల మూటలే**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రానికి కొత్త పెట్టుబడుల విషయంలో వివిధ విదేశీ కంపెనీలు, సంస్థలతో ఎంవోయూలు కుదుర్చుకున్నట్లు చెబుతున్నప్పటికీ, రాష్ట్రంలో గత ఏడాది కాలంలో ఎక్కడా కొత్త కంపెనీలు ప్రారంభించిన దాఖలాలేవు. కొత్త పరిశ్రమలు ఏర్పడకపోవడం ఆర్థిక విధానాల వైఫల్యాన్ని స్పష్టంగా ఎత్తిచూపుతోంది. రాష్ట్ర ఆర్థిక స్థితిగతులపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలి. ఆర్థికవేత్తలతో సమావేశం నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నాం. రాజకీయ నియామకాలను రద్దు చేసి, దుబారా ఖర్చులను ఆపాలి. తెలంగాణ ప్రజల భవిష్యత్తును కాపాడేందుకు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గమనించి, తక్షణమే ఆర్థిక ఎమర్జెన్సీ ప్రకటించాలని గవర్నర్‌కు విజ్ఞప్తి చేస్తున్నాం. ఇదే విషయాన్ని కేంద్ర ఆర్థిక మంత్రి దృష్టికీ తీసుకెళ్లి, రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభం, పరిస్థితులపై ఫిర్యాదు చేస్తామని ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ స్పష్టం చేశారు

## ప్రతి ఒక్కరూ శారీరక మానసిక దృఢత్వాన్ని పెంపొందించుకు నేందుకు కృషి చేయాలి

-మనం ఆరోగ్యంగా ఉంటే సమాజం కూడా ఆరోగ్యంగా ఉంటుంది

-తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్



**కూకట్ పల్లి, జనవరి 31 (ప్రజా జ్యోతి) :**

మనుషులు ఆరోగ్యంగా ఉంటే సమాజం కూడా ఆరోగ్యంగా ఉంటుందని తద్వారా దేశ అభివృద్ధి సాధ్యమవుతుందని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. బోరబండ మోతి నగర్ లో నూతనంగా నిర్మించిన 555 ఫిట్నెస్ సెంటర్ ను కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ తో కలిసి మహేష్ కుమార్ గౌడ్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ మాట్లాడుతూ చిన్నప్పటి నుంచే ప్రతి వ్యక్తి శారీరక మానసిక దృఢత్వానికి కృషి చేయాలని సూచించారు. ఆటలు ఆడటం శారీరిక శ్రమ చేయడం ద్వారా మనిషి పూర్తిస్థాయి ఆరోగ్యం గా ఉంటాడని అన్నారు. బండి రమేష్ మాట్లాడుతూ ప్రతి వ్యక్తి ఎవరికి వారు వ్యక్తిగత ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలన్నారు. ఏ వయసు వారైనా ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించడం ద్వారా జీవన కాలాన్ని పెంపొందించుకోవచ్చన్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు వెంకటేష్ గౌడ్ తో పాటు హైదరాబాద్ మాజీ డిప్యూటీ మేయర్ బాబా, ఫసియుద్దీన్, కాంగ్రెస్ నాయకులు నవీన్ కుమార్, రఘు, కాంగ్రెస్ యూత్ నాయకులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్మశాన వాటికల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావు



**కూకట్ పల్లి, జనవరి 31 (ప్రజా జ్యోతి) :**

కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని పలు డివిజన్ లలో స్మశాన వాటికలో అభివృద్ధి పనులు చేపట్టాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మూసాపేట్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ ఆధ్వర్యంలో అధికారులతో మూసాపేట్ డివిజన్ పాండురంగ నగర్ స్మశాన వాటికను శుక్రవారం పరిశీలించారు. స్మశాన వాటికలో వాచ్ మెన్ గదిపై రేకులు, బెంచీలు ఏర్పాటు చేయాలని స్థానికులు తెలిపారు. అనంతరం బీఎస్పీ కాలనీ పార్కును పరిశీలించారు. పార్కులో బెంచీలు, స్మశాన వాటిక లో వాచ్ మెన్ రూమ్ పై రేకులు, బెంచీలు ఏర్పాటు చేయాలని సంబంధించిన అధికారులకు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, నాగుల సత్యం, ప్రధాన కార్యదర్శి తిరుపతి, చక్రపాణి, ఉదయ్,రాజ్ కుమార్, శ్రీను, జోసఫ్, మబ్బులు దేవేందర్, అధికారులు వాటర్ వర్క్స్ ప్రకాష్, డి. ఈ స్రవంతి, ఎఈ వైశాలి తదితరులు పాల్గొన్నారు.

# మాదిగలు సంకకు డప్పులు వేసుకొని భారీగా తరలి రావాలి

- వేల గొంతులు లక్ష డప్పుల ప్రదర్శనను విజయవంతం చేద్దాం
- ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి బ్యాతల శివ శంకర్ మాదిగ

**చేవెళ్ల జనవరి 31(ప్రజా జ్యోతి):**

మాదిగలంతా సంకకు డప్పులు వేసుకొని భారీగా తరలివచ్చి వేల గొంతులు లక్ష డప్పుల ప్రదర్శనను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి బ్యాతల శివ శంకర్ మాదిగ పిలుపు నిచ్చారు. చేవెళ్ల మండలం రేగడి ఘనపురం గ్రామంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఊరెంట ప్రవీణ్ కుమార్ మాదిగ అధ్వర్యంలో సమావేశం నిర్వహించి నూతన కమిటీ ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మార్పీఎస్ రంగా రెడ్డి జిల్లా కార్యదర్శి బ్యాతల శివశంకర్ మాదిగ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తానని అసెంబ్లీ సాక్షిగా మాటిచ్చి మాట తప్పిన సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతామని ఫిబ్రవరి 7 వ తేదీన జరిగే వేల గొంతులు లక్ష డప్పులు కార్యక్రమం విజయవంతం చేయడంలో



భాగంగా మండలంలో అన్ని గ్రామలలో కమిటీలు వేస్తూ మండలం నుండి పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. నూతన కమిటీ ఎన్నిక: రేగడి ఘనపూర్ గ్రామ అధ్యక్షునిగా ఈదులపల్లి రాములు, ఉపాధ్యక్షుడు గొంగుపల్లి కృష్ణ, ప్రధాన కార్యదర్శి రాయి కంటి పాండు, కార్యదర్శి కండ్లపల్లి ఆనంద్ కుమార్, రాయి కంటి ప్రదీప్, అధికార ప్రతినిధి సాంబి మహేందర్, కోశాధికారి బుద్దమొల్ల రామ చంద్రయ్య, ప్రచార కార్యదర్శి ఎర్రవల్లి యాదయ్య లను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు అనంత రాములు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా అవసరాలకు అనుగుణంగా మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నాం

- అభివృద్ధి పనులకు నిధుల కొరత లేదు పిఎసి చైర్మన్ గాంధీ

**శేరిలింగంపల్లి, జనవరి 31 (ప్రజాజ్యోతి):**

రూ.28 కోట్లు 45 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపడుతున్న ఆర్సీసీ బాక్స్ డ్రైన్ నిర్మాణం పనులకు శంఖుస్థాపన చేసిన పీఏసీ చైర్మన్,శేరిలింగంపల్లి శాసన సభ్యులు ఆరెకపూడి గాంధీ,గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి,శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోనీ నల్లగండ్ల చెరువు నుండి బీహెచ్ఈఎల్ చౌరస్తా గ్యాస్ గోడౌన్ నాల వరకు ఎస్.ఎన్.డి.పి ఆధ్వర్యంలో హైటెక్ సిటీ లో భాగంగా రూ. 28 కోట్లు 45 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా చేపట్టబోయే ఓపెన్ డ్రైన్ ఆర్సీసీ బెడ్, సైడ్ వాల్స్ నిర్మాణం పనులకు శుక్రవారం గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి,పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి శాసన సభ్యులు ఆరెకపూడి గాంధీ శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్యఅతిథిలుగా పాల్గొని శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తూ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ని,పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి శాసన సభ్యులు ఆరెకపూడి గాంధీ ని,శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ని ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ. వరద నీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు నాలాల విస్తరణ పనులు చేపట్టడం ద్వారా లోతట్టు ముంపు ప్రాంతాలకు స్థిరమైన ఉపశమనం కల్పించనున్నామని తెలిపారు. బాక్స్ డ్రైన్ నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేసి,రాబోయే వర్షాకాలానికి ముందే స్థానిక ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. శరవేగంగా విస్తరిస్తున్న గచ్చిబౌలి డివిజన్ ను అన్ని రంగాల్లో అభివృద్ధికి ప్రతీకగా నిలుపుతున్నామని అన్ని అన్నారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా డివిజన్ పరిధిలో శరవేగంగా అభివృద్ధి పనులు చేస్తున్నామని తెలిపారు. సమస్యలను ఒక్కొకటిగా అధిగమిస్తూ శాశ్వత పరిష్కారం చూపుతున్నామని అన్నారు. అభివృద్ధి పనులకు నిధుల కొరత



లేకుండా ఆదర్శవంతమైన గచ్చిబౌలి డివిజన్ ను తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ప్రతీ బస్తీ, కాలనీల్లో కోట్ల నిధులు వెచ్చించి మంచినీరు, రోడ్లు, కరెంటు వంటి సౌకర్యాలు కల్పిస్తున్నామని అన్నారు. భవిష్యత్తులో జనాభా పెరుగుదలను దృష్టిలో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపర్చే దిశగా తమ చేస్తున్నామని అన్నారు. అదేవిధంగా మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి గారు చెప్పడం జరిగినది. అభివృద్ధి పనుల్లో ప్రజల భాగస్వామ్యం పెరగాలని కోరారు. ఈ కార్య క్రమంలో మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ అధికారులు డిఈ ఆనంద్, ఈఈ దుర్గా ప్రసాద్, ఎస్.ఎన్.డి.పి డిఈ రాజు, ఎస్.ఎన్.డి.పి ఈఈ సత్య నారాయణ,గచ్చిబౌలి డివిజన్ ఉపాధ్యక్షులు తిరుపతి, చందానగర్ డివిజన్ అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి,సీనియర్ నాయకులు శేఖర్, సుమన్, శంకర్, శ్రీను, డివిజన్ నాయకులు, మహిళ నాయకులు, మహిళ కార్యకర్తలు, అనుబంధ సంఘాల ప్రతినిధులు,కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు, జిహెచ్ఎంసి అధికారులు, అభిమానిలు,కాలనీ వాసులు స్థానిక నేతలు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్ లో నారాయణ పేట జిల్లా కు ప్రత్యేక నిధులు కేటాయించాలి సీపీఎం

**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజా జ్యోతి జనవరి31:**



కేంద్ర బడ్జెట్ ప్రవేశ పెట్టుతున్న సందర్భంగా నారాయణ పేట జిల్లా కు ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని కోరుతూ మద్దూరు మండల పరిధి లోని పెద్రిపాడ్ లో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి అశోక్ మాట్లాడుతూ కేంద్ర పాలక పార్టీలు బీజేపీ, కాంగ్రెస్ ఈ ప్రాంత చిరకాల హామీ ఈ ప్రాంత ప్రజల కోరిక అయినా వికారాబాద్ - కృష్ణ రైల్వే లైన్ ఎన్నికల సందర్భంగా మాత్రమే హామీ ఇస్తూ విస్మరిస్తున్నారని అన్నారు. ఈ సారైనా బడ్జెట్ లో నిధులు కేటాయించి బీజేపీ నాయకులు వారి చిత్త శుద్ధి ని నిరూపించుకోవాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నారాయణ పేట జిల్లా కు కేంద్రియ విద్యాలయం,నవోదయ,సైనిక్ పాఠశాలను మంజూరు చేయాలని,వెనుకబడ్డ ఈ జిల్లాకు బడ్జెట్ లో ప్రత్యేక నిధులు కేటాయించిటట్లు ఈ జిల్లా బీజేపీ ఎంపీ అరుణమ్మ, బీజేపీ నాయకులు చొరవ చూపాలని అన్నారు. కార్యక్రమం లో నాయకులు భరత్, వెంకటప్ప,కనకప్ప , ఎల్లప్ప,అంజి తదితరులు ఉన్నారు.

## ఆర్థిక వ్యవస్థ ను చిన్నా భిన్నం చేసింది టిఆర్ఎస్ సే 420 అనే పదం కాంగ్రెస్ పార్టీకి వర్తించదు

**– మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేష్ గౌడ్**

కొల్చారం (ప్రజాజ్యోతి )



మండల కేంద్రంలోని రంగంపేట గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులగారి మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీ వర్ధంతి రోజున 420 హామీలంటూ గాంధీ విగ్రహాలకు వినతి పత్రాలను సమర్పించి నోటికి వచ్చినట్టు కాంగ్రెస్ ప్రభుత్వంపై నిందలు వేయడం సరైనది కాదని ఎందుకంటే 420 హామీలు ఇచ్చింది బిఆర్ఎస్ ప్రభుత్వం కాబట్టి బిఆర్ఎస్ ఆది నాయకుని ప్రజలు ఫామ్ హౌస్‌లో కూర్చోబెట్టారని ఇవన్నీ మరిచి 10 సంవత్సరాల కాలంలో ప్రజలకు చేసింది ఏమి లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 13 నెలలలో పథకాల అమలులో చిత్తశుద్ధితో ముందుకు వెలుతుందన్నారు. అది చూసి ఓర్వలేక ప్రజల్లో వారి ఉనికి ఎక్కడ కోల్పోతామని బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం పై అసత్య ప్రసారాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలో బిఆర్ఎస్ ముఖ్య నాయకులకు రుణమాఫీ జరగలేదని చెప్పండి చూద్దాం, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుని కి తాజా మాజీ జెడ్పిటిసి కి రుణమాఫీ జరిగింది ఇలా చెప్పుకుంటూపోతే పార్టీలకతంగా రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాని దేనన న్నారు. ఆనాడు టిఆర్ఎస్ పార్టీ ఎన్నికల సమయంలో లక్ష రూపాయల రుణమాఫీ అని చెప్పి పది సంవత్సరాల కాలంలో విడతల వారీగా లక్ష రూపాయల రుణమాఫీ చేసి అది రైతులకు ఖాతాలో జమవుడు దేవుడెరుగు గని వడ్డీ కిందికే వెళ్లిందని ఆరోపించారు. డబల్ బెడ్ రూమ్ పేరుతో డబల్ గేమ్ ఆడింది మీరు కాదా అని ప్రశ్నించారు. మండలంలో ఏ ఒక్క గ్రామంలో డబల్ బెడ్ రూమ్ సంబంధించిన ముగ్గు పోసారా మండలంలో ఎక్కడికి వెళ్లిన ఇందిరమ్మ ఇండ్లు కనిపిస్తాయి తప్పా డబుల్ బెడ్ రూమ్ మాటలకే పరిమితమైందని విమర్శించారు. ముఖ్యమంత్రి హొదాలో ఉన్న రేవంత్ రెడ్డి ని విమర్శిస్తే సహించేది లేదని మండల సంస్థానంలో ఒక పెద్ద రైస్ మిల్లు స్థాపించి రైతులు పడే కష్టాలు నష్టాల గురించి మరెన్నో చెప్పిన వ్యాపార దృక్పథంతో వదిలేసామే తప్ప 420 హామీలను ఎక్కడ మాట్లాడలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల్లో 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఫ్రీబస్, 2 లక్ష రూపాయల రుణమాఫీ విడతలవారీగా చేసుకుంటూ వెళు తుందన్నారు. ఇంటి దగ్గరికి వచ్చి అధికారులు సర్వే చేసి రేషన్ కార్డులను ఇందిరమ్మ ఇండ్లను తదితర పథకాలకు సంబంధించి లబ్ధిదారులను ఎంపిక చేయడంలో ముందున్నామని హామీల అమల్లో కొంతవరకు ఆలస్యమైతున్న మాట నిజమేనన్నారు. అది కూడా టిఆర్ఎస్ చేసిన అస్తవ్యస్త పాలనలా బీడు భూములకు ఇష్టం వచ్చినట్లు రైతుబంధు ఇచ్చి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసిన ఘనత మీది కాదా అని ఎద్దేవా చేశారు . కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ అల్లు మల్లారెడ్డి మాజీ సర్పంచ్ బండి సుజాత రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వరద ముంపు సమస్య నుండి శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు

**– కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.**

శేరిలింగంపల్లి, జనవరి 31 (ప్రజాజ్యోతి):



శేరిలింగంపల్లి డివిజన్ అభివృద్ధిలో ఎలాంటి ఆటంకాలు లేకుండా ముందుకు పోతున్నామని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. నల్లగండ్ల చెరువు నుండి బీహెచ్ఈఎల్ చౌరస్తా ఇండియన్ గ్యాస్ గోడౌన్ నాలా వరకు ఎస్ ఎన్ డి పి అండర్ హెచ్-సిఐటిఐ లో భాగంగా రూ. 28 కోట్లు 45 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా చేపట్టబోయే ఓపెన్ డ్రైన్ ఆర్ సి సి బెడ్, సైడ్ వాల్స్ నిర్మాణం పనులకు పిఏసీ ఛైర్మెన్, శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరేఖపూడి గాంధీ, సంబంధిత జిహెచ్ఎంసీ అధికారులతో కలిసి శిలాఫలాకాన్ని ఆవిష్కరించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. అనంతరం సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి తీర్థ ప్రసాదములను స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. నాలాల విస్తరణ పనులతో లోతట్టు, ముంపు ప్రాంతాలకు శాశ్వత ఉపశమనం అని పేర్కొన్నారు. ఆర్ సిసి బాక్స్ డ్రైన్ పనులను త్వరితగతిన పూర్తి చేసి రాబోయే వర్షాకాలం లోపు పరిసర ప్రాంతవాసులకు అందుబాటులోకి తీసుకువచ్చేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు గంగాధర్ రెడ్డి, ఉప్పలపాటి శ్రీకాంత్, జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ అధికారులు డిఈ ఆనంద్, ఈఈ దుర్గా ప్రసాద్, ఎస్ ఎన్‌డిపిడిఈ రాజు, ఎస్ ఎన్ డి పి ఈఈ సత్య నారాయణ, డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్, డివిజన్ అధ్యక్షులు దుర్గం వీరేశం గౌడ్, చందానగర్ డివిజన్ అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి, మాదాపూర్ డివిజన్ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ రాజేశ్వరమ్మ, కాశిమ్ సార్, జయంత్ కుమార్ సార్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, వార్డ్ మెంబర్ కవిత గోపాల కృష్ణ, వార్డ్ మెంబర్ శ్రీకళ వెంకటేశ్వర్లు, వార్డ్ మెంబర్ పర్వీన్ బేగం, సీనియర్ నాయకులు రాంచందర్, జనార్ధన్ రెడ్డి, పద్మారావు, గోవింద్ చారీ, నర్సింహా రెడ్డి, గోపాల్ యాదవ్, నారాయణ, రాజ్ కుమార్, పవన్, సుధాకర్ చారీ, బస్వయ్య, మల్లేష్ యాదవ్, రమణ, నటరాజ్, అహ్మద్, రహీం, సయ్యద్ నయీమ్, వెంకటేష్, నరేందర్, కుటుంబరావు, రవి, వినయ్, యాదగిరి, ఫకృద్దీన్, కిరణ్, ముంతాజ్ బేగం, తదితర స్థానిక కాలనీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన పేదవారికి సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలి.

**– సీపీఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్**

కుత్బుల్లాపూర్ జనవరి 31(ప్రజా జ్యోతి )




అర్హులైన పేద ప్రజలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి ఒక పథకం అందాలని బాచుపల్లి మండల డిప్యూటీ తహసీల్దార్ ప్రభుదాస్ సీపీఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్ వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ అర్హులైన పేద ప్రజలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు అర్హులైన పేదలకి ప్రతి ఒక్కరికి అందాలని అలాగే మున్సిపల్, రెవిన్యూ అధికారులు అందించే విధంగా వారు చూడాలని విజ్ఞప్తి చేశారు. గత ప్రజా పాలనలో ప్రకటించిన లిస్టులో అనేక అవకతవకలు జరిగాయని ఇళు ్ళ ఉన్న వారికే ఇందిరమ్మ ఇళ్ల పథకం లో పేరు వచ్చిందని, ఇళ్ళు లేని పేద ప్రజల పేరు లిస్టులో రాలేదని తమ దృష్టికి తీసుకురావడం జరిగిందని అన్నారు. కనుక వెంటనే అర్హులైన పేద ప్రజలకి సంక్షేమ పథకాలు అందాలని లేని పక్షంలో పేద ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున పోరాటం నిర్వహిస్తామని మున్సిపల్ తహషీల్దార్ కార్యాలయాన్ని ముట్టడి చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి విక్రయానికి అడ్డాగా మారిన కూకట్ పల్లి

**– చాకచక్యంతో గంజాయి విక్రయ దారులను పట్టుకున్న ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ పోలీస్ లకు అభినందనలు**

**– జనసేన పార్టీ నాయకుడు ముమ్మారెడ్డి ప్రేమ కుమార్**

కూకట్ పల్లి, జనవరి 31 (ప్రజా జ్యోతి) :



ప్రచారమాధ్యమాల ద్వారా తెలిసిన సమాచారం ప్రకారం సుమారు రూ. 2 లక్షల విలువచేసే 24 కేజీల గంజాయి చాక్లెట్లను రాజస్థాన్ నుండి కూకట్ పల్లి ప్రాంతమునకు అక్రమంగా తీసుకుని వస్తున్న ఉత్తర్ ప్రదేశ్ వాసిని అరెస్టు చేసినందుకు అభినందిస్తూ, ఇటీవల కూకట్ పల్లి నియోజకవర్గంలో అధికం గా గంజాయి విక్రయం జరుగుతుందని తెలిపారు. పాఠశాల దశలోనే యువత గంజాయి మత్తులో పడడం చాలా బాధాకరంగా ఉందని, యువత భవిష్యత్తు యమగండంగా మారుతుందని తల్లిదండ్రులు తమ పిల్లలను, పాఠశాలలు, కాలేజీల ఉపాధ్యాయులు తమ విద్యార్థులను జాగ్రత్తగా గమనిస్తుండాలని, ముఖ్యంగా హాస్టల్ నిర్వాహకులు తమ హాస్టల్లో ఉంటున్న యువతీ, యువకులను పరిశీలిస్తుండాలని, నేటి యువత రేపటి దేశ భవిష్యత్తని యువత భవిష్యత్ కాపాడుట తల్లిదండ్రులతో పాటు ప్రజలందరిదీ అని గంజాయి సేవించిన, విక్రయించిన వారిపై పోలీసు అధికారులు కఠిన చర్య తీసుకోవాలని ప్రేమ కుమార్ కోరారు.

## ప్రజా యుద్ధనౌక గద్దర్ గురించి మాట్లాడే స్థాయి బండి సంజయ్ కి లేదు.

**–సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్.**



కుత్బుల్లాపూర్ జనవరి 31(ప్రజా జ్యోతి )

గద్దర్ 76వ జయంతి సందర్భంగా నేడు జగద్గిరిగుట్ట చివరి బస్ స్టాప్ అంబేద్కర్ విగ్రహం వద్ద సిపిఐ మరియు ప్రజా సంఘాల నాయకులు గద్దర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా యుద్ధ నౌక గద్దర్ ఈ ఉమ్మడి రాష్ట్రంలో పేద ప్రజల కోసం అనేక పోరాటాలు నిర్వహించినటువంటి చరిత్ర, అదేవిధంగా తెలంగాణ మలిదశ, చివరి దశ ఉద్యమంలో కూడా శరీరంలో తూటాను లెక్కచేయకుండా రాష్ట్రవ్యాప్తంగా కాళ్లకు గజ్జలు కట్టుకొని, గోచి గొంగడి తో ప్రతి పల్లెలో ప్రజలకు యువకులను, విద్యార్థులను, కార్మికులను సబ్బండ వర్గాలను తెలంగాణ ఉద్యమంలో పాల్గొనే టట్టు చేసిన గొప్ప చరిత్ర గద్దర్ ఉందని, అలాంటి గద్దర్ కి పద్మశ్రీ అవార్డు లాంటి అనేక అవార్డులు తన స్థాయికి సరిపోవని ప్రజలే వారికి ప్రజాయుద్ధనౌకాని పేరు పెట్టి సత్కరించుకున్నారని, గద్దర్ ఈ దేశ ప్రధాని అయినటువంటి మోడీ తన చని పోయిన ప్పుడు సంతాపం తెలియజేసిండని, అదేవిధంగా అనేక సభలు సమావేశాలలో బిజెపి నాయకులు గద్దర్ గౌరవించుకున్నారని, అది తెలుసు కోకుండా గద్దర్ పై మాట్లాడటం సమంజసం కాదని, ఇది తెలంగాణ ఉద్యమాన్ని, ఉద్యమకారులను అవమానించడమే నని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కార్యవర్గ సభ్యులు హరినాథ్, ప్రజా నాట్య మండలి అధ్యక్షులు ప్రవీణ్, డిహెచ్పిఎస్ రాష్ట్ర నాయకులు రాములు, దుర్గయ్య, వెంకటేష్, ప్రజా నాట్య మండలి అధ్యక్షుడు బాబు, ఎం జె ఎఫ్ జిల్లా కార్యదర్శి యాకయ్య, లాలయ్య సార్, సోమన్న, ప్రభాకర్, సామిల్, ముసలయ్య, రవి, యాదగిరి, బాబు, జర్నలిస్టు నాయకులు తొండ వెంకట్, గణేష్, స్వామి తదితరులు పాల్గొనడం జరిగింది.

## యువత మేలుకో - వాహన వేగాన్ని నియంత్రించుకో

– జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల్లో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్




కుత్బుల్లాపూర్ జనవరి 31(ప్రజా జ్యోతి )

జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా మేడ్చల్ రవాణా శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్ సైకిల్ లిస్ట్ గ్రూప్ ది రాయల్ క్లబ్ ఆఫ్ రైడర్స్ గ్రూప్ సభ్యుల భాగ స్వామ్యంతో పేట్ బషీరాబాద్ లోని రవాణా శాఖ కార్యాలయంలో నిర్వహించిన రోడ్డు భద్రతా అవ గాహన ర్యాలీ కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి .వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ మాట్లాడుతూ... రోడ్డు భద్రత సమానాలను పాటించినప్పుడే మనము సురక్షితంగా గమ్యానికి చేరు కోగలమని, తద్వారా మనతోపాటు మన కుటుంబ ము సంతోషంగా ఉండవచ్చన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాల్లో భాగంగా వాహనాన్ని నడిపేటప్పుడు సీట్ బెల్ట్, హెల్మెట్ తప్పని సరిగా వినియోగించాలని, మద్యం సేవించి ఎట్టి పరిస్థితుల్లో వాహనాన్ని నడపవద్దని అన్నారు. ఇటీవల కాలంలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలలో అత్యధికులు యువకులేనని క్షణికావేశంతో వాహనాలను వేగంగా నడిపినట్లయితే ప్రమాదాలకు గురై కన్నవారికి బాధను మిగల్చవద్దన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసిపి వెంకట్ రెడ్డి, జిల్లా రవాణా అధికారి రఘునాథన్ గౌడ్, అల్వాల్ ట్రాఫిక్ సీఐ నాగరాజు, ఎంవీఐ సాధుల శ్రీనివాస్, రవీందర్ రెడ్డి, శ్రీనుబాబు, శిల్పా, ఉమా, శ్రీకాంత్ రెడ్డి, హైదరాబాద్ సైకిల్ లిస్ట్ గ్రూప్ సైక్లిస్ట్ రవీందర్, బైక్ రైడర్ జై భారతి, రవాణా శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన రేణుకా మాత ప్రతిష్ఠాపన మహోత్సవం....



కొల్చారం (ప్రజాజ్యోతి ) జనవరి 31:



వైభవంగా ప్రారంభమైన శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవ కార్య క్రమం మండల పరిధి లోని పోతంశెట్టిపల్లి గ్రామం లో గౌడ సంఘం ఆధ్వర్యం లో నిర్మాణం చేపట్టిన రేణుకా మాత ఆలయంలో ఐదు రోజుల కార్యక్రమాలలో భాగంగా మొదటి రోజు శుక్రవారం వేద పండితులు దిగంబర్ శర్మ, కొల్చారం గ్రామ పురోహితులు కోలాచల శ్రీనివాస శర్మ, కృష్ణ శర్మ, హర్షవర్ధన్ శర్మ, మంత్రోచ్ఛరణల తో గణపతి పూజ, పుణ్యహవచనము, అగ్ని ప్రతిష్ఠ, నిర్వహించారు. అనంతరం గౌడ సంఘ సభ్యులు భాజా భజంత్రీలతో విగ్రహాల ఊరేగింపు నిర్వహించారు. అనంతరం ఊరేగింపుగా తీసు కువచ్చిన విగ్రహాలకు జలాధివాసం చేపట్టారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘ సభ్యులు కొమ్ముల యాద గౌడ్, పాతూరి వెంక గౌడ్, రాజా గౌడ్, దయాకర్ గౌడ్, చిన్న రాజా గౌడ్, ఆంజనేయులు గౌడ్, సురేష్ గౌడ్, కిష్టా గౌడ్, గిరి గౌడ్, తదితర గౌడ సంఘ సభ్యులు గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# వేల గొంతుకలు లక్ష డప్పుల కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

– సిపిఐ, ప్రజానాట్యమండలి, దళిత సంఘాల నాయకుల విజ్ఞప్తి.

కుత్బుల్లాపూర్ జనవరి 31(ప్రజా జ్యోతి )



వర్గీకరణ అమలు కొరకు ఎల్బీ స్టేడియం వద్ద ఫిబ్రవరి 7న జరిగే వేల గొంతుకలు లక్ష డప్పుల మహా ప్రదర్శన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని జగద్గిరిగుట్ట చివరి బస్ స్టాప్ వద్ద ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్, మహాజన వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర కోకన్వీనర్ డప్పు రామస్వామి, ఏఐటియుసి నియోజకవర్గ అధ్యక్షులు హరినాథ్‌లు ముఖ్యఅతిథిగా పాల్గొని 30 సంవత్సరాల పోరాట ఫలితంగా వచ్చిన రిజర్వేషన్ అమలు కొరకు సుప్రీంకోర్టు ఇచ్చిన నిర్ణయాన్ని తెలంగాణ రాష్ట్రం వెంటనే అమలు పరచాలని కోరుతూ ఫిబ్రవరి 7న హైదరాబాద్ నగరంలో నిర్వహించే వేల గొంతుకలు లక్ష డప్పుల మహా ప్రదర్శన కార్యక్రమంలో కేవలం మాదిగలే కాకుండా అన్ని వర్గాల వారు హాజరై మద్దతు తెలిపాల్సిన అవసరం ఉన్నదని నాయకులు అన్నారు. ఇది ఒక మాదిగలకు సంబంధించిన అన్ని కులాలు తమతమ జనాభా ప్రాతిపాదికన పొందాల్సిన హక్కుల విజయంగా కూడా పరి గణించాలని ఎస్సీలు, బీసీలు ఐక్యమై ఈ దేశాన్ని పరిపాలించే విధంగా తయారు కావాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎం జె ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎర్ర యాకయ్య, డి హెచ్ పి ఎస్ రాష్ట్ర నాయకులు రాములు, దుర్గయ్య, వెంకటేష్, ప్రజా నాట్య మండలి అధ్యక్షులు బాబు, యువజన సంఘం కార్యదర్శి వెంకటేష్, జర్నలిస్ట్ నాయకులు తొండ వెంకట్, గణేష్, స్వామి, లాలయ్య సార్, మల్లేష్ ప్రభాకర్, సోమన్న, జంబు, సామెల్, ముసలయ్య,రాములు, రవి తదితరులు పాల్గొన్నారు.

# సెయింట్ మార్టిన్ ఇంజనీరింగ్ కళాశాలలో సివిల్ సర్వీసెస్ పైన అవగాహన సదస్సు

హైదరాబాద్, జనవరి 30:



21సెంచరీ IAS అకాడమీ సహకారంతో వింగ్స్ మీడియా, జి5 మీడియా గ్రూప్‌ల ఆధ్వర్యంలో కొంపల్లిలోని సెయింట్ మార్టిన్స్ ఇంజనీరింగ్ కళాశాలలో "మొదటి ప్రయత్నంలోనే సివిల్ సర్వీసెస్‌ను ఎలా ఛేదించాలి" అనే అంశంపై సెమినార్‌ను గురువారం విజయ వంతంగా నిర్వహించారు. 21సెంచరీ IAS అకాడమీ చైర్మన్ శ్రీ పి. కృష్ణ ప్రదీప్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, ఒకరి చిరునామా అవసరమైన వారికి మనం "కేర్-ఆఫ్ అడ్రస్"గా నిలిచే స్థితిలో ఉండాలని, అది మనకి గౌరవాన్ని అందిస్తుందని అన్నారు."దబాంగ్ ఆఫీసర్" గా ప్రసిద్ధి చెందిన ఐఏఎస్ అధికారి అమిత్ కటారియా గురించి చెబుతూ తన భార్య ఆదాయం ద్వారా తన కుటుంబాన్ని పోష స్తూ కేవలం ఒక రూపాయిని తన జీతంగా తీసుకొని దేశం కోసం నిస్వార్థ సేవ చేస్తున్నారని, విద్యార్థులు కూడా ఇలా ప్రిపేర్ అవాలని చెప్పారు. 21సెంచరీ IAS అకాడమీ చీఫ్ మెంటర్ మరియు డైరెక్టర్ డాక్టర్ భవానీ శంకర్ మాట్లాడుతూ ఐఐటీలు మరియు ఐఐఎంల వంటి ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు మాత్రమే సివిల్ సర్వీసెస్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించగలరనే అపోహను కొట్టిపారేశారు. 6వ తరగతి పాఠ్యాంశాల్లోని అనేక UPSC ప్రశ్నలు కాన్సెప్ట్‌ల ఆధారంగానే ఉంటాయి కాబట్టి సాధారణ డిగ్రీ కళాశాలల విద్యార్థులు కూడా విజయం సాధించవచ్చని ఆయన హైలైట్ చేశారు. ఈ కార్యక్రమంలో సెయింట్ మార్టిన్ ఇంజనీరింగ్ కళాశాల గ్రూప్ డైరెక్టర్ డాక్టర్ పి. సంతోష్ కుమార్ పాత్ర ,ప్లేస్‌మెంట్ ఆఫీసర్ గార్ల రమేష్, VINGS మీడియా డైరెక్టర్ శ్రీ గిరి ప్రకాష్ , ఎడిటర్ శ్రీ గణేష్, మేనేజర్. ప్రసాద్ -మేనేజర్, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు .

# భయం వీడితే విజయం మీదే అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్

వనపర్తి, జనవరి 31 (ప్రజా జ్యోతి):



భయం వీడితే విజయం మీది అవుతుందని వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంచిత్ గంగ్వార్ అన్నారు. శుక్రవారం ఉదయం వనపర్తి జిల్లా కేంద్రంలోని దాచే లక్ష్మయ్య ఫంక్షన్ హాల్లో ఎస్సీ ఎస్టీ బీసీ ప్రభుత్వ వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు శిక్షణ ప్రేరణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలు అంటే భయపడవద్దని భయం విడితే విజయం మీదే అవుతుందని అన్నారు. ప్రతి విద్యార్థి నిరంతరం సాధనం చేయడం వల్ల సబ్జెక్టుపై అవగాహన పెరిగి పరీక్షలు అంటే భయం ఉండదని తెలిపారు. మీకు ఏదైనా సబ్జెక్టులో తక్కువ మార్కులు వచ్చినట్లయితే దానిపై ఎక్కువ అవగాహన పెంచుకోవడం వలన ఆ సబ్జెక్టు మీకు ఈజీగా మారుతుందని అన్నారు. మార్చిలో నెలలో ఉన్నాయి ఎగ్జామ్స్ అని నిర్లక్ష్యం చేయకుండా నిరంతరం సాధన చేయాలి అని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థుల సంక్షేమం కోసం ఇటీవల భారీగా మేస్, కాస్మోటిక్ చార్జీలు భారీగా పెంచిందని ఇలాంటి అవకాశాలను ఉపయోగించుకొని మీరు మరింత ఉన్నత చదువులు చదవాలని కోరారు. మీరు మంచి మార్కుతో పాస్ అయితే మన రాష్ట్ర ప్రభుత్వానికి మీరు ఉంటున్న వసతి గృహానికి మీకు మంచి పేరు వస్తుందని తెలిపారు అనంతరం నిష్ణాతులైన ఉపాధ్యాయుల చేత సబ్జెక్టుల వారిగా విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో జిల్లా బీసీ, గిరిజన అభివృద్ధి అధికారి బీరం సుబ్బారెడ్డి, జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి ఎం, మల్లికార్జున్, టీచర్లు వసతి గృహ సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బిసి బహుజన సంక్షేమ సంఘం యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులుగా సింగోజు మురళీకృష్ణ ఆచార్యులు

సిద్దిపేట ప్రజాజ్యోతి :

తెలంగాణ బిసి బహుజన సంక్షేమ సంఘం యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా సిద్దిపేట పట్టణానికి చెందిన సింగోజు మురళీకృష్ణ ఆచార్యలను నియమించారు సంఘం రాష్ట్ర అధ్యక్షులు ప్రతాపగిరి విజయ్ కుమార్. ఈ సందర్భంగా శుక్రవారం నియామక పత్రం అందజేశారు ప్రతాపగిరి విజయ్ కుమార్.అనంతరం విజయ్ కుమార్ మాట్లాడుతూ సమాజంలో జర్నలిస్ట్ గానే కాకుండా వివిధ రంగాల్లో తమ కుల సంఘంలో, బిసి కుల సంఘాల్లోని సభ్యులను కులాలకు అతీతంగా చైతన్య పరుస్తూ వారి హక్కుల సాధన కొరకు తన వంతు కృషి చేస్తున్న సింగోజు మురళీకృష్ణ ఆచార్యులని గుర్తిస్తూ ఈ పదవిలో అవకాశం కల్పించామని తెలియ జేశారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో బీసీలు రాజ్యాధికారంలో వాటా కోరకు బలమైన ఉద్యమాలు చేస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం వీలైనంత త్వరగా బీసీల లెక్కలు తీసి కులాల వారీగా వారి జనాభా ను ప్రకటించాలని జనాభా దామాషా ప్రకారం రాబోయే స్థానిక సంస్థల ఎన్నిక ల్లో కులాల వారీగా రిజర్వేషన్స్ కల్పించాలని సిఎం రేవంత్ రెడ్డిని కోరారు. అనంతరం సింగోజు మురళీకృష్ణ ఆచార్యులు మాట్లాడుతూ తనపై నమ్మకంతో యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా నియమించిన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ప్రతాపగిరి విజయ్ కుమార్ కు వారి కార్య వర్గానికి కృతజ్ఞతలు తెలియజేశారు. తను శాయశక్తుల కృషిచేసి తన బీసీ సామాజిక వర్గానికి ప్రభుత్వపరంగా సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బిసి నాయకులు వాసురి ఎల్లయ్య పాల్గొన్నారు.

# ఘనంగా ప్రజా గాయకుడు గద్దర్ జయంతి వేడుకలు

గద్వాల జనవరి 31(ప్రజా జ్యోతి ప్రతినిధి):

తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించి గళమెత్తిన ప్రజా యుద్ధ నౌక గద్దర్ ప్రపంచం మొత్తం గర్వించదగ్గ కళాకారుడని జిల్లా పౌర సంబంధాల అధికారి మహమ్మద్ అరీఫుద్దీన్ అన్నారు.శుక్రవారం ప్రజా గాయకుడు గద్దర్ జయంతి వేడుకలను వైయస్ఆర్ చౌరస్తా వద్ద రాష్ట్ర సంస్కృతిక శాఖ ఆధ్వర్యములో జిల్లా తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులతో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా పౌర సంబంధాల అధికారి,జిల్లా సాంస్కృతిక సారథి కళాకారులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి,గద్దర్ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం జిల్లా సాంస్కృతిక సారథి కళాకారుల ఆట పాటలతో గద్దర్ స్వయంగా పాడిన పాటలు,ఆయనపై కళాకారులు రచించిన పాటలు పాడుతూ,ప్రజల్లో గద్దర్ యొక్క జ్ఞాపకాలను మననం చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సాంస్కృతిక సారథి కళాకారులు



రేలారే ప్రసాద్, రమాదేవి, స్వామి, కేశవులు, కృష్ణ, హజరత్, రాహుల్, భూపతి, కవిత, ప్రజా సంఘాల నాయకులు,అఖిల పక్ష కమిటీ నేతలు, ప్రజా నాట్య మండలి మరియు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలల్లో పౌష్టికాహారంపై ప్రత్యేక దృష్టి

- పరిశుభ్రతమైన వాతావరణంలో భోజనం తయారు చేయాలి
- ప్రత్యేక అధికారులు రాత్రి బస చేయాలి
- నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



నాగర్ కర్నూలు జనవరి 31 (ప్రజా జ్యోతి ప్రతినిధి)

నాగర్ కర్నూల్ జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని సమావేశ మందిరంలో శుక్రవారం జిల్లా లోని,వివిధ ఆశ్రమ పాఠశాలల ప్రత్యేక అధికారులతో క్షేత్రస్థాయిలో అమలవుతున్న కార్యక్రమాలపై అదనపు కలెక్టర్లు అమరేందర్, దేవ సహాయం, తో కలిసి నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ గురుకుల పాఠశాలలలో విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం డైట్ చార్జీలను పెంచినట్లు తెలిపారు. ఈ పెంపును క్షేత్రస్థాయిలో అమలవుతున్న విధానాన్ని ప్రత్యేక అధికారులను అడిగి తెలుసుకున్నారు, ప్రత్యేక అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహి ంచి, విద్యార్థులకు అందిస్తున్న భోజనం, ఆరోగ్యం, పరిసరాలపై క్షుణ్ణంగా పరిశీలించి, నివేదికలను సమర్పించాలని కలెక్టర్ సూచించారు. గురుకుల పాఠశాలలకు సరఫరా చేసే బియ్యం, కూరగాయలు, ఆకు కూరలు, నూనె వంటి వంట సరుకుల నాణ్యతను ప్రత్యేక అధికారులు పరీక్షించి, వాటి కాలపరిమితిని జాగ్రత్తగా పరిశీలిం చాలని తెలిపారు. కిచెన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, వంట పాత్రలను శుభ్రంగా కడిగి వాడాలని, పాడైన గుడ్లు, కూరగాయలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపయోగించరాదని కలెక్టర్ హెచ్చరించారు. గురుకుల పాఠశాలలోని స్టోర్ రూమ్లు, వంటశాలలు పూర్తిగా పరిశీలి ంచి, విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసు కోవాలని సూచించారు. ఏటువంటి పొరపాట్లు జరగకుండా నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని, విద్యార్థుల ఆరోగ్యం మరియు భోజన నాణ్యత పై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. పెంచిన రేట్లకు అనుగుణంగా చార్ట్ లను డైనింగ్ హాల్‌లో ప్రదర్శించాలని ఆదేశించారు. విద్యార్థులకు సరిపడే టాయిలెట్లను అందుబాటులో కి తేవాలని, స్పెషల్ ఆఫీసర్లు వారానికి ఒకసారి తప్పనిసరిగా సందర్శించి, నెలకు ఒకసారి రాత్రి బస చేయాలని, విద్యార్థులతో మమేకమవుతూ, వారితో భోజనం చేసి, వారు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల విద్య నైపుణ్యాలను పరీక్షించి, సిలబస్ ఎంతవరకు పూర్తయి ందో తెలుసుకొని, సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ప్రతి ప్రత్యేక అధికారి ఆశ్రమ పాఠశాలను దత్తత తీసుకుని, విద్యాసంస్థ అభివృద్ధికి కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రత్యేక అధికారులు ఎప్పటికప్పుడు నివేదికలను ఉన్నతాధికారులకు పంపాలని తెలిపారు. జిల్లాలోని ఏ హాస్టల్లోనూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగ కుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్రంలోని ప్రభుత్వ గురుకులాలు మరియు ఆశ్రమ పాఠశాలలు అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో కృషి చేయాలని అధికారులకు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులు మరింత ఉన్నత స్థాయికి చేరుకునే విధంగా అధికారులు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు.

# బొలెరో వాహనం ఢీకొని వ్యక్తి మృతి




కౌడిపల్లి ప్రజా జ్యోతి జనవరి 31

బొలెరో వాహనం టీవీఎస్ ఎక్సెల్ పై వెళ్తున్న ఓ వ్యక్తినీ ఢీకొట్టడంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన శుక్రవారం మండల కేంద్రమైన కౌడిపల్లిలో స్థానిక ప్రభుత్వాసుపత్రి ముందు చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన మద్దెల రాములు 50 హైదరాబాద్ కు చెందిన శేరి దామోదర్‌రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో పనిచేస్తున్నాడు. రోజు మాదిరిగా మధ్యాహ్నం తన టీవీఎస్ ఎక్సెల్ పై ఇంటికి వచ్చి భోజనం చేసి తిరిగి వెళుతుండగా ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా నర్సాపూర్ నుండి మెదక్ వైపు వెళ్తున్న బొలెరో వాహనం ఢీ కొట్టడంతో రాములకు తీవ్ర గాయాలయ్యాయి.పోలీసులు స్థానికులు వెంటనే 108 అంబులెన్స్ లో మెదక్ ప్రైవేట్ ఆసుపత్రికి తర లించగా చికిత్స పొందుతూ రాములు మృతి చెందాడు. మృతుని భార్య లక్ష్మీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రంజిత్ రెడ్డి తెలిపారు .

# నూతన వధూ వరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే పల్లా



చేర్యాల ప్రజాజ్యోతి:

మండల కేంద్రంలోని వీరభద్ర గార్డెన్‌లో శుక్రవారం జరిగిన పట్టణంలోని 9వార్డుకు చెందిన బిఆర్ఎస్ కార్యకర్త జమలాపురం రమేష్ కుమార్తె ఎంగేజ్మెంట్ లో ఎమ్మెల్యే డా.పల్లా రాజేశ్వర్ రెడ్డి పాల్గొని నూతన వధూ వరులను ఆశీర్వదించారు.

# మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన యాదయ్య

నాగర్ కర్నూల్ జనవరి 31 ప్రజా జ్యోతి ప్రతినిధి



నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మున్సిపల్ కమిషనర్ గా శుక్రవారం యాదయ్య బాధ్యతలు చేపట్టారు కోస్గి నుండి బదిలీపై అచ్చంపేట మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టారు. అచ్చం పేటలో ఉన్న కమిషనర్‌వి శ్యాంసుందర్ బదిలీపై హైదరాబాద్ బదంగ్పేట్ బదిలీ అయినట్టు విశ్వసనీయమైన సమాచారం. అచ్చం పేట నూతన కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన యాదయ్య అచ్చం పేట మున్సిపాలిటీ అభివృద్ధికి చైర్మన్ కౌన్సిల్ సభ్యుల సహకారాలతో అన్నివిధాలుగా కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. బాధ్యతలు చేపట్టిన యాదయ్యకు మున్సిపల్ సిబ్బంది విషెస్ తెలిపారు

## నూతన ఉస్మానియా హాస్పిటల్ నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమం

**– పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు సంజీవరెడ్డి**



**నారాయణఖేడ్:**

హైదరాబాద్ పట్టణంలోని గోషామహల్ నియోజకవర్గం లో శుక్రవారం తెలంగాణ ప్రభుత్వం ఉస్మానియా దావకాన 26 ఎకరాల విస్తీర్ణంలో, 2000 పడకల సామర్థ్యంతో, అత్యాధునిక సాంకేతిక, ప్రారంభోత్సవ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి మరియు తెలంగాణ రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి శ్రీ దామోదర్ రాజనర్సింహ, నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఖేడ్ ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ అత్యధిక సాంకేతిక నిరుపేదల కోసం ఇంత పెద్ద ఎత్తున ఆస్పత్రి కట్టడం చాలా అభినందనీయమని, కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే నిరుపేదల గురించి ఆలోచించే ప్రభుత్వమని అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

## ఘనంగా వాసవి మాతకు ప్రత్యేక పూజలు

**నారాయణఖేడ్ :**



వాసవి మాత ఆత్మహార్పణ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం నారాయణ ఖేడ్ పట్టణం లోని సాయిబాబా ఆలయం ఆవరణలో పట్టణ ఆర్యవైశ్య సంఘం అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో అమ్మ వారికి సామూహిక కుంకుమార్చన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వ హించడం జరిగింది. ఈ సందర్భంగా పురోహితులు మోహన్ జోషి వాసవి మాత యొక్క జీవిత చరిత్రను ఆమె త్యాగ నిరతిని వివరిం చారు. అంతకుముందు అమ్మవారికి అలంకరణ అభిషేకం ఓడి బియ్యం సమర్పణ కార్యక్రమాతో పాటు మహా హారతి కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమం అనంతరం మహా ప్రసా దాన్ని వితరణ చేశారు.

## కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్ పార్టీ.

**-రూ.2 లక్షల ఇన్సూరెన్స్ చెక్కును అందజేసిన మాజీ ఎమ్మెల్యే**

**తాండూర్ జనవరి 31 ప్రజా జ్యోతి :**



ప్రతి కార్యకర్తకు కూడ బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని తాండూర్ మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి అభయమిచ్చారు. ఈ సందర్భంగా పెద్దేముల్ మండలం అడ్కిచర్ల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త చాకలి నర్సిములు అనారోగ్యంతో మృతి చెందాడు. ఇట్టి వ్యక్తి బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం కలిగి ఉండటంతో ప్రత్యేక చొరవ తీసుకున్న మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి ఆ కుటుంబానికి అండగా నిలుస్తూ మృతుడు నర్సిములు కుటుంబ సభ్యులకు రూ 2 లక్షల ఇన్సూరెన్స్ మంజూరు చేయించడం చేయిం చడంతో కార్యకర్తలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇన్సూరెన్స్ ద్వారా వచ్చిన రెండు లక్షల చెక్కును మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి తాండూర్ పట్టణంలోని ఆయన నివాసంలో మృతుడి భార్య లక్ష్మికి అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దేముల్ బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోహీర్ శ్రీనివాస్, మాజీ సర్పంచ్ జనార్ధన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఢిల్లీలో మళ్లీ అధికారం మాదే కేంద్ర బిజెపి ప్రభుత్వం ఎన్ని ఎత్తు గడలు వేసినా ఢిల్లీలో ఆమ్ ఆద్మీ పార్టీ గెలుపు

**సంగారెడ్డి, జనవరి 31( ప్రజా జ్యోతి న్యూస్ )**

ఢిల్లీలో వచ్చేనెల ఫిబ్రవరి 5న ఎన్నికల్లో తమ పార్టీ మళ్లీ అధికారంలోకి రాబోతుందని ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎం రాజేశ్వర్ ఒక ప్రకటన తెలిపారు. ఆదివారం నాడు ఆయన స్థానిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం ఎన్ని ఎత్తుగడలు వేసినా తమ పార్టీ నాయకులపై అక్రమ కేసులు బనాయించి న ఢిల్లీలో గెలుపు మాదేనని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అదేవిధంగా రానున్న రోజులలో తమ పార్టీ తెలంగాణలో బలోపేతం చేస్తామని ఆయన అన్నారు స్థానిక సర్పంచ్ ఎంపీటీసీలు జడ్పిటిసి లలో కార్పొరేటర్లు తమ పార్టీ నుంచి అభ్యర్థులను బరిలోకి నిలబెడతామని ఆయన అన్నారు. అదే విధంగా టీఆర్ఎస్ కాంగ్రెస్ బిజెపి ఏ పార్టీతో పొత్తు లేకుండా ఒంటరిగానే పోరాటం చేస్తామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రానున్న ఎన్నికల దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వం పథకాలను అమలు చేస్తున్నారని అన్నారు. ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత కాంగ్రెస్ ప్రభుత్వం పై వచ్చిందని ఆరోపించారు. గత ఎన్నికల్లో వాగ్దానం ఇచ్చిన 6 పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనేక మంది రోగుల నుండి బాధపడుతున్న బాధితులు గుండె నొప్పి కిడ్నీ ప్రైవేట్ కార్పొరేటర్లలో హాస్పిటల్లో విపరీతంగా డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రైవేట్ కార్పొరేట్ హాస్పిటల్లో ఆరోగ్యశ్రీ వర్తింపజేయాలని మంత్రి దామోదర్ రాజనర్సింహకు సూచించారు. ప్రజలకు ఉపయోగపడే పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలకు విద్య వైద్యం అవసరమని అటువంటి పథకాలు ఢిల్లీలో తమ పార్టీ విజయవంతం చేశారని గుర్తు చేశారు. అటు వంటి పథకాలను వేరే రాష్ట్రాలలో ముఖ్య మంత్రులు అమలు చేస్తున్నారని అన్నారు. జిల్లాలో ఎక్కడ చూసినా రోడ్లు అధ్వానంగా తయారయ్యాయని వెంటనే నిధులు కేటాయించి



మరమ్మతులు చేయాలని సూచించారు. గతంలో టీఆర్ఎస్ ప్రభుత్వం ఇల్లు లేని నిరుపేద లకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మించి నప్పటికీ అటువంటి ఇల్లు ఇప్పటివరకు లబ్ధిదారులకు పంపిణీ చేయగలరని సూచించారు. ఇందిరమ్మ పథకాలను ఇంటింటికి వెళ్లి విచారణ జరిపి లబ్ధిదారులకు పథకాలు అందే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. వచ్చే నెల 10వ తేదీన హైదరాబాదు లో తమ పార్టీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సమా వేశానికి జిల్లాల నుండి కార్యకర్తలు ప్రజలు తరలి రావాలని సూచించారు.

## కార్మికులను ఇబ్బంది పెడితే ఆఫీస్ ముట్టడిస్తాం సిపిఐ నాయకులు చిరంజీవి

**నారాయణఖేడ్, ప్రజా జ్యోతి, 31 జనవరి:**

తెల్లా రేషన్ కార్డు ఉన్నవారికి లేబర్ కార్డు ఇవ్వాలని లేనిపక్షంలో కార్మికులతో కలసి లేబర్ ఆఫీస్ ముట్టడిస్తామని సిపిఐ నాయకులు చిరంజీవి హెచ్చరించారు. పట్టణంలోని సహాయ కార్మిక కార్యాలయంలో కార్మికులతో శుక్రవారం కలిసి మాట్లాడుతూ కార్మికులు ఆన్లైన్లో కార్డు చేపించుకొని ఆఫీస్ కి వెళ్తే చేతులు, కాళ్ళు చూపించు నీ చేతులకు మట్టిలేదు, కాళ్లకు దుమ్ములేదు, నీ బట్టలు తెల్లగా ఉన్నాయి, చెప్పులు మంచివి వేశావు కాబట్టి నువ్వు లేబర్ కావు లేబర్ ఆఫీసర్ అంటున్నారు. అదేవిధంగా ప్రతీ పేపర్ పై గజిటెడ్ సంతకం కావాలి లేనియెడల చెల్లు బాటు కాదు అంటున్నాడు. అప్పుడప్పుడు మాత్రమే విధులకు హాజరవుతు కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఆన్లైన్లో నమోదు అయిన తర్వాత కార్డ్ కోసం వచ్చిన వారిని కాసులు ఇస్తేనే కారుడులు మంజూరు చేస్తున్నారు. లేకపోతే హైదరాబాద్ లో లేబర్ ఆఫీస్ కి వెళ్ళండి అంటూ బెదిరిస్తున్నారు. కార్మికులు గట్టిగ మాట్లాడితే ఇక్కడి నుండి ఆఫీసు తీసేస్తాము సంగారెడ్డి, హైదరాబాద్ వెళ్లి పనులు చేసుకోండి అని



అంటున్నారు. అధికారులు తీరు మార్చుకోకపోతే లేబర్ ఆఫీస్ ముట్టడించి ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు అశోక్ విజయ్ నరేష్ యాదగిరి సాయిలు తదితరులు పాలుగోన్నారు.

## సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు



**– ఎస్బిఐ సౌజన్యంతో విడ్స్ సంస్థ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం**

**చేవెళ్ల జనవరి 31(ప్రజా జ్యోతి):**

చేవెళ్ల మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు ఎస్బిఐ సౌజన్యంతో ఏర్పాటైన విడ్స్ సంస్థ వారి ఆర్థిక అక్షరాస్యత కేంద్రం తరఫున ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కాంచనలత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు పొదుపు బడ్జెట్ ఆర్థిక ప్రణాళిక బ్యాంకు ఖాతాల రకాలు కేవైసీ అప్డేట్ సైబర్ ఆర్థిక నేరాలకు సంబంధించి ఆర్థిక అక్షరాస్యత కేంద్రం కౌన్సిలర్ నల్లోల యాదగిరి డిజిటల్ అవేర్నెస్ సైబర్ సెక్యూరిటీ ప్రోగ్రాం ఆన్లైన్



భద్రత మోసాల నివారణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అజ్ఞాత వ్యక్తుల ఇమెయిల్ ఎస్ఎంఎస్ రాంగ్ ఫోన్ కాల్స్ లింక్స్ వంటి వాటిపై ఏ విధంగా స్పందించాలి వాటిని ఎలా తిప్పి కొట్టాలనే విధి విధానాల గురించి వివరించారు. సాంఘికంగా యువత ప్రభావం విడ్స్ అను సంస్థ డిగ్రీ విద్యార్థి విద్యార్థులలో ఉన్న సృజనాత్మకత సాంఘికంగా వారు నివసించే పరిసరాలను పరిశీలించి వారిలో వచ్చిన ఆలోచనలను ఏ విధంగా వ్యాపారాత్మకంగా మార్చుకోవచ్చు అను అంశం పై అవగాహన సదస్సు నిర్వహించి వారి ఆలోచనలను కార్యరూపం దాల్చడానికి విడ్స్ కృషి చేస్తుందని తెలిపారు. డిజిటల్ ప్రపంచంలో సురక్షితంగా ఉండడం పై అవసరమైన జ్ఞానాన్ని పొందాలని ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ కాంచనలత సూచిం చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సత్యనారాయణ, డాక్టర్ రమేష్ బాబు, కవిత, విష్ణు ప్రియ తులసి, అధ్యాపకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రద్దీ గా వున్న బస్సులలో దొంగతనాలకు పాల్పడిన కిలాడీ అరెస్ట్

**-పరిగి డియస్పీ శ్రీనివాస్**

**పరిగి, జనవరి 31 (ప్రజాజ్యోతి):**

రద్దీ గా వున్న బస్సులే లక్ష్యంగా ప్రయాణికుతో కలసి బస్సు ఎక్కి ప్రయాణికుల పర్స్‌లు, బంగారం గొలుసులు తోపాటు సెల్ ఫోన్ లను దొంగతనం చేయడం తమ అలవాటుగా చేసుకొని దొంగతనాలు పాల్పడిన కిలాడీని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పరిగి డీఎస్పీ శ్రీనివాస్ శుక్రవారం పరిగి పోలిస్ స్టేషన్ లో పత్రిక సమావేశంలో మాట్లాడుతూ జిల్లాలో వికారాబాద్ పట్టణం బస్ స్టాండ్ తో పాటు పరిగి బస్ స్టాండ్ లో మొత్తం 5 కేసులలో ఆర్టిసి బస్సులలో ప్రయాణికుల నుండి బంగారం దొంగతనం జరిగాయని అందిన ఫిర్యాదుల మేరకు ఆయా పోలీస్ స్టేషన్స్ లలో కేసులు నమోదు చేయడం జరిగిందని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు వెసులుబాటు కల్పించిన ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం ద్వారా ఆర్టిసి బస్సులలో మహిళల రద్దీని లక్ష్యంగా చేసుకొని నేరాలకు పాల్పడుతున్నట్లు నిర్ధారణకు రావడంతో ఇట్టి కేసును ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని ఖచ్చితంగా ఛేదించాలనే లక్ష్యంతో జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి పరిగి డిఎస్ పి శ్రీనివాస్ అలాగే సిసిఎస్ ఇన్స్పెక్టర్ లు బలవంతయ్య, అన్వర్ పాషా కు ఆదేశాలు జారీ చ్చేశారు. జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు సిసిఎస్ ఇన్స్పెక్టర్లు బలవంతయ్య, అన్వర్ పాషా, సిసిఎస్ టీం అధికారులు ఇట్టి కేసుల పైన దృష్టి సారించి ఇట్టి కేసులకు పాల్పడిన పసుపులేటి అమూల్య భువనగిరిలో అరెస్ట్ చేశారని పరిగి డీఎస్పీ శ్రీనివాస్ తెలిపారు. నేరస్థురాలు మొత్తం జిల్లాలో 5 దొంగతనాలకు పాల్పడి 11 తులాల, 8గ్రాముల బంగారం తోపాటు 1,60,000 రూపాయలు కాజేసిందని, ఇట్టి నేరాల గురించి నేరస్థురాలిని ఉమెన్ పోలీస్ అధికారుల సమక్షం లో విచారించగా నేరాలను ఒప్పుకోవడం జరిగిందని, తిరిగి ఆమెని విచారించగా తమ కులవృత్తిలో భాగంగా ఇట్టి నేరాలకు పాల్పడు తుంటాము అని, ఇట్టి దొంగతనాల గురించి తమ కులం వారిని దిశనిర్దేశికుడి (ఆర్గనైజర్) గా మహమ్మద్ ఇక్బాల్ అనే హైదరాబాద్ వాసి





ఉంటాడని అలాగే తమ కులస్తుల నుండి నెల నెల మాముళ్ళ తీసు కుంటాడని ఒక వేళ మాముళ్ళ ఇవ్వనివారిని పోలీసులకు పట్టిస్తాడని, వారి కులస్తులను మాముళ్ళ గురించి బెదిరించేవాడు అని, ఇతడు మాకు ఫోన్ ద్వారా ఇక్కడ దొంగతనాలు చేయాలో తెలియజేసేవాడని, వారి కులస్తులనే కాకుండా ఇతర గ్యాంగ్ లు అయిన రాజస్థాన్, జారండ్, యూపి, బిహార్, ఒరిస్సా, గ్యాంగ్ లతో కూడా తెలంగాణ, కర్ణాటక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో దొంగతనాలు చేయించేవాడు నేరస్థురాలు తెలిపినట్టు డియస్పీ అన్నారు. నేరస్థుల వివరాలు:

1) పసుపులేటి అమూల్య భర్త వంశీ, వయస్సు: 25 సం.ఎన్/ఒ సీత నగర్, భువనగిరి, యద్రాద్రి భువనగిరి జిల్లా, ఆర్/ఒ జిల్లాల గూడ, సరూర్ నగర్, రంగారెడ్డి జిల్లా 2) మహమ్మద్ ఇక్బాల్ ఆర్/ఒ జిర్ర, ఆసిఫ్ నగర్, హైదరాబాద్, (పరారీలో ఉన్నాడు.) నేరస్థురాలి నుండి స్వాదీనం చేసుకున్నా వస్తువులు : 1) 11 తులాల, 8గ్రాముల బంగారం 2)80,000 రూపాయల నగదు. 3) ఒక ఇన్ఫినిక్స్ సెల్ ఫోన్ స్వాధీనం చేసుకోవడం జరిగింది. కేసులో పనిచేసిన సిసిఎస్ ఇన్స్పెక్టర్లు బల వంతయ్య అన్వర్ పాషా కు అలాగే సిసిఎస్ పోలీస్ సిబ్బంది అయిన జయవర్ధన, శివ కుమార్, చెన్నయ్య, రామకృష్ణ, గోవింద్, రాఘవేందర్ రెడ్డి, కృష్ణ రెడ్డి తోపాటు దబ్బుపిసి గాయత్రిను జిల్లా ఎస్పీ కే నారాయణ రెడ్డి, పరిగి డియస్పీ శ్రీనివాస్ అభినందించారు.

# నకిలీ ఐదువందల నోట్ల కలకలం



**పరిగి, జనవరి 31 (ప్రజాజ్యోతి):**

వికారాబాద్ జిల్లా పరిగిలో నకిలీ 500 రూపాయల నోట్లు కలకలం రేపడంతో పరిగి పట్టణ ప్రజలు అవాక్కేయ్యారు. సిఎస్సి నిర్వహకుడు తనకు నకిలీ నోట్లు ఇచ్చాడంటూ సుగుణమ్మ అనే మహిళ ఆరోపించింది. ఆ మహిళ తెలిపిన కథనం ప్రకారం ఈ నెల 24న డబ్బులు డ్రా చేసేందుకు ఆమె సిఎస్సి సెంటర్ వచ్చిందని ముప్పైవేలు నగదు డ్రా చేసినట్లు దానిలో సిఎస్సి సెంటర్ నిర్వాహకుడు ఐదు వందల నోట్లు ఇచ్చాడని తెలిపింది. ఆ డబ్బును కూలి వారికి ఇవ్వడానికి తీసినప్పుడు నకీలీ నేట్లు అని గుర్తించి సియస్సి సెంటర్ నిర్వాహకుడికి దగ్గర వెళ్ళి ప్రశ్నించింది దీనిపై సియస్సి సెంటర్ నిర్వాహకుడు సరైన సమాధానం ఇవ్వడం లేదని పరిగి పోలీసులను ఆశ్రయించింది. తాను సరైన నోట్ల నే ఇచ్చానని సిఎస్సి సెంటర్ నిర్వాహకుడు తెలిపాడు.

# సన్ ఫీస్ట్ తాజా బిస్కెట్ బ్రాండ్ 'వావ్జర్స్' విడుదల

**ముషీరాబాద్, జనవరి 31 (ప్రజా జ్యోతి) :**

బిస్కెట్ల విభాగంలో వినియోగ దారులకు విభిన్నమైన ఇంద్రియ అనుభవాలను తీసుకు రావడానికి ప్రసిద్ధి చెందిన ఐటిసి సన్‌ఫీస్ట్, దాని తాజా ఆవిష్కరణ-సన్‌ఫీస్ట్ వావ్జర్స్ ను విడుదల చేసిందని ఐటిసి లిమిటెడ్‌లోని బిస్కెట్స్ అండ్ కేక్స్ క్లస్టర్ సీఈఓ, అలీ హారిస్ షేర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.క్రంచీనెస్, ఆహ్లాదకరమైన రుచుల అసమాన మైన మిశ్రమంతో క్రాకర్ విభాగాన్ని పునర్ నిర్వచించడానికి రూపొందించ బడిన సన్‌ఫీస్ట్ వావ్జర్స్ స్నాక్ టైమ్‌ను పునర్ నిర్వచించ డానికి, రుచికరమైన క్రాకర్ విభాగానికి తీపి, ఆహ్లాదకరమైన మలుపును తీసుకురావడానికి సిద్ధమైందని అన్నారు. క్రాకర్లలో వినియోగదారుల ప్రాధాన్యతను నడిపించే కీలక అంశాలలో 'క్రంచీనెస్' ఒకటిగా నిలిచిందన్నారు.సన్‌ఫీస్ట్ వావ్జర్స్ అసాధారణమైన 14-లేయర్ పరి పూర్ణ మైన క్రాకర్ డిజైన్‌ను కలిగి ఉందన్నారు. ఇది అసాధారణమైన క్రిస్పీనెస్, ఆహ్లాదకరమైన ఆకృతిని అందిస్తుందని అన్నారు. సాంప్రదాయ రుచులకు భిన్నంగా సన్‌ఫీస్ట్ వావ్జర్స్ రెండు రుచికరమైన వేరియంట్ లను పరిచయం చేసిందన్నారు. అవి చీజ్ క్రీం ఎన్‌రోబ్డ్ క్రాకర్, లెమన్ క్రీం ఎన్‌రోబ్డ్ క్రాకర్, ఈ వైవిధ్యమైన రుచులు, అదనపు ఆనందం కోసం చక్కెర చిలకరించడం, 14 క్రిస్పీ లేయర్‌లతో కలిపి, నిజంగా బహుళ రుచుల అనుభవాన్ని అందిస్తాయని అన్నారు. ఇది తమ కుటుంబాలకు ఆహ్లాదకరమైన విందులు కోరుకునే గృహిణులు,ప్రయాణంలో ఆనందాల కోసం చూస్తున్న యువకులకు ఆకర్షణీయంగా ఉంటుందన్నారు. ఈ




విడుదలకు అనుబంధంగా బ్రాండ్ విప్లవాత్మక చిరుతిండి యొక్క సారాంశాన్ని సంగ్రహించే ఉత్తేజకరమైన కొత్త ప్రకటన ప్రచారాన్ని కూడా ప్రారంభించిందని అన్నారు. 'ఇస్కే హర్ బైట్ మే హై వావ్' అనే ట్యాగ్‌లైన్‌తో ఈ టివిసి ఓగిల్వీ ద్వారా నేపథ్యీకరించ బడిందన్నారు. తాజా ఆవిష్కరణపై ఓగిల్వీ సౌత్ చీఫ్ క్రియేటివ్ ఆఫీసర్ పునీత్ కపూర్ మాట్లాడుతూ 'సన్‌ఫీస్ట్ వావ్జర్స్ కేవలం స్నాక్ కంటే ఎక్కువ అన్నారు. ఇది ప్రీమియం క్రంచ్‌ను ఆకర్షణీయమైన, పసందైన రుచులతో కలిపే ఇంద్రియ అనుభవం అన్నారు. ఈ ఆవిష్కరణతో తాము క్రాకర్ విభాగంలో కొత్త ప్రమాణాలను ఏర్పాటు చేస్తున్నామని న్నారు. అభివృద్ధి చెందుతున్నవినియోగదారుల ప్రాధాన్యతలను తీరుస్తున్నామని తెలిపారు.

# విద్యార్థులు కోడింగ్ సాంకేతికతపై ప్రత్యేక తరగతులను సద్వినియోగం చేసుకోవాలి

**- అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంచిత్ గంగ్వార్**



**వనపర్తి, జనవరి 31 (ప్రజా జ్యోతి):**

విద్యార్థులు కోడింగ్ పై నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను సద్వినియోగం చేసుకొని సాంకేతికతపై పట్టు సాధించాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ చెప్పారు. శుక్రవారం గోపాల్పేట మండల కేంద్రంలోని బాలికల కేజీబీవీ లో డిసెంబర్ 6వ తేదీన ప్రారంభించిన కోడింగ్ పాఠశాల తరగతి గదిని సందర్శించారు. విద్యార్థులు కోడింగ్ ఏ విధంగా నేర్చుకుంటున్నారని తనిఖీ చేసి, కొంత సమయం స్వయంగా వారికి కోడింగ్, చాట్ జిపిటి పై క్లాసులు చెప్పారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు కోడింగ్ పాఠశాల ప్రత్యేక తరగతులను సద్వినియోగం చేసుకొని సాంకేతికతపై పట్టు సాధించాలన్నారు. విద్యార్థులు ఇప్పటినుంచే సాంకేతిక పరిజ్ఞానంపై పట్టు పెంచు కోవాలని చెప్పారు. విద్యార్థులకు ఏ సందేహం ఉన్న ఈ లైవ్ స్ట్రీమింగ్ లో ట్రైనర్లను అడిగి నివృత్తి చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా కోడింగ్పై విద్యార్థులు అడిగిన సందేహాలను అదనపు కలెక్టర్ నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో జి సి ఈ ఓ శుభలక్ష్మి, తహసిల్దార్ తిలక్ రెడ్డి, కేజీబీవీ ప్రిన్సిపల్, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ అంకాలజిస్ట్ అవార్డు-25కు ప్రొ.డా.గీతా నాగశ్రీ ఎంపిక

**ముషీరాబాద్, జనవరి 31 (ప్రజా జ్యోతి) :**

గత 25 ఏళ్లుగా క్యాన్సర్ నివారణకై కృషి చేస్తున్న ప్రముఖ అంకాలజిస్ట్, తెలంగాణలో మొదటి, ఏకైక ఎంసిహెచ్ డిగ్రీ అర్హత పొందిన లేడీ సర్జికల్ అంకాలజిస్ట్ ప్రొఫెసర్ డా.గీతా నాగశ్రీకి ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం ఫిబ్రవరి 4న ద బెస్ట్ అంకాలజిస్ట్ అవార్డ్-25 ఎంపిక చేస్తున్నట్లు తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్(టీసీసీ) రాష్ట్ర శాఖ అధ్యక్షులు డా.రాజ్ నారాయణ ముదిరాజ్ సెక్రెటరీ జనరల్ డాక్టర్ కేపీ హేమంత్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా కోఠిలోని వీరనారి చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీ దర్బార్ హాల్లో క్యాన్సర్ పై జరిగే సదస్సులో యూనివర్సిటీ చాకలి ఐలమ్మ యూనివర్సిటీ వైస్ ఛాన్స్ చాన్స్ లర్ ప్రొ.సూర్య ధనంజయ్, ప్రముఖ విద్యావేత్త నేషనల్ అడ్వైజర్ ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ అండ్ డెవలప్మెంట్ కౌన్సిల్ సభ్యులు డా.లయన్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి పాల్గొని అవార్డు ప్రధానం చేస్తారని తెలిపారు.

## సిబిఎం మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభోత్సవం

**– పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాస్ దంపతులు**



నాగర్ కర్నూల్ జనవరి 31 (ప్రజా జ్యోతి ప్రతినిధి)

హైదరాబాద్ చంపపేట్ లో నూతనంగా సిబిఎం మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభోత్సవంలో భాగంగా శుక్రవారం అచ్చంపేట మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాస్ దంపతులతో పాటు అచ్చంపేట కౌన్సిల్ సభ్యులు పాల్గొని హాస్పిటల్ చైర్మన్ చిక్కుడు అనురాధ అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ దంపతులకు ఆస్పత్రి ప్రారంభోత్సవ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ దంపతులకు మర్యాద పూర్వకంగా కలిసి కౌన్సిల్ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆస్పత్రి ప్రారంభోత్సవానికి వచ్చిన అచ్చంపేట పుర ప్రముఖులు అందరికీ ఎమ్మెల్యే దంపతులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ ఖడ్గం రఘు, కౌన్సిలర్ తగరం శీను, కౌన్సిలర్ సోమ్లా నాయక్, ఆకుల వెంకటేష్, రమేష్, మాజీ జెడ్పిటిసి అచ్చంపేట ప్రముఖులతో పాటు కౌన్సిల్ సభ్యులు కాంగ్రెస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## బండలాగుడు పోటీలతో పండగ వాతావరణం

**– సాంప్రదాయ పోటీలు సంస్కృతికి చిహ్నాలు**



వనపర్తి, జనవరి 31 (ప్రజా జ్యోతి):

బండలాగుడు పోటీలతో పండగ వాతావరణం నెలకొని ఉంటుందని సాంస్కృతి సాంప్రదాయాలకు ఈ బండలాగుడు పోటీలు చిహ్నాలుగా నిలుస్తాయని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. పెబ్బేరు మండల కేంద్రంలోని చౌడేశ్వరి దేవి ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన బండలాగుడు పోటీల కార్యక్రమానికి శుక్రవారం ఆయన హాజరై సీనియర్ విభాగానికి సంబంధించిన పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ బండలాగుడు పోటీలతో వనపర్తి నియోజకవర్గంలోని పెబ్బేరు పట్టణ ప్రాముఖ్యత నలుమూలల వ్యాప్తి చెందుతుందని ఈ పోటీలు నిర్వహించిన రైతు సంఘం నిర్వాహకులందరికీ ఆయన అభినందనలు తెలియజేశారు. తన సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని అంతర్రాష్ట్ర బండలాగు పోటీలలో పెబ్బేరు పట్టణానికి కూడా స్థానం ఉండేలా చూడాలని చూడాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా సీనియర్ విభాగంలో గెలుపొందే విజేతలకు ఎమ్మెల్యే మొదటి బహుమతిగా 2,20,000 అందజేయాలని సూచిస్తూ నిర్వాహకులకు నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పసుపు పోషకులు, నిర్వాహకులు రైతు సంఘం నాయకులు మండల పరిధిలో గ్రామాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మండల విద్యా వనరుల కేంద్రానికి దాతల కృషి అభినందనీయం

**– మండల విద్యాధికారి పురం దాస్**

**– దాతలను సన్మానించిన విద్యాధికారి ఉపాధ్యాయ సంఘ నాయకులు**



చేవెళ్ల జనవరి 31(ప్రజా జ్యోతి):

చేవెళ్ల మండల విద్యా వనరుల కేంద్రానికి దాతల సహకారం అభినందనీయమని మండల విద్యాధికారి పురం దాస్ అన్నారు. శుక్రవారం చేవెళ్ల మండలంలోని ప్రధానోపాధ్యాయుల సమావేశాన్ని మండల విద్యా వనరుల కేంద్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి పాల్గొని వారు మాట్లాడుతూ... చేవెళ్ల మండల కేంద్రంలోని మండల విద్యా వనరుల కేంద్రం కళకళలాడడానికి దాతల కృషి ఎంతో అభినందనీయమని కొనియాడారు. శిథిలావస్థలో ఉన్న మండల విద్యా వనరుల కేంద్రం దాతల సహకారంతో పూర్వ వైభవాన్ని సంతరించుకొని ప్రస్తుతం కళకళలాడుతుందన్నారు. చేవెళ్ల గ్రామ మాజీ సర్పంచ్ బండారి శైలజ ఆగి రెడ్డి, చేవెళ్ల పిఏసిఎస్ చైర్మన్ దేవర సమతా వెంకట్ రెడ్డి గ్రామ వాస్తవ్యులు తిరుపతిరెడ్డి రిటైర్డ్ ఉపాధ్యాయులు హనుమంతు రెడ్డి వారి కృషి ఫలితంగా ఈ భవనం కలకలలాడుతుందన్నారు. ఈ భవనానికి దాతలు అన్ని విధాలుగా కృషి చేశారని గుర్తు చేశారు. అందుకే దాతలను ఆహ్వానించి మండల విద్యాధికారి ఉపాధ్యాయులు సన్మానం చేశామన్నారు. ఈ సందర్భంగా దాతలు శైలజా ఆగిరెడ్డి సమత వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తాము ఎల్లప్పుడూ కృషి చేస్తామన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మంచి నిష్ణాతులైన ఉపాధ్యాయులు ఉన్నారని పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థుల అభ్యున్నతికి వారు నిరంతరం కృషి చేస్తారని ఉపాధ్యాయుల యొక్క కృషిని కొనియాడారు. ప్రభుత్వ విద్యారంగానికి ప్రభుత్వ పాఠశాలకు సేవలు అందిస్తున్న దాతల అందరికీ రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ ఖాజా పాషా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, మాజీ వార్డు సభ్యులు మల్లారెడ్డి, శ్రీకాంత్, ప్రవీణ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రధానోపాధ్యాయ సంఘం డివిజన్ నాయకులు వెంకటయ్య, జిల్లా మండల ఉపాధ్యాయ సంఘాల నాయకులు అక్బర్, మునీర్ పాషా రాజశేఖర్, ప్రవీణ్, దయానందం, హరి, నర్సింలు వెంకటేష్, మన్నూరు రాజశేఖర్, శివానందం, దయానందం తదితరులు పాల్గొన్నారు.

## దొంగిలించబడిన పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌లను స్వాధీనం చేసుకున్న సైబరాబాద్ పోలీసులు





**– మొబైల్ రికవరీలో సైబరాబాద్ పోలీసుల ప్రయత్నాలను డీసీపీ క్రైమ్స్ కె. నరసింహ, ఐపీఎస్ ప్రశంసించారు**

శేరిలింగంపల్లి, జనవరి 31 (ప్రజాజ్యోతి)

డీసీపీ క్రైమ్స్ కె. నరసింహ, ఐపీఎస్ నాయకత్వంలో, సైబరాబాద్ పోలీసులలోని సైబరాబాద్ సెంట్రల్ క్రైమ్ స్టేషన్ (సీసీఎస్)లోని ఐదు జోన్‌లు 1,010 మొబైల్ ఫోన్‌లను విజయవంతంగా స్వాధీనం చేసుకున్నాయి, ఐదు జోన్‌ల లా అండ్ ఆర్డర్ (ఎల్ అండ్ ఓ) పోలీసులు 180 ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు. మొత్తంగా, గత 50 రోజుల్లో 1,190 దొంగిలించబడిన పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు. సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ (సీఈఐఆర్) పోర్టల్ ఉపయోగించి, ?3.55 కోట్ల విలువైన స్వాధీనం చేసుకున్న ఫోన్‌లను ఈరోజు (జనవరి 31, 2025) సైబరాబాద్ కమిషనరేట్ ప్రధాన సమావేశ హాల్‌లో జరిగిన అధికారిక కార్యక్రమంలో వాటి నిజమైన యజమానులకు అప్పగించారు. ఈ సందర్భంగా డీసీపీ క్రైమ్స్ కె. నరసింహ, ఐపీఎస్ మాట్లాడుతూ...గత 50 రోజుల్లో సైబరాబాద్ పోలీసులు 1,190 మొబైల్ ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు. మాదాపూర్ సిసిఎస్ – 255, బాలానగర్ సిసిఎస్ – 250, మేడ్చల్ సిసిఎస్ – 208, రాజేంద్రనగర్ సిసిఎస్ – 157, శంషాబాద్ సిసిఎస్ – 140, బాలానగర్ ఎల్‌ఓ జోన్ – 113, మేడ్చల్ ఎల్‌ఓ జోన్ – 41, మాదాపూర్ ఎల్‌ఓ జోన్ – 16,శంషాబాద్ ఎల్‌ఓ జోన్ – 10. దీంతో మొత్తం 1,190 ఫోన్‌లు వచ్చాయి, 1,010 ఫోన్‌లను సిసిఎస్ స్వాధీనం చేసుకోగా, 180 ఫోన్‌లను ఎల్‌ఓ జోన్‌లు స్వాధీనం చేసుకున్నాయి. దొంగిలించబడిన వస్తువులను కొనుగోలు చేయడం లేదా అమ్మడం శిక్షార్హమైన నేరం కాబట్టి వాటిని కొనుగోలు చేయకుండా లేదా విక్రయించకుండా ఉండటం యొక్క ప్రాముఖ్యతను డీసీపీ హైలైట్ చేశారు. మీ వస్తువులను కాపాడుకోండి మరియు అప్రమత్తంగా ఉండండి. సైబర్ నేరాలు పెరుగుతున్నాయి, మోసగాళ్ళు వ్యక్తులను బ్లాక్ మెయిల్ చేయడానికి అనుచితమైన వీడియో కాల్స్ వంటి వ్యూహాలను ఉపయోగిస్తున్నారు" అని ఆయన ప్రజలకు సూచించారు. యు పి ఐ మోసాల గురించి కూడా ఆయన హెచ్చరించారు మరియు పౌరులు తమ మొబైల్ పరికరాలను జాగ్రత్తగా నిర్వహించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు, ముఖ్యంగా అనుమానాస్పద లింక్‌లను నివారించడం ద్వారా. మొబైల్ ఫోన్లు మన దైనందిన జీవితంలో ముఖ్యమైన భాగం, సున్నితమైన సమాచారం మరియు ప్రియమైన జ్ఞాపకాలను నిల్వ చేస్తాయి. దొంగలు నిరంతరంగా ఉన్నప్పటికీ, ఈ పరికరాలను తిరిగి పొందడంలో కూడా అంతే అప్రమత్తంగా ఉండటం మన బాధ్యత. ఉన్నత స్థాయి విద్య ఉన్నప్పటికీ, దొంగిలించబడిన ఫోన్‌ల దుర్వినియోగం నుండి తమను తాము ఎలా రక్షించుకోవాలో చాలా మందికి తెలియదు. చాలా మంది సైబర్ నేరస్థులు వివిధ దేశాల నుండి పని చేస్తున్నారని ప్రజలు తెలుసుకోవాలి. పెరుగుతున్న ఈ ముప్పులను ఎదుర్కోవడానికి సమాచారం అందించడం, సంఘటనలను వెంటనే నివేదించడం చాలా ముఖ్యం అని ఆయన అన్నారు. సీసీఎస్ ఏసీపీ కె. శశాంక్ రెడ్డి, ఐటీ సెల్ ఇన్‌స్పెక్టర్ ఆంజనేయులు, రాజేంద్రనగర్ సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ ప్రశాంత్, బాలానగర్ సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ రాజు ,మేడ్చల్ సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ దాలీ నాయుడు, మాదాపూర్ సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ సంజీవ్,శంషాబాద్ సీసీఎస్ ఎస్ఐ అవినాష్, మరియు సీఈఐఆర్ పోర్టల్ ఇన్‌చార్జ్‌లు (ఎస్ఐలు, ఏఎస్ఐలు, హెడ్ కానిస్టేబుళ్లు, మహిళా పోలీస్ కానిస్టేబుళ్లు),అలాగే సీసీఎస్,ఐటీ సెల్ బృందాలను రికవరీ ఆపరేషన్‌లో అత్యుత్తమ కృషి చేసినందుకు ప్రశంసించారు.

# భార్యను హత్య చేసిన కేసులో భర్తకు జీవిత ఖైదు

**-వెయ్యి రూపాయల జరిమానా**
**- పోలీసు అధికారులను అభినందించిన జిల్లా ఎస్పీ**

**తాండూర్ జనవరి 31 ప్రజా జ్యోతి:**



భార్యను హత్య చేసిన కేసులో ప్రధాన నిందితుడు భర్తకు జీవిత ఖైదు విధించినట్లు జిల్లా ఎస్పీ కె నారాయణ రెడ్డి,ఐపీస్ కార్యాలయం ద్వారా వెల్లడైందని తాండూరు పట్టణ సీఐ సంతోష్ కుమార్ ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023 సంవత్సరంలో తాండూర్ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన హత్యా నేరం కేసులో నిందితుడిగా ఉన్న మ్యాతరి శాంతు కుమార్ కేసును పరిశీలించిన జిల్లా ప్రిన్సిపల్, సెషన్స్ మేజస్టేట్ డాక్టర్ సున్నం శ్రీనివాస్ రెడ్డి నేరస్తుడికి జీవిత ఖైదు విధిస్తూ తీర్పు వెల్లడించారని చెప్పారు. జీవిత ఖైదుతో పాటు రూ 1000 రూపాయల జరిమాన కూడ చెల్లించవలసిందిగా ఆదేశాలు జారీ చేశారన్నారు. నేరస్థుడు ఒకవేళ రూ 1000 రూపాయల జరిమానా చెల్లించకపోతే మరో 6 నెలల సాధారణ జైలు శిక్ష ఉంటుందని తీర్పులో పేర్కొన్నట్లు చెప్పారు. కేసుకు సంబందించిన పూర్తి వివరాలు ఈ క్రింది విదంగా ఉన్నాయి. 2023 సంవత్సరంలో తాడూర్ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని సీతారాంపేట్‌లో నివాసం ఉండే బార్యభర్తలలో (బార్య అనసూయ మృతురాలు)ను ఆమే భర్త మ్యాతరి శాంతు కుమార్ మద్యం సేవించి ఇంటికి వచ్చిన నేరస్థుడు భార్య అనసూయను కొట్టి చంపినాడని మృతురాలి సోదరుడు మొంగరగని శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి తాండూర్ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ కె.రాజేందర్ రెడ్డి కేసు నమోదు చేయగా , ప్రస్తుత తాండూర్ పట్టణ (ఎస్‌హెచ్‌ఓ) సర్కిల్ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్ ఛార్జ్ షీట్ ను సమర్పించగా వాదోపవాదనలు విన్న జిల్లా సెషన్స్, మేజిస్ట్రేట్ డాక్టర్ సున్నం శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం రోజు నిందితుడు మ్యాతరి శాంత్ కుమార్ కు జీవిత ఖైదుతో పాటు రూ 1000 రూపాయల జరిమాన విధించినట్లు చెప్పారు. ఇట్టి కేసులో నిందితునికి శిక్ష పడే విదంగా విధి నిర్వహణలో బాధ్యతతో కేసునుముందుకు తీసుకువెళ్లిన పీపీ, పి .సుధాకర్ రెడ్డి, మొదటి ఐఓలు కె.రాజేందర్రెడి ప్రస్తుత సిఐ సంతోష్ కుమార్, తాండూర్ డిఎస్‌పి బాలకృష్ణ రెడ్డి, సీడీఓ సలీం పాషా, బ్రీఫింగ్ ఆఫీసర్లు బి.వీరన్నలను జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి అభినందించారని పేర్కొన్నారు.

## విప్లవ యుద్ధనౌక గద్దరన్నకు ఘన నివాళి అర్పించిన ఎమ్మెల్యే మేఘా రెడ్డి



**వనపర్తి, జనవరి 31 (ప్రజా జ్యోతి):**

విప్లవ యుద్దనౌక, ప్రజాకవి గద్దరన్న జయంతి సందర్భంగా శుక్రవారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ఘన నివాళి అర్పించారు. పెబ్బేరు పట్టణ కేంద్రం సుభాష్ చౌరస్తాలో ఆయన జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన హాజరైన ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి గద్దర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ. సమాజ శ్రేయస్సును ఆకాంక్షించి నిరుపేదల అభ్యు న్నతికి విప్లవ గల మెత్తిన గద్దర్ ఎల్లకాలం ప్రజల గుండెల్లో, కళాకారుల గుండెల్లో పదిలంగా ఉంటారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆది జాంభవుని వారసుల భారీ ర్యాలీ



**టేక్మాల్ (ప్రజాజ్యోతి ప్రతినిధి):**

మండల కేంద్రమైన టేక్మాల్ లో ఎస్సీ ఏ బి సి వర్గీకరణ గురించి మందకృష్ణ మాదిగ గత 30 సంవత్సరాలుగా మాదిగ జాతి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారు. మంద కృష్ణ మాదిగ కు మద్దతుగా టేక్మాల్ మండలంలోని అన్ని గ్రామాలలో ఉన్న మాదిగలు డప్పు చప్పులతో నినాదాలతో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్ జాతీయ ఉపాధ్యక్షులు మాసాయిపేట యాదగిరి మాట్లాడుతూ.. ఈ భూమి పుట్టిన తర్వాత మానవజాతికి మూల పురుషుడైన ఆది జాంబవంతుని వారసులం, మాజాతి బిడ్డలు తీవ్రవైనటువంటి ఎన్నో అవమానాలు తలవంపులు ఎదుర్కొన్నారు. ప్రతి ఊరిలో ఏదైనా జరిగితే ముందుగా చాటింపు చేసేది మా మాదిగ బిడ్డ ,పూర్వం ఊళ్లో పశువులు చనిపోతే తీసేవారులేక దుర్వాసన వస్తుందని వాటిని తీసుకుపోయి వాటి నుండి తిత్తి తీసి ఆపశువు తోలు తొలిగించి అనవసరంగా పోకుండా వాటిచేత డబ్బులు, వాయిద్యాలు వ్యవసాయ పనిముట్లు అలా మానవ జీవనానికి అవసరమయ్యేవి తయారు చేసేది. అలా ఆనాటి నుంచి నేటికీ తోలు డప్పులు వాడుతున్నారు. ఏ ఇంట్లో పెళ్లయిన చావైనా మొదట ప్రజలకు అందరికీ తెలియపరిచేది నా మాదిగ బిడ్డ డప్పు చప్పుడుతోనే అని అన్నారు. కాబట్టి మందకృష్ణ మాదిగ అన్న గత 30 సంవత్సరాల నుంచి మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఉద్యమాన్ని తన భుజస్కందాలపై వేసుకొని నేటికీ పోరాడుతూనే ఉన్నాడు ఆయన ఒక వ్యక్తి కాదు ఒక శక్తి దేశంలోనే గర్వించదగ్గ విధంగా ఒక జాతి కోసం జాతి విముక్తి కోసం జాతి నష్టపోతున్నటువంటి రిజర్వేషన్ల కోసం నిరంతరం పోరాటం చేస్తూన్న మహానుభావుడు మందకృష్ణ మాదిగ గారు. కావున వారికి మిగతా అన్ని కులాలు సహకరిస్తున్నాయి కేవలం ఎస్సీ లోనే ఉన్నటువంటి మాలలు మాత్రమే సహకరించడం లేదు. ఎస్సీ మాదిగలను 58 ఉప కులాలు ఉన్నాయి.



కాబట్టి ఎస్సీ వర్గీకరణ జరిగితే కచ్చితంగా మనకు కాకపోయినా మన పిల్లలకైనా న్యాయం జరుగుతుందని నేను భావిస్తున్నాను అని అన్నారు. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నీ రప్పించిన ఘనత మన మందకృష్ణ మాదిగ అన్న గారిది అదేవిధంగా సుప్రీంకోర్టు కూడా ఎస్సీ వర్గీకరణ చేసుకోవడానికి అవకాశం కల్పించింది. దానికి కేంద్ర ప్రభుత్వం మద్దతు కూడా పలికింది. ఇక రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో మాదిగలు కొన్ని సంవత్సరాలుగా రిజర్వేషన్లలో నష్టపోతున్నారని వారు అన్నారు. ఇలా అన్ని విధాలుగా మనకు మద్దతు లభించింది కానీ ఎస్సీ వర్గీకరణ ఇంకా అమలు కాక తీవ్ర మనస్థాపానికి గురి చేస్తున్నారు అందుకు నిరసనగా శుక్రవారం టేక్మాల్ మండలంలో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా ఫిబ్రవరి ఏడో తారీఖున హైదరాబాదులో మందకృష్ణ మాదిగ చేపట్టబోయే అతి పెద్ద కార్యక్రమం లక్ష డప్పులు వేల గొంతులు అనే కార్యక్రమానికి మనం తప్పకుండా హాజరు కావాలని రిజర్వేషన్ల వర్గీకరణ అయ్యేంతవరకు మందకృష్ణ మాదిగ కు అండగా నిలవాలని రిజర్వేషన్ల వర్గీకరణ కు అడ్డుగా ఉన్న వాళ్ళ భరతం పట్టాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రం రావడానికి రాష్ట్ర ప్రజలందరూ పోరాడారు కానీ ఆ ఉద్యమానికి పాటల రూపంలో నా జాతి బిడ్డలు కవులుగా కళాకారులుగా కీలక పాత్ర పోషించారు. ఇది ప్రతి ఒక్క మాదిగ బిడ్డ బరువుగా కాకుండా ఒక బాధ్యతగా ఒక హక్కుగా ముందుకు నడవాలని ఎటువంటి సమస్యనైనా అధిగమించుకుంటూ వెళ్లాలని ఎస్సీ వర్గీకరణ అయ్యేంతవరకు మన పోరాటం ఆపకూడదని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో గోష్కే ఎల్లయ్య,చింత రవి,సర్వాణి లక్ష్మన్,శివ కుమార్,ఎర్రోళ్ల రమేష్,రొడ్డ సాయిలు,కునదొడ్డి శ్రీనివాస్, కొటంగారి శంకరయ్య, కొండ బాగ్యరాజ్,బోరంచ సాయిలు,జంగిడిగల్ల భూమయ్య,ఎర్రోళ్ల శేషు ,మాసన్నగారి నాగరాజ్, ఎంఎన్ మల్లేశం,బి.శంకరయ్య, ఇస్తారి కిరణ్, గంగమొల్ల శంకరయ్య,సర్వాణి చిన్న మల్లేశం, కొటంగారి పాపయ్య, కె.బాల్ రాజు,ఆర్ .సంజీవులు, తదితరులు పాల్గొన్నారు.

## గద్దర్ జయంతి ఘనంగా ఆయా ప్రజా సంఘాల ఆధ్వర్యంలో



**గద్వాల (ప్రజా జ్యోతి) జనవరి 31:**

గద్వాల జిల్లా కేంద్రంలో పాత బస్టాండ్ లో అఖిలపక్ష సంఘాల ఆధ్వర్యంలో గద్దర్ జయంతి సందర్భంగా నివాళులు కాళ్లకు గజ్జె కట్టి తన ఆటపాటలతో పేద ప్రజల గొంతుకై నిలిచిన ప్రజా యుద్ధనౌక గద్దర్ జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి ఘన నివాళులు. సమాజంలో దోపిడీ, పీడనకు వ్యతిరేకంగా ప్రశ్నిస్తూ జీవితాంతం పేదవర్గాల పక్షాన గొంతెత్తిన గద్దర్ అణచివేతలను ఎదిరించి అడవిలోకి వెళ్లినా తిరిగి వచ్చి ప్రజా సమీకరణతో పోరాటం చేసిన అది ధీనజనుల పక్షమే నిలబడి.తెలంగాణ కోసం పాదయాత్ర నిర్వహించి తన ఆటపాటలతో ప్రజల్లో చైతన్యపరిచి తెలంగాణ ఆకాంక్షను రగిలించిన గొప్ప వ్యక్తి గద్దర్.ఆయన పోరాటంలో ఐసుమంతైనా వ్యక్తిగత ప్రయోజనం లేదు. కడవరకు పేదల కోసమై నిలబడిన గద్దర్ జయంతి సందర్భంగా ఆ మహానీయుడు త్యాగాన్ని,పోరాట స్ఫూర్తిని గుర్తు చేసుకుంట్టువివిధ ప్రజా సంఘాల నాయకులు నీవాళ్ళులు అర్పించారు. తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కో కన్వీనర్ శంకర ప్రభాకర్.సిపిఎం నరసింహ. సిపిఐ ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు. చైతన్య మహిళా సంఘం జిల్లా అధ్యక్షులు జయమ్మ. బిఆర్ఎస్ నాయకులు నాగర్ దొడ్డి వెంకట రాములు. యం మధుసూదన్ బాబు అడ్వకేట్. బహుజన రాజ్యసమితి జిల్లా అధ్యక్షులు వాల్మీకి. బిఆర్ఎస్ విద్యార్థి నాయకులు కురువ పల్లయ్య. మైనార్టీస్ నాయకులు హాతికుర్ రైమన్, తెలంగాణ ప్రజా ఫ్రంట్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు నాగరాజ్, ఎమ్మార్పీఎస్ నాయకులు ఆంజనేయులు, పిడిఎస్యు హలీం భాషా, ఐ ఎఫ్ టి యు కార్తీక్, ఏఐఎస్ఎఫ్ విద్యార్థి నాయకులు ప్రవీణ్ కుమార్, హనుమంతు, భీమన్న, టవర్ మక్బుల్, సీనియర్ సిటిజన్ ఫారం ప్రధాన కార్యదర్శి రామన్ గౌడ్,శివ,రంగన్న ఎల్కూర్,స్వామి, నాగిరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్ను కలిసిన చైర్మన్



నాగర్ కర్నూల్ 31 ప్రజా (జ్యోతి ప్రతినిధి)

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మున్సిపల్ కమిషనర్ గా శుక్రవారం బాధితులు చేపట్టిన యాదయ్య కి అచ్చంపేట మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అచ్చంపేట అభివృద్ధి పలు సమస్యలపై చర్చించినట్లు మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు

## తాండూరులో చాప కింద నీరులా మైక్రో ఫైనాన్స్ సంస్థలు

-ప్రజలను ఆర్థిక ఇబ్బందుల్లోకి నెట్టేస్తున్న సంస్థలను మోసివేయాలి

-వేధింపులకు గురిచేస్తున్న మైక్రోసంస్థలను కట్టడి చేయాలి

-సిపిఎం జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్



తాండూర్ జనవరి 31 ప్రజా జ్యోతి:

తాండూర్ నియోజకవర్గ వ్యాప్తంగా మరోసారి మైక్రో ఫైనాన్స్ సంస్థలు విరుచుకుపడుతున్నాయి. గ్రామీణ ప్రాంతాలలో చాప కింద నీరుల చేరి అప్పులు ఇస్తామంటూ చూపి ప్రజలను ఆర్థిక ఇబ్బందులకి నెట్టుకు వెళ్తున్నారని చెప్పారు. తాండూర్ పట్టణంలోని చోళ మండలం సంస్థ అదేవిదంగా ఇతర అనేక ప్రైవేటు మైక్రో ఫైనాన్స్ సంస్థలు నిరుపేద లైన వారిని ఆసరా చేసుకొని అప్పును సులువుగా ఇస్తామంటూ బలవంతముగా ఎగ్జిక్యూటివ్ లా ద్వారా ఇప్పిస్తున్నారని చెప్పారు. ఇదిలా ఉంటే అప్పు పొందిన కొందరు వ్యక్తులు అనారోగ్యంగా ఉన్న కూడా వారిని మాటలతో హింసించి ఈఎంఐ కిస్తులను దౌర్జన్యంగా వసూలు చేస్తున్నారని చెప్పారు . అలాగే నిరుపేదలను, అప్పుల ఊబిలోకి లాగుతున్నారని చెప్పారు. అలాగే చెల్లించాల్సిన కిస్తులను ఒక నెల సరి వాయిదా తప్పినా కూడ ఇంటికి వెళ్లి క్రూరంగా మహిళాలు అని కూడ చూడకుండా కుటుంబ సభ్యులను హింసిస్తున్నారని చెప్పారు .అలాగే ఎంతోమంది మనో వేదనకు గురై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని గుర్తు చేశారు. ఇంతటి దారుణానికి వడికట్టిన మైక్రో ఫైనాన్స్ సంస్థలను ఉన్నతాధికారులు స్పందించి తక్షణం చర్యలు తీసుకోవాలని కోరారు.

## భారతదేశంలో అతిపెద్ద పెట్ ఎక్స్‌పోబీ 17వ ఎడిషన్ కిడ్స్ ఫెయిర్ తొలి ఎడిషన్ కిడ్స్ బిజినెస్

- కార్నివాల్ ఈ మూడు ప్రదర్శనలు హైటెక్స్‌లో ప్రారంభమయ్యాయి

శేరిలింగంపల్లి, జనవరి 31 (ప్రజాజ్యోతి):

భారతదేశంలో అతిపెద్ద పెట్(పెంపుడు జంతువుల ఎక్స్‌పో ప్రదర్శన యొక్క 7వ ఎడిషన్‌బీ 17వ ఎడిషన్ కిడ్స్ ఫెయిర్,తొలి ఎడిషన్ కిడ్స్ బిజినెస్ కార్నివాల్ శుక్రవారం మూడు ప్రదర్శనలు హైటెక్స్‌లో ప్రారంభమ య్యాయి. శుక్రవారం నుండి ప్రారంభమయ్యే ఈ ఎక్స్‌పో ఆదివారం వరకు వచ్చే మూడు రోజుల పాటు ఉదయం 10 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు జరుగుతుంది . రాబోయే మూడు రోజుల్లో జరిగే మూడు ప్రదర్శనలను 25000 మందికి పైగా సందర్శిస్తారని భావిస్తున్నారు.12 రాష్ట్రాలు మరియు ఐదు దేశాల నుండి ప్రదర్శన కారులు తమ ఉత్పత్తులు,సేవలను ప్రదర్శిస్తున్నారు. పెటెక్స్ కు హాజరు కావడానికి 2500 మంది వ్యాపార సందర్శకులు ముందస్తుగా నమోదు చేసుకున్నారు.కజకిస్తాన్ రిపబ్లిక్ హైదరాబాద్ కాన్సుల్ జనరల్ డాక్టర్ నవాబ్ మీర్ నాసిర్ అలీ ఖాన్ హైటెక్స్ బిజినెస్ హెడ్ టిజి శ్రీకాంత్ గోవా ఏంజెల్ నెట్‌వర్క్ వ్యవస్థాపకురాలు సిఇఒ డాక్టర్ మధురితా గుప్తా,గ్రోయెల్ ఫీడ్స్ రామకృష్ణ, ఇతరుల సమక్షంలో ఈ మూడు ప్రదర్శనలను అధికారికంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా డాక్టర్ నవాబ్ మీర్ నాసిర్ అలీ ఖాన్ మాట్లాడుతూ పెంపుడు జంతువులు మంచి స్నేహితులు.అవి ఒత్తిడిని తగ్గించేవి.పెంపుడు జంతువులు ఉన్నచోట మానసిక ప్రశాంతత ఉంటుంది. కోవిడ్ తర్వాత పెంపుడు జంతువులను దత్తత తీసుకోవడం చాలా పెరిగింది. ప్రపంచంలో గుర్రాన్ని మొదట కజకిస్తాన్‌లో పెంపకం చేశారు.పిల్లలు మన



భవిష్యత్తు. పాఠ్యేతర కార్యకలాపాలతో పాటుగా నైపుణ్యాభివృద్ధి కూడా చాలా పిల్లలకు ముఖ్యమైనవి అని అన్నారు.హైటెక్స్ బిజినెస్ హెడ్ టిజి శ్రీకాంత్ తన ప్రారంభ వ్యాఖ్యలు చేస్తూ, భారతదేశంలోని ప్రధాన పెంపుడు జంతువుల వాణిజ్య ప్రదర్శన పెటెక్స్, కిడ్స్ ఫెయిర్,కిడ్స్ బిజినెస్ కార్నివాల్ మూడు రోజుల పాటు నడుస్తుందని అన్నారు. కార్నివెల్ మద్దతుతో, పెటెక్స్‌లో 60 మందికి పైగా ఎగ్జిబిటర్లు ఉంటారు. టర్కీ, చెక్ రిపబ్లిక్,జపాన్, సింగపూర్,జర్మనీ వంటి వివిధ దేశాల నుండి కొంతమంది ప్రదర్శనకారులు ఉన్నారు.ఇది పెంపుడు జంతువుల తల్లిదండ్రులు, పెంపుడు జంతువుల ప్రేమికులు మరియు ఔత్సాహికులను ఒకచోట చేర్చుతుంది.సందర్శకులు 70 కి పైగా రకాల అలంకార చేపలు, గుర్రాల జంప్ షో, పక్షులు, అంతర్జాతీయ క్యాట్ ఛాంపియన్‌షిప్, కుక్కల(శునకాల) ఫ్యాషన్ షో ,9 స్కూల్ ద్వారా శిక్షణ పొందిన పెంపుడు కుక్కలతో చురుకుదనం విధేయత ప్రదర్శనలు స్కూపీ స్క్రబ్ ద్వారా కుక్కల కోసం ఉచిత బేసిక్ గ్రూమింగ్‌ను ప్రదర్శనలో ఆశించవచ్చని శ్రీకాంత్ తెలిపారు.

## గద్వాల జిల్లాను ఎగుమతి హబ్ గా మార్చేందుకు స్థానిక ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలి:జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్





గద్వాల జనవరి 31(ప్రజాశక్తి ప్రతినిధి):

జిల్లాలోని గద్వాల్ చీరలు,వ్యవసాయ మరియు ఇతర ఉత్పత్తుల ఎగుమతిని పెంచేందుకు అన్ని అవసరమైన వసతులు కల్పిస్తామని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ తెలిపారు.శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా ఎగుమతులు,ప్రోత్సాహక కమిటీ సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా నుంచి ఎగుమతి ప్రోత్సాహాన్ని పెంపొందించడంతో పాటు జిల్లాను ఎగుమతి హబ్‌గా మార్చేందుకు స్థానిక ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేందుకు జిల్లా స్థాయి ఎగుమతి ప్రోత్సాహక కమిటీ సమావేశం యొక్క ముఖ్య ఉద్దేశమన్నారు.జిల్లా నుంచి ఎగుమతి అయ్యే ఉత్పత్తుల వివరాలను సంబంధిత అసోసియేషన్ల సహాయంతో సేకరించి, విశ్లేషించి, నివేదిక రూపంలో సమర్పించాలని అధికారులను ఆదేశించారు.గద్వాల్ చీరలు, పత్తి, వేరుశనగ, మామిడి, బియ్యం వంటి ఉత్పత్తులు పెద్ద ఎత్తున అవుతున్నాయని, వాటిని ఎగుమతికి అవకాశాలు పెంచాలని సూచించారు. ఎగుమతుల గురించి అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. అసోసియేషన్ ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని, వాటిని పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. హ్యాండ్లూమ్ తప్పనిసరిగా ఎగుమతి మరియు దిగుమతి కోడ్ (ఐ ఈ సి) నమోదు చేసుకోవాలని,దేశంలో నిర్వహించే ప్రదర్శనల్లో పాల్గొని గద్వాల్ చీరలను ప్రాచుర్యంలోకి తేవాలని సూచించారు.జిల్లాలో ఒక సాధారణ సౌకర్య కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని, ఇందుకు సంబంధించిన భూ సమస్యలను పరిష్కరించాలని అన్నారు.బియ్యం మిల్లర్లు ఎదుర్కొంటున్న సమస్యలను కూడా గుర్తించి వాటికి పరిష్కారం కనుగొనాలని అధికారులను ఆదేశించారు. ఇవన్నీ సమన్వయం చేసేందుకు పరిశ్రమల జనరల్ మేనేజర్‌ను నోడల్ అధికారిగా ఉండి, నిరంతరం అప్‌డేట్స్ ఇవ్వాలని,అవసరమైన అవ గాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఉత్పత్తి పెంచడమే కాక, మార్కెటింగ్‌ను స్థానికంగా, అంతర్జాతీయ స్థాయిలో విస్తరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. టీఎస్-ఐ పాస్ కింద పరిశ్రమల స్థాపనకు వచ్చిన దరఖాస్తుల న్నింటినీ నిశితంగా పరిశీలించి సకాలంలో ఆమోదించాలని అన్నారు.టి-ప్రైడ్ కింద మహిళా లబ్ధిదారులు 45% సబ్సిడీకి అర్హులు కాగా,పురుష లబ్ధిదారులు 35% సబ్సిడీని అందుకుం టారు.ఎస్టీ,ఎస్సీ కేటగిరీ అభ్యర్థులకు 25 యూనిట్ల సబ్సిడీ మంజూరికి ఆమోదించారు. ఈ సమావేశంలో ఈ కామర్స్ డిప్యూటీ డైరెక్టర్ సుధీన్ పాల్,పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ రామలింగేశ్వర్, ఏప్.ఐ.ఈ.ఓకులకర్ణి, జాయింట్ డైరెక్టర్ సుజాత, సీపీఓ లక్ష్మణ్, ఎల్డియం అయ్యప్ప రెడ్డి, అగ్నిమాపక అధికారి అశోక్, చేనేత జౌళి సహాయ సంచాలకులు గోవిందయ్య, వ్యవసాయ శాఖ అధికారి సక్రియా నాయక్, జిల్లా ట్రెజరీ అధికారి విజయ్ కుమార్, ఉద్యానవన శాఖ అధికారి అక్బర్ భాష, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కృష్ణ రెడ్డి,కాలుష్యనియంత్రణ మండలి ఇఇ సురేష్ బాబు,గ్రౌండ్ వాటర్ మోహన్,ఐ.పి.ఓ జి భాస్కర్ రెడ్డి హ్యాండ్లూమ్,రైస్ మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షులు,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ తో ఆడపడుచు ఇంటిలో ఆనందం



-చెక్కులను పంపిణీ చేసిన తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



**తాండూర్ జనవరి 31 ప్రజా జ్యోతి :**

కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ పథకంతో ఆడపడుచుల ఇంటిలో ఆనందం వెల్లి విరిస్తుందని తాండూర్ ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం రోజు తాండూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద పలువురు లబ్ధిదారులకు ప్రభుత్వం ద్వారా మంజూరైన కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను పంపిణీ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాండూరు మండలానికి చెందిన 88 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ ద్వారా రూ. 88 లక్షల, 10వేల ,208 విలువ గల చెక్కులు రావడం జరిగింది అన్నారు. దీంతో ఆ ఇంటిలోని ఆడపడుచు వివాహానికి ఆర్థిక భారం కాకూడదని ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అర్హులైన అందరికీ కూడా కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ సహాయం అందించేందుకు చర్యలు తీసుకున్నారన్నారు. ఇంతటి మహత్తరమైన కార్యక్రమం ఎలాంటి ఆటంకాలకు తావు లేకుండా మధ్యవర్తులకు చోటు లేకుండా స్వయంగా అధికార యంత్రం ద్వారా మంజూరు కావడం జరుగుతుంది అన్నారు. ఇట్టి కార్యక్రమంలో కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను అందుకున్న ఆడపడుచుల కుటుంబ సభ్యులు, ప్రజా ప్రతినిధులు ఉన్నారు.

# ఘనంగా ప్రజా యుద్ధనౌక గద్దర్ జయంతి వేడుకలు

**- గద్దర్ ను విమర్శించిన బండి సంజయ్ ని వెంటనే కేంద్ర మంత్రి పదవి నుంచి తొలగించాలి**



**రాయపోల్ జనవరి 31 ప్రజా జ్యోతి**

గజ్వేల్ పట్టణంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రజాయుద్ధనౌక గద్దర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మల్లయోధుల ఐక్య కార్యాచరణ కమిటీ (మాల) నాయకులు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రపంచానికి పరిచయమున్న మహా గాయకుడు గద్దర్ అన్న తుపాకీ తూటాలే గద్దర్ అన్న వెన్నెముక భాగంలో దాక్కున్న తూటాను సైతం లెక్కచేయకుండా ప్రజల కోసం పనిచేసిన మహా నాయకుడు గద్దర్ అన్న గురించి మాట్లాడే స్థాయి నీదా బిజెపి కేంద్ర సహాయక మంత్రి బండి సంజయ్ మీ నాయకుడు దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారిని అడుగు నువ్వు చాయి అందించినయల్ గద్దర్ స్థాయి గురించి కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ నీకు అర్హత లేదు అని అన్నారు. అంటరాని యుద్ధ వీరుడు ఆత్మగౌరవ పోరాటానికి ప్రతీక నిశ్శబ్ద విప్లవం పసిపిల్ల నుండి పండు ముసలి వాళ్ళ వరకు గద్దర్ అన్న పేరు వినగానే గుర్తుకొచ్చేది పోరాటాల స్ఫూర్తి అని కొనియాడారు. కార్మికులకు కర్షకులకు పీడత పేద ప్రజల కోసం గొంతుకై నిలిచినటువంటి విప్లవ వీరుడే పరిచయం లేని ప్రపంచంలో గద్దర్ లెజెండ్ అని వారు అన్నారు ఖబర్దార్ బండి సంజయ్ మతతత్వ మాటలను మూట కట్టుకో అని దేశ ప్రధానమంత్రి కి చిత్తశుద్ధి ఉంటే బండి సంజయ్ కేంద్రమంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేసి మరియు పార్టీ నుంచి సస్పెండ్ చేసి చిత్తశుద్ధి నిరూపించుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో చిప్పల యాదగిరి, తుమ్మ శ్రీనివాస్, బండారు దేవేందర్, భైరం శివకుమార్, కొడకండ్ల నర్సింలు, శ్రీనివాస్ ఆరోగ్యులు శ్రీనివాస్, అరుణ్, హృదయ రంజన్ ,యాదగిరి, మల్లేశం,కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రామ,శివ లిఖిత యజ్ఞంలో పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులు

**- ప్రతి భక్తునిచే లిఖింపజేస్తున్న రామకోటి సంస్థ సేవా అమోఘం**

**- రామకోటి రామరాజును ఘనంగా సన్మానించిన భక్తులు**



**రాయపోల్ జనవరి 31 ప్రజా జ్యోతి**

భగవన్నామమే శాశ్వతమని నమ్మిన గజ్వేల్ లోని శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవా సంస్థ వారు గ్రామ, గ్రామాన తిరిగి వందలాది భక్తులచే రామ, శివ నామాలను లిఖింపజేపిస్తున్నారు. ఈ తరుణంలో శుక్రవారం నాడు గజ్వేల్ లోని కన్యకాపరమేశ్వరి దేవాలయంలో హరిహర లిఖిత మహాయజ్ఞం నిర్వహించారు సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు. రామనామ స్మరణ చేయించి రామ, శివ నామాలను లిఖింపజెయించారు. అక్కడే లిఖించి రామకోటి రామరాజుకు అందజేశారు. అనంతరం రామకోటి రామరాజు మాట్లాడుతూ శాశ్వతమైనది నీడలా వెంట ఉండేది భగన్నామం ఒకటే అన్నారు. త్వరలో శృంగేరి పీఠంకు అందజేస్తామన్నారు. ప్రతి వ్యక్తిని ఆధ్యాత్మికం వైపు తీసుకొస్తున్న రామ కోటి రామ రాజు ను కమిటీ వారు ఘనంగా సన్మానించారు. ఈ కార్య క్రమంలో సిద్ది బిక్షపతి, ఎర్రం శ్రీనివాస్, దూబకుంట మెట్రాములు, నంగునూరి సత్యనారాయణ, జగ్గయ్యగారి శేఖర్, మర్యాల భద్రప్ప, శ్రీనివాస్, లచ్చులు,వెంకటేశం,ప్రశాంత్, శంకర్ పంతులు తదితరులు పాల్గొన్నారు.

# నవాంద్గి ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు శేఖర్, ఉపాధ్యక్షుడు గణేష్



**బషీరాబాద్ జనవరి 31 ప్రజా జ్యోతి**

బషీరాబాద్ మండలం నవాంద్గి గ్రామంలో గురువారం రోజు ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కృష్ణ, అంజిలప్ప, బాలకృష్ణ, భీమప్ప, మాజీ సర్పంచ్ నర్సింలు, ఎమ్మార్పీ ఎస్ మండల అధ్యక్షుడు నర్సింలు ఆధ్వర్యంలో గ్రామ కమిటీ ఎన్నుకోవడం జరిగింది. నవాంద్గి గ్రామ కమిటీ అధ్యక్షుడు శేఖర్ ఉపాధ్యక్షుడు గణేష్, మహేష్ ప్రధాన కార్యదర్శి నరేష్, కార్యదర్శి లక్ష్మణ్, అధికార ప్రతినిధి ఉషనప్ప, ప్రచార కార్యదర్శి బలరాం, కార్యనిర్వాహక సభ్యులు శ్రీకృష్ణ, శామప్ప, మోహన్, రాజు, నరేష్, పవన్, శ్రీకాంత్ లను ఏకగ్రీవ గ్రామపెద్దలసమక్షంలో ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంలో గ్రామ కమిటీ అధ్యక్షులు శేఖర్ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు గ్రామ పెద్దలకు ధన్యవాదాలు, మాపై నమ్మకంతో ఎమ్మార్పీఎస్ గ్రామ సంఘం కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు కాబట్టి మా వంతు శాయ శక్తులుగా సంఘానికి పనిచేస్తామని పేర్కొన్నారు. ఫిబ్రవరి 7న హైదరాబాదులో జరిగే లక్ష డప్పులు వేయ్యి గొంతుకల కార్యక్రమానికి మా గ్రామాల తరపునుంచి భారీగా తరలివెల్లి కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో రవికుమార్, వీరేశం గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు కే.టీ.ఆర్ కు ఘన స్వాగతం పలకాలి

**- చౌడాపూర్ మండల బి.ఆర్.ఎస్ పార్టీ యువ నాయకులు**

**- చౌడాపూర్ మండల యూత్ వింగ్ అధ్యక్షులు మేగ్యనాయక్**



**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) జనవరి 31 :**

కడప జిల్లా చౌడపూర్ మండల్ బి.ఆర్.ఎస్ పార్టీ యువ నాయకుడు మేఘ్య నాయక్ మాట్లాడుతూ. కుల్కచర్ల మండల పరిధిలోని దాస్య నాయక్ తండాలో సేవాలాల్ సేన ఆధ్వర్యంలో శనివారం రోజు భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహా విష్కరణ కార్యక్రమం జరుగును. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వస్తున్న బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు వస్తున్న సందర్భంగా చౌడాపూర్ మండల బిఆర్ఎస్ పార్టీ యూత్ వింగ్ అధ్యక్షులు, యువజన సంఘాల నాయకులు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, చౌడాపూర్ మండల నాయకులు కేటీఆర్‌కు ఘన స్వాగతం పలికి అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో భారీ ఎత్తున పాల్గొని సభను విజయ వంతం చేయాలని సేవాలాల్ సేన నాయకులు మరియు చౌడాపూర్ మండల బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు మేగ్య నాయక్ కోరడం జరిగింది.

## ఘనంగా ఎంఈఓ సుధాకర్ రెడ్డి పదవి విరమణ

**- గజమాలతో ఘనంగా సన్మానించిన బషీరాబాద్ పి ఆర్ టి యు మండల శాఖ**

**బషీరాబాద్ జనవరి 31 ప్రజా జ్యోతి**



బషీరాబాద్ మండల్ విద్యాధికారి సుధాకర్ రెడ్డి పదవి విరమణ శుక్రవారం రోజు తాండూర్ ఎస్విఆర్ గార్డెన్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంలో బషీరాబాద్ మండల్ పిఆర్టియు సంఘం శాఖ మరియు అధ్యక్షుడు నరసింహారెడ్డి ఆధ్వర్యంలో శాలువా గజమాల మెమెంటుతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంలో పి ఆర్ టి యు మండల అధ్యక్షుడు నరసింహారెడ్డి మాట్లాడుతూ విధి నిర్వహణలో బషీరాబాద్ , యలాల్ మండలంలో ఎంఈఓగా విధులు నిర్వహించి మంచి పేరు ప్రతిష్టలు సంపాదించుకోవడం జరిగింది, ప్రభుత్వ ఉద్యోగం ఎవరైతే చేస్తారో వారికి తప్పకుండా పదవి విరమణ ఉంటుందని అన్నారు. ముందు ముందు కూడా వారు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటు న్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు వెంకటరెడ్డి, రవికాంత్, శ్రీధర్ రెడ్డి, భీమప్ప, వివిధ మండలాల నుంచి వచ్చిన ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## దర్గాకు దారి కోసం తాసిల్దార్ కు వినతి పత్రం

**కొడంగల్ జనవరి 31 ప్రజా జ్యోతి న్యూస్ :**



కొడంగల్ పట్టణ శివారులోని కోస్గి రోడ్డు లో గల షేక్ సాహెబ్ దర్గా కు దారి లేక పోవడంతో ఇబ్బందులు తప్పడం లేదని మైనారిటీ నాయకులు ఎస్ఎం. గౌసన్ ఆధ్వర్యంలో తహసీల్దార్ విజయ్ కుమార్ కు వినతి పత్రం అందించారు. సర్వే నెం.888,కొనుగోలు చేసి దర్గా కు వెళ్లే దారిని బంద్ చేశారని తెలిపారు. సర్వే చేసి దర్గా కు వెళ్లేందుకు దారి కోసం చర్యలు తీసుకోవాలని కోరారు. ఇందుకు రెండు రోజుల్లో అట్టి సర్వే నెం.లలో సర్వే చేయిస్తామని తహసీల్దార్ తెలిపినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ కరీం, డాక్టర్ హాదీ, సయ్యద్ ఖైరత్ లీ ఖాద్రి, ఎండీ ఖాసీం, ఎస్ ఎస్ కె సలీం భాయ్ , షబ్బీర్ అలీ, అహ్మద్ ఖాన్, సయ్యద్ ఇసక్ పాషా, జాహేద్ హుసేన్, వాహేద్ రజ, అబ్దుల్ సత్తార్, అబ్దుల్ ఖాదర్, నిసారుల్లా ఖాన్, సయ్యద్ అబ్దుల్ రహేమాన్ తదితరులు పాల్గొన్నారు.

## దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ టోర్నమెంట్ కు మెరీడియన్ విద్యార్థి ఎంపిక

**సిద్దిపేట ప్రజాజ్యోతి :**



పట్టణంలోని మెరీడియన్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న లక్ష్మీ కాంత్ క్రికెట్లో తన ప్రతిభ చాటి దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ టోర్నమెంట్‌కు ఎంపిక అయ్యాడు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుంచి పిల్లలను కేవలం చదువులో మాత్రమే కాకుండా ఆటలలో కూడా రాణించేందుకు విశాలమైన ఆటస్థలాన్ని, క్రికెట్‌తో పాటు బాస్కెట్ బాల్, వాలీబాల్, స్కేటింగ్ లాంటి ఆటస్థలాన్ని పాఠశాలలో ఏర్పాటు చేశామన్నారు. ఈ టోర్నమెంట్ కు ఎంపిక కావడం చాలా సంతోషమని అన్నారు. పాఠశాల డైరెక్టర్లు దేవేందర్ రెడ్డి రాజా వెంకట్ రెడ్డి ప్రిన్సిపల్ రాజేందర్ రెడ్డి, క్రికెట్ కోచ్ ఆనంద్ ఉపాధ్యాయులు లక్ష్మీకాంత్ ను అభినందించారు.

## తెలంగాణ ఉద్యమ కెరటం ప్రజాయుద్ధనౌక గద్దర్ ఘనంగా ప్రజా యుద్ధ నౌక గద్దర్ జయంతి

**- డిబిఎఫ్ రాష్ట్రకార్యదర్శి దాసరి ఏగొండ స్వామి**
**- డిబిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు**

**రాయపోల్ జనవరి 31 ప్రజా జ్యోతి:**



గద్దర్ మూడు అక్షరాల పదమే కాదు భూమి,భుక్తి,విముక్తి పోరాటాలను ముందుండి నడిపిన ధీరత్వంఅసమానతలను రూపుమాపెందుకు తన గొంతుతో ప్రజలను చైతన్యం చేసిన జంగ్ సైరన్ అని గజ్వేల్లో గద్దర్ 77 వ జయంతోత్సం సందర్భంగా డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండస్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు లు కొనియాడారు. ఈ సందర్భంగా ఏగొండ స్వామి, బ్యాగరి వేణు మాట్లాడుతూ తన కలం, గళంతో గద్దర్ తెలంగాణ ఉద్యమానికి ఊపిరులూదారని, సమాజంలో అసమానాతలు,వివక్షలకు వ్యతిరేకంగా ఎలుగెత్తిన ప్రజలగొంతుక అని స్మరించుకున్నారు. తెలంగాణ ఉద్యమంలో యావత్తు జాతిని తన కళలతో ఏకంచేసి ఉద్యమం వైపు నడిపిన దిశాలి గద్దర్,పీడిత కులాల శ్రమను తన పాటలతో అప్పటికప్పుడు అల్లి వారి జీవితాలలో పాటను భాగం చేసిన యోదుడు గద్దరన్నారు. ఉస్మానియాలో ఉద్యామ పాటలను నెర్చుకొని ప్రతిపల్లెను తట్టి ఎల్లలు దాటి ప్రపంచవేదికలపైన పాటైనిలిచిండు గద్దర్.అటువంటి మహానాయకున్ని కులానికో,మతానికో పరిమితం చేయకుండా యావత్తు శ్రమ జీవిల నాయకుడిగా భావించాల్సిన అవసరముందన్నారు. డక్టర్ బాబా సాహెబ్ ను పార్లమెంట్ లో అమిత్ షా అవమానిస్తే,గద్దర్ ను బండి సంజయ్ అవమానించాడు విళ్ళపై వైఖరిని ఎండగటాల్సిన అవసరముందన్నారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ మండల అధ్యక్షులు దార ఊశి చంద్రం,కనకప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాయుద్ధ నౌక గద్దర్ కు ఘన నివాళులు అర్పించిన

**- ఎస్ ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు సామాజిక ప్రజా సేవకురాలు మహమ్మద్ సుల్తానా అమర్**

**రాయపోల్ జనవరి 31 ప్రజా జ్యోతి**



బడుగు బలహీన వర్గాల ఆత్మ బంధువు, పీడిత వర్గాల గొంతుక తన జీవితం మొత్తం ప్రజా చైతన్యం కోసమే త్యాగం చేసిన ఉద్యమ శిఖరం ప్రజా యుద్ధ నౌక గద్దర్ జయంతి సందర్భంగా ఘన నివాళి అర్పించడం జరిగిందని ఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు సామాజిక ప్రజా సేవకురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్ అన్నారు. శుక్రవారం గద్దర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా యుద్ధ నౌక గద్దర్ మెదక్ జిల్లా తూప్రాన్ ప్రాంతంలో జన్మించి విద్యార్థి దశ నుండే ప్రశ్నించడం, ఉద్యమ స్ఫూర్తిని ఒంటపట్టుకుని పోరాటం నేర్చుకున్నాడు. బడుగు బలహీన వర్గాలు, పీడిత ప్రజల విముక్తి కోసం రాడికల్ విద్యార్థి ఉద్యమం నుండి, సమైక్య రాష్ట్రంలో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాటం వరకు ఉద్యమం చేస్తూ తన ఆటపాటలతో ప్రజలను చైతన్యం చేశారన్నారు. ప్రజల కోసం పోరాడితే తుపాకీ కాల్పులు జరిపి హత్య చేయాలని చూసినప్పటికీ వెనుకడుగు వేయకుండా రాజ్యం అణచివేత అన్యాయం దోపిడీపై తన పోరాటాన్ని కొనసాగించాడు. పోరాటం ద్వారానే తెలంగాణ సాధ్యమని చెప్పిన యోధుడని అన్నారు. గద్దర్ మరణ వార్తను సమాజం జీర్ణించుకోలేక పోతోందన్నారు. తన శరీరంలో బుల్లెట్ ఉన్నప్పటికీ చావుకు భయపడేది లేదని నా పాట నా గొంతు ఎప్పుడు ప్రజల పక్షాన నిలబడి సాంస్కృతిక విప్లవాన్ని కొనసాగిస్తానని నిరూపించిన ప్రజా ఉద్యమకారుడు అన్నారు. తన జీవితం మొత్తం విప్లవోద్యమం, బుద్ధుడు అంబేద్కర్ చూపిన బాటలో నడుస్తూ రాజ్యాంగం ద్వారా భారత దేశంలో ప్రజలందరికీ హక్కులు కల్పించబడ్డాయని, సమసమాజ స్థాపన కోసం ప్రజలందరూ చైతన్యం కావాల్సిన అవసరం ఉందన్నారు. తన జీవితమే ఉద్యమాలు పోరాటాలు చివరి శ్వాస వరకు కూడా ప్రజల కోసం ప్రజల చైతన్యం కోసమే పరితపిస్తూ పాటే ప్రాణంగా జీవించిన మహోన్నత వ్యక్తి గద్దర్ అని అన్నారు.

## ప్రజా యుద్ధనౌక గద్దర్ ఒక ఉద్యమ శిఖరం

**- జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ కేదం లింగమూర్తి**

**హుస్నాబాద్, జనవరి 31 (ప్రజా జ్యోతి):**



ప్రజా యుద్ధనౌక గద్దర్ ఒక ఉద్యమ శిఖరం అని జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ కేదం లింగమూర్తి అన్నారు. శుక్రవారం పట్టణంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో ప్రజా యుద్ధనౌక గద్దర్ 77వ జయంతి సందర్భంగా జేఏసీ కన్వీనర్ కవ్వ లక్ష్మారెడ్డి అధ్యక్షతన ఆయన చిత్రపటానికి పూలమాల వేసి తదనంతరం విశ్రాంత ఉద్యోగుల భవనంలో జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించగా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అణగారిన వర్గాల కోసం నిరంతరం ప్రజలను చైతన్య పరుస్తూ ప్రశ్నించే తత్వాన్ని నేర్పి, బూర్జువా భూస్వామ్య పెట్టుబడి దారి వర్గాలపై పోరాటానికి ప్రజలను చైతన్యం చేసిన ఉద్యమకారుడు అని అన్నారు. కుటుంబాన్ని వదిలి ఉద్యోగాన్ని వదిలి సమాజం కోసం సమాజంలోని బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం తపన పడిన ఉద్యమకారుడు అని అన్నారు. అణచివేతపై, వివక్షపై, అన్యాయాలపై తన గలాన్ని పాట రూపంలో ప్రజలకు చేరవేసిన ప్రజా గాయకుడు గద్దర్ అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బంక చందు, జేఏసీ కోఆర్డినేటర్లు మేకల వీరన్న యాదవ్, దేగల సారయ్య, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి మార్క అనిల్ గౌడ్, సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గడిపే మల్లేష్, కొమురయ్య గౌడ్, పచ్చిమట్ల శ్రీకాంత్ గౌడ్, గీత పారిశ్రామిక సహకార సంఘం డైరెక్టర్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పెరమండ్ల నర్సాగౌడ్, జేఏసీ నాయకులు గంపల శ్రీనివాస్, ఉప్పుల కుమారస్వామి, వెన్నె రాజు, కండె సుధాకర్, పచ్చిమట్ల రాధ, దండి లక్ష్మి, మెతుకు కొమురయ్య, శ్రీదేవి, రమేష్ నాయక్, తిరుపతి నాయక్, ఐలేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఒక్క అవకాశం ఇవ్వండి నిరుద్యోగుల పక్షాన పోరాడుతా

- నిరుద్యోగులకు నెలకు రు 10వేల జీవనభృతి ఇవ్వాలి
- పట్టభద్రుల ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి దేవునూరి రవీందర్

హుస్నాబాద్, జనవరి 31 (ప్రజా జ్యోతి): నిరుద్యోగులకు నెలకు 10వేల జీవన భృతిని కల్పించాలని పట్టబద్ధుల ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి దేవుని రవీందర్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని న్యాయవాదులతో సమావేశమై మాట్లాడారు. రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనను బలపరిచి మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించాలని కోరారు. ఒక్క అవకాశం ఇస్తే శాసనమండలి లో నిరుద్యోగుల గొంతుక వినిపిస్తూ ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ కు ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తానని అన్నారు. ప్రైవేట్ టీచర్లకు కనీస వేతనాలు అమలు చేయాలని కోరారు. పట్టబద్రులు రాబోయే ఎన్నికల్లో తనను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వాలు పట్టభద్రులను ఓటర్లుగా చూస్తున్నారే తప్ప వారి సంక్షేమం కోసం ఎలాంటి చర్యలు చేపట్టడం లేదని అన్నారు. నిరుద్యోగులకు భద్రత కల్పించి ప్రతి కుటుంబానికి



చేయూతనందించాలని నిరుద్యోగుల పక్షాన ప్రభుత్వాన్ని శాసన మండలి లో కోరుతానని తెలిపారు. అనంతరం న్యాయవాదులతో కలిసి కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయ వాదులు యాల శ్రీనివాసరెడ్డి, కన్నోజు రామకృష్ణ, కొత్తపెల్లి దేవేందర్, సుంకరి అశోక్ కుమార్, జేరిపోతుల కిరణ్ కుమార్, గాలిపల్లి రఘువీర్, కొంకటి శ్రీనివాస్, ఉప్పరపల్లి సంపత్, బానోత్ శ్రీనివాస్ నాయక్, దెబ్బట యాదయ్య, విజ్జగిరి అజయ్, ఇల్లందుల తిరుపతి, సబ్బాని శ్రీదేవి, సంధ్యారాణి, పచ్చునూరి స్వాతి, బత్తుల అరుణ్ తేజ్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# పథకాలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

- కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం తప్ప చేతల ప్రభుత్వం కాదు
- రాయపోల్ మండల బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు వెంకట్ గౌడ్

రాయపోల్ జనవరి31(ప్రజాజ్యోతి) పథకాల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని, మాటల ప్రభుత్వమే తప్ప చేతల ప్రభుత్వం కాదని బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు వెంకట్ గౌడ్ అన్నారు. శుక్రవారం రాయపోల్ లో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలను పూర్తి స్థాయిలో అమలు చేయకుండా ప్రజలను మోస చేశారని తెలిపారు. రైతులకు ఏడాది నుండి రైతు భరోసా డబ్బులను వేయకుండా నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. ప్రస్తుతం నాలుగు పథకాలు అందరికి ఇస్తామని కొందరికే ఇచ్చి చేతులు దులుపుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మండలానికి ఒక గ్రామమే అంటూ మిగతా గ్రామాల ప్రజలకు పథకాలు అందని ద్రాక్షగానే మారాయని తెలిపారు. గ్రామాల్లో భూమిలేని నిరుపేదలకు ఆత్మీయ భరోసా అందించాలని డిమాండ్ చేశారు. స్థానిక ఎన్నికల కోసమే నాలుగు పథకాలను తెరపైకి తీసుకవచ్చారని విమర్శి ంచారు. ఇందిరమ్మ ఇళ్లు అందరికి పేదలకు ఇస్తామని మభ్య పెడుతున్నారే తప్ప ఇచ్చింది లేదన్నారు. సన్నరకం ధాన్యానికి ఐదు వందల బోనస్ ఇస్తామని చెప్పి నేటికి చాలామంది రైతులకు బోనస్ ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కౌలు రైతులకు కూడా రైతు భరోసా అంటూ ప్రగల్భాలు పలికి నేడు కౌలు రైతులను మరిచిపోయారని చెప్పారు. బిఆర్ఎస్ హయాంలో యాసంగిలో వాగు లన్నీ నిండుకుండలా మారాయని, ప్రస్తుతం వాగులన్నీ ఒట్టిపోతు న్నాయని వాపోయారు.



# ఇండోర్ స్టేడియంను ప్రారంభించిన ఎమ్మెల్యే బీఎంఆర్



-క్రీడాకారులకు ఎంతగానో ఉపయోగం
-తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

తాండూర్ జనవరి 31 ప్రజా జ్యోతి : తాండూరు మండలం అంతారం గ్రామ శివారులో శ్యామ్ రావు ముఖర్జీ (రూర్బన్) నిధులు రూ.2 కోట్లతో నూతనంగా నిర్మించిన ఇండోర్ స్టేడియంను స్థానిక నాయకులతో కలిసి తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఇండస్ట్రీఎంలో పలువురు నాయకులు తో కలిసి బ్యాట్మెంటన్ తో ఉల్లాసంగా గడిపారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాండూర్ నియోజకవర్గంలోని క్రీడాకారులకు ఇండోర్ స్టేడియం ఎంతగానో ఉపయోగపడుతుంది అన్నారు. ఇందులో ముఖ్యంగా ఇండోర్ గేమ్స్ టేబుల్ టెన్నిస్, క్యారం బోర్డ్స్, చెస్, వంటి వాటితో పాటుగా రెండు బ్యాట్మెంటల్ కోటులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇంతటి హార్లాదకరమైన వాతా వరణంలో ఇండస్ట్ స్టేడియం అందుబాటులోకి రావడం సంతోషక రమన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలలో కూడా ఉత్తములుగా తీర్చిదిద్దడం కోసం ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి వైస్ చైర్మన్ రవి గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, అధికారులు తెలంగాణ రాష్ట్ర మౌలిక సదుపాయాల శాఖ అధికారి డిఈ రాజు,,ఏఈ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# అనాజిపూర్ గ్రామంలో సొంత నిధులతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన నీల స్వామి

-బిజెపి మండల ప్రధాన కార్యదర్శి నీల స్వామి



రాయపోల్ జనవరి 31 ప్రజా జ్యోతి సీసీ కెమెరాల ద్వారా శాంతిభద్రతల పరిరక్షణ నేరాల నియంత్రణ పకడ్బందీగా చేయవచ్చనే ఉద్దేశంతో అనాజీపూర్ గ్రామ రక్షణ కోసం సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగు తుందని బిజెపి మండల ప్రధాన కార్యదర్శి నీల స్వామి అన్నారు.శుక్రవారం రాయపోల్ మండలం అనాజీ పూర్ గ్రామంలో సొంత నిధులతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ప్రధాన కూడళ్లలో సొంత నిధులతో 4 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సీసీ కెమెరాల వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని సిసి కెమెరాలు ఉన్న గ్రామాలలో ఎలాంటి కేసులు నమోదు కావడం లేదని, ఏ చిన్న సంఘటన జరిగినా సీసీ కెమెరాల ద్వారా వెంటనే తెలుసుకోవచ్చని సీసీ కెమెరాలు మరింత భద్రత, సెన్సాఫ్ సెక్యూరిటీ కల్పిస్తాయని తెలిపినారు. రాత్రింబవళ్లు 24 గంటలు ప్రజలకు రక్షణగా నిలుస్తాయని తెలిపినారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు రాచకొండ వెంకటేష్,అమ్మని కిష్టయ్య జోడు కరుణాకర్, గాంధ్ల కనకయ్య, అమ్మని మల్లేశం, కోనేరు కనకయ్య, నీల స్వామి, నీల ప్రవీణ్, నీల ప్రభాకర్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# అధైర్యపడకండి అండగా ఉంటాం



సిద్దిపేట ( ప్రజా జ్యోతి ) సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి గ్రామంలో ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్ కలిగి రేకుల ఇల్లు దగ్ధం అవడంతో కుటుంబం రోడ్డున పడ్డారని వారికి అండగా కాంగ్రెస్ పార్టీ నిలబడుతుందని సిద్దిపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు. అత్తు ఇమామ్ అన్నారు. సిద్దిపేట అర్బన్ మండలంలో బాకీ బిక్షపతి లక్ష్మీ శ్రీనివాస్ లకు చెందిన చిన్నపాటి రేకుల ఇల్లు షార్ట్ సర్క్యూట్ వల్ల పూర్తిగా దగ్ధమైందని అన్నారు. ఈ విషయం తన దృష్టికి రావడంతో బాధితుల వద్దకు వెళ్లి పరామర్శించి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు. ప్రభుత్వపరంగా ఆదుకునేందుకు సిద్దిపేట అర్బన్ మండల తహసిల్దార్ దృష్టికి తీసుకెళ్లినట్లు త్వరలోనే ప్రభుత్వ పరంగా రావాల్సిన సహాయాన్ని త్వరగా వచ్చేలా కృషి చేస్తానని అన్నారు. రెక్కాడితే గాని డొక్కాడని అతిపెద్ద కుటుంబం బాకీ బిక్షపతి లక్ష్మీలది అని ఆ కుటుంబానికి దాతలు ముందుకు వచ్చి మరింత ఆర్థిక సహాయం అందించేందుకు చొరవ చూపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నంగునూరు మండల.అధ్యక్షులు తప్పెట శంకర్ సిద్దిపేట యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గయాజుద్దీన్ నజ్జు ఫయాజుద్దీన్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## మాటలే తప్ప చేతలు లేవు

**– బిఆర్ఎస్ యూత్ నేత పరశురామ్**



**జగదేవపూర్: జనవరి 31(ప్రజాజ్యోతి)**

పథకాల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని, మాటల ప్రభుత్వమే తప్ప చేతల ప్రభుత్వం కాదని బిఆర్ఎస్ యూత్ నాయకుడు పరశురామ్ అన్నారు. శుక్రవారం జగదేవపూర్ లో ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలను పూర్తి స్థాయిలో అమలు చేయకుండా ప్రజలను మోసచేశారని తెలిపారు. రైతులకు ఏడాది నుండి రైతు భరోసా డబ్బులను వేయకుండా నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. ప్రస్తుతం నాలుగు పథకాలు అందరికి ఇస్తామని కొందరికే ఇచ్చి చేతులు దులుపుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మండలానికి ఒక గ్రామమే అంటూ మిగతా గ్రామాల ప్రజలకు పథకాలు అందని ద్రాక్షగానే మారాయని తెలిపారు. గ్రామాల్లో భూమిలేని నిరుపేదలకు ఆత్మీయ భరోసా అందించాలని డిమాండ్ చేశారు. స్థానిక ఎన్నికల కోసమే నాలుగు పథకాలను తెరపైకి తీసుకవచ్చారని విమర్శించారు. ఇందిరమ్మ ఇళ్లు అందరికి పేదలకు ఇస్తామని మధ్య పెడుతున్నారే తప్ప ఇచ్చింది లేదన్నారు. సన్నరకం ధాన్యానికి ఐదు వందల బోనస్ ఇస్తామని చెప్పి నేటికి చాలామంది రైతులకు బోనస్ ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కౌలు రైతులకు కూడా రైతు భరోసా అంటూ ప్రగల్భాలు పలికి నేడు కౌలు రైతులను మరిచి పోయారని చెప్పారు. బిఆర్ఎస్ హయాంలో యాసంగిలో వాగులన్నీ నిండు కుండలా మారాయని, ప్రస్తుతం వాగులన్నీ ఒట్టిపోతున్నాయని వాపోయారు.

## వినతి పత్రం అందజేత



**చేర్యాల ప్రజాజ్యోతి :**

చేర్యాల మండలంలోని అర్జున్ పట్ల, కమలాయ పల్లి గ్రామాలను చేర్యాల మండల ప్రజా పరిషత్ లో విలీనం చేయాలని కొడుతూ శుక్రవారం జిల్లా కేంద్రంలోని జడ్పీ సీఈఓ రమేష్ కు వినతిపత్రం అందజేశారు కమలాయ పల్లి అర్జున్ పట్ల గ్రామస్తులు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల క్రితం మద్దూరు మండలం లో ఉన్న అర్జున్ పట్ల, కమలాయపల్లి గ్రామాలు చేర్యాల మండలంలో విలీనం అయ్యాయని అన్నారు. కానీ ఇప్పటివరకు మండల ప్రజా పరిషత్ విలీనం కాలేదన్నారు. ప్రభుత్వం రెండు గ్రామాలను చేర్యాల మండల ప్రజా పరిషత్ లో విలీనం చేసి కమలాయపల్లి అర్జున్ పట్ల ఎంపిటీసీ స్థానాన్ని కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో అర్జున పట్ల మాజీ సర్పంచ్ మధుసూదన్ రెడ్డి మార్కెట్ డైరెక్టర్ కుమార్ మార్కెట్ డైరెక్టర్ శ్రీనివాస్ కమలాయపల్లి మాజీ సర్పంచ్ ఒరుగంటి అంజయ్య కొలుపుల మల్లేష్ కొమురవెల్లి మాజీ డైరెక్టర్ శంకరాచారి బాబు నర్సింలు గౌడ్ కృష్ణారెడ్డి మంతపురి భూమయ్య గౌడ్ కొలుపుల యాదగిరి కొలుపుల పరుశురాములు పాల్గొన్నారు.

## కూడవెల్లి రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకున్న దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గొల్లపల్లి కనకయ్య

**రాయపోల్ జనవరి 31 ప్రజా జ్యోతి**

కూడవెల్లి రామలింగేశ్వర స్వామి వారిని దర్శించుకోవడానికి వెళ్లిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు కూడవెల్లి ఆలయ కమిటీ చైర్మన్ ఊశయ్య గారి రాజిరెడ్డి వారికి ఘన స్వాగతం పలికారు దక్షిణ కాశీగా పిలవబడే అక్బర్ పేట– భూంపల్లి మండలంలోని కూడవెల్లి శ్రీ రామలింగేశ్వర స్వామి వారిని శుక్రవారం దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి కనకయ్యప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారినీ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాఘ మాస అమావాస్య రోజు కూడవెల్లి రామలింగేశ్వర ఆలయంలో వైభవంగా జరుపు కోవడం ఇక్కడి ఆనవాయితీ అన్నారు. వివిధ జిల్లాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చిన మాండవ్య నదిలో పుణ్య స్నానాలు చేసి స్వామి వారిని దర్శించుకుంటే సకల పాపాలు తొలుగు తాయన్నారు



ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో రాయపోల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తప్పెట సుధాకర్ మండల రాయపోల్ మండల యువజన నాయకులు దుర్గాప్రసాద్ ముదిరాజ్ తదితరులకు ఆలయ కమిటీ చైర్మన్ గారి రాజిరెడ్డి గారు స్వాగతం పలికారు

## సైబరాబాద్ ట్రాఫిక్ పల్స్ మీ మొబైల్‌లో తక్షణ ట్రాఫిక్ అప్డేట్లు

**–సైబరాబాద్ ట్రాఫిక్ పల్స్ సేవను సంయుక్తంగా ప్రారంభించిన సైబరాబాద్ ట్రాఫిక్ పోలీస్, సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్**

**శేరిలింగంపల్లి, జనవరి 31 (ప్రజాజ్యోతి):**



టాన్లా ప్లాట్‌ఫార్మ్స్ లిమిటెడ్ సహకారంతో అందుబాటులోకి వచ్చిన ఈ కొత్త వ్యవస్థ ట్రాఫిక్‌ను సమర్థంగా నియంత్రించేందుకు, రద్దీని తగ్గించేందుకు,ప్రయాణికులకు (రియల్-టైమ్) ట్రాఫిక్ సమాచారం అందించేందుకు ప్రత్యేకంగా రూపొందించారు. ఈ సేవ ద్వారా ట్రాఫిక్ పరిస్థితులు, రోడ్డు మూసివేతలు, ప్రమాదాలు, ముఖ్యమైన నగర కార్యక్రమాలు వంటి అంశాలపై సమాచారాన్ని నేరుగా మీ మొబైల్‌కి వాట్సప్ యాప్, గూగుల్, ఆర్ సి ఎస్, ఎస్ ఎం ఎస్ లేదా ఫ్లాష్ మెసేజ్‌ల రూపంలో పంపించబడుతుంది.సైబరాబాద్ ట్రాఫిక్ పల్స్ ప్రత్యేకతలు..తక్షణ ట్రాఫిక్ అప్డేట్లు ముఖ్యమైన రహదారుల ట్రాఫిక్ సమాచారం, మార్గదర్శకాలు, మళ్లింపులు ముందుగా తెలుసుకోవచ్చు. సరైన సమాచారం రద్దీ కారణాలు, సాధారణ పరిస్థితికి తిరిగి రావడానికి పట్టే సమయం వంటి వివరాలను ఖచ్చితంగా అందిస్తుంది.అవినాష్ మోహంతి, ఐపీఎస్, కమీషనర్ ఆఫ్ పోలీస్, సైబరాబాద్.సైబరాబాద్ ట్రాఫిక్ పల్స్‌ను ప్రవేశపెట్టడం ద్వారా నగర ప్రయాణికుల కోసం ట్రాఫిక్ సమస్యలను తగ్గించేందుకు, సమయాన్ని ఆదా చేసేందుకు మేము కట్టుబడి ఉన్నాము.ఈ విప్లవాత్మక సేవను ప్రారంభించేందుకు మాకు తోడ్పడిన, టాన్లా ప్లాట్‌ఫార్మ్స్ లిమిటెడ్‌కు మా ప్రత్యేక కృతజ్ఞతలు.ఎస్సీ ఎస్సీ జాయింట్ సెక్రెటరీ రాజేశ్ మాట్లాడుతూలి "సురక్షితమైన, సమర్థవంతమైన ట్రాఫిక్ నిర్వహణ కోసం సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడం మా లక్ష్యం. సైబరాబాద్ ట్రాఫిక్ పల్స్ ప్రజలకు వారి రోజువారీ ప్రయాణాన్ని సులభతరం చేసే ప్రాముఖ్యత కలిగిన మైలురాయి.టాన్లా చీఫ్ కస్టమర్ ఆఫీసర్, సీఈఓ శ్రీరామ్ మాట్లాడుతూ.. తరచుగా ప్రయాణించే మార్గాల్లో ప్రయాణించే పౌరులు ట్రాఫిక్ పరిస్థితుల గురించి అవగాహన లేకుండా ఉంటారు, తద్వారా ట్రాఫిక్ రద్దీకి లోనవుతారు. ఈ సమస్యను పరిష్కరించడానికి 'సైబరాబాద్ ట్రాఫిక్ పల్స్'ను ప్రారంభించడంలో టాన్లా సహకరించడంతో సంతోషంగా ఉంది. ట్రాఫిక్ పల్స్ అంటే ఏమిటి: సైబరాబాద్ ట్రాఫిక్ పోలీస్ అందిస్తున్న రియల్-టైమ్ ట్రాఫిక్ అలర్ట్ సర్వీస్. ఇది ట్రాఫిక్ సమస్యలను ముందుగా గుర్తించి ప్రయాణికులకు సమాచారం అందించేందుకు రూపొందించబడింది.

## సంగీత నృత్య మహోత్సవం రామాయణ కల్పవృక్షం ప్రారంభం

**– మూడు రోజులు కళా ప్రియులకు కనువిందే..**

**శేరిలింగంపల్లి,జనవరి 31 (ప్రజాజ్యోతి):**

అత్యంత ప్రతిష్ఠాత్మక సంగీత,నృత్య మహోత్సవం 'రామాయణ కల్పవృక్షం'కార్యక్రమాన్ని హైదరాబాద్ సీసీఆర్‌టీ క్యాంపస్‌లో లోక్‌సభ సభ్యులు తేజస్వి సూర్య ప్రారంభించారు. శంకరానంద కళాక్షేత్రం, నాట్యారంభా సంస్థల ఆధ్వర్యంలో భారత ప్రభుత్వ సాంస్కృతిక మంత్రిత్వ శాఖ మద్దతుతో నిర్వహిస్తున్న ఈ మూడో సంచికలో ఈ మూడు రోజుల ఉత్సవంలో భారతీయ సంప్రదాయ కళలు, కళారూపాలు ప్రతిబింబిచనున్నాయి. ఈ ఉత్సవం దేశంలోని అత్యుత్తమ శాస్త్రీయ కళాకారుల ప్రదర్శనలకు వేదిక కానుంది. ఈ సందర్భంగా ప్రముఖ నర్తకి డాక్టర్ ఆనంద శంకర్ జయంత్ మాట్లాడుతూ రామాయణ కల్పవృక్షం మన జీవితంలోకి శ్రీరాముడి చైతన్యాన్ని తిరిగి తీసుకు వస్తుందని చెప్పారు. ఈ మూడు రోజులూ రాముడి పాత్రను నృత్యం, సంగీతం, హరికథ తదితర ప్రదర్శనల ద్వారా పరిచయం చేయనున్నామని తెలిపారు. పండితుల ప్రేరణాత్మక ఉపన్యాసాలు, ప్రదర్శనలు, హస్తకళలు తదితర ఎన్నో కలవన్నారు. ఈ ఉత్సవం కళలు, ఆధ్యాత్మికతతో శ్రీరాముడి తాత్విక బోధనలలోకి తీసుకెళ్లనుందని చెప్పారు.సాయంత్రం ముఖ్య ఆకర్షణగా 'రామరస' కళానుభూతి, భక్తి సమ్మిళితమైన అద్భుతమైన ప్రదర్శనల సమాహారం కలదన్నారు. దీనిలో సంగీత ప్రముఖులు రంజని – గాయత్రి నిరీక్షిత సంగీత కృతి రామా బై రాగ ప్రదర్శన, హరికథ కళా నిపుణురాలు విశాఖ హరి వారి రామాయణం :ది లైఫ్-గివింగ్ ట్రీ రుక్మిణీదేవి అరుండలే రూపొందించిన ప్రముఖ నృత్య రూపకం శబరి మోక్షం, కలాక్షేత్ర ఫౌండేషన్ ద్వారా ప్రదర్శన, మణిపూర్ లోని జేఎన్ మణిపురి డాన్స్ అకాడమీ ద్వారా



మణిపురి రాస్, పుంగ్, ఢోల్ చోలామ్'నృత్య ప్రదర్శనలు ఉంటాయన్నారు.ప్రఖ్యాత చేరియల్ చిత్ర కళాకారుడు మధు మెరుగుజు చేత చేరియల్ చిత్రలేఖనం కళను ప్రదర్శించి ప్రజల మన్ననలు పొందుతారని పేర్కొన్నారు. ప్రతిమ సాగర్, ఎంసీ మోహన్ విలువైన లిథోగ్రాఫ్‌ల ప్రదర్శన 'డివాస్ ఇన్ అవర్ హోమ్స్' ద్వారా భారతీయ గృహాల్లో దైవత్వాన్ని ప్రతిబింబిస్తుందన్నారు. కళా గ్రామం పారంపరిక కళల గొప్పతనాన్ని ప్రతిబింబించే బజార్ కళాకారుల చేతి వింతలను ప్రదర్శిస్తుందని తెలిపారు.

# కేరళ గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్ ఐఐటీ సందర్శన

## -జిల్లా కలెక్టర్ గౌరవ పూర్వక స్వాగతం

సంగారెడ్డి, జనవరి 31,ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-

శుక్రవారం. కేరళ గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్ ఐఐటీ సందర్శన ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ హైదరాబాద్, (కంది)ని సందర్శించిన కేరళ గవర్నర్ గౌరవ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్, ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు గవర్నర్‌కు పుష్పగుచ్ఛం అందించి సాదరంగా స్వాగతం పలికారు. ఐఐటీ క్యాంపస్‌లో గవర్నర్ పర్యటన సందర్భంగా అధ్యాపకులతో పాటు ఇతర అధికారులు పెద్ద ఎత్తున హాజరై స్వాగతం పలికారు .ఈ సందర్భముగా జిల్లా అభివృద్ధికి సంబంధించి ఐఐటీ తో భాగస్వామ్య అవకాశాల గురించి కలెక్టర్ వివరించారు.ఈ సందర్భముగా కళాశాల డైరెక్టర్ నూతన పరి శోధనలు, విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి అవకాశాలు, ఐఐటీ నుంచి ప్రభుత్వ రంగ అభివృద్ధికి తోడ్పాటు వంటి విషయాలపై గవర్నర్‌కు వివరించారు. ఐఐటీ రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్ ల్యాబ్ లో అత్యాధునిక పరిశోధనలు, స్టార్టప్ సహకారాలు, పరిశ్రమలతో భాగస్వామ్యాల గురించి గవర్నర్‌కు వివరించారు. ముఖ్యంగా ఆటోమేషన్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, గ్రీన్ ఎనర్జీ, హైడ్రోజన్ ఫ్యూయల్ టెక్నాలజీ తదితర రంగాల్లో ఐఐటీ చేస్తున్న



పరిశోధనలపై ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భముగా గవర్నర్ మాట్లాడుతూ భవిష్యత్ భారతదేశ నిర్మాణంలో ఐఐటీ విద్యార్థులు కీలక పాత్ర పోషించాలి. ఆధునిక సాంకేతికత వినియోగంతో దేశ ఆర్థిక అభివృద్ధికి తోడ్పడాలి. విద్యార్థుల నూతన ఆవిష్కరణలు, స్టార్టప్‌లు ప్రోత్సహించేందుకు ప్రభుత్వ సహాయం అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఐఐటీ డైరెక్టర్, ప్రొఫెసర్ బిఎస్ మూర్తి, అదనపు ఎస్పీ సంజీవరావు, ఆర్డీఓ రవీందర్ రెడ్డి, డిఎస్పీ సత్తియ్య, కంది తహసీల్దార్ విజయలక్ష్మి ,డిటి మల్లయ్య , సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిబాపూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాల (బాలికలు)ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

సంగారెడ్డి, జనవరి 31,ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-

సంగారెడ్డి పట్టణం శాంతినగర్‌లోని మహాత్మ జ్యోతిబాపూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల ను శుక్రవారం జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీలో గురుకుల పాఠశాల నిర్వహణ, భోజనశాల, హాస్టల్ పరిస్థితులు, వంటి అంశాలను ఆమె పరిశీలించారు. పాఠశాలలో వినియోగిస్తున్న బియ్యం, కూరగాయలు, పప్పులు, ఇతర కిరాణా సరుకుల నిల్వలను భద్రపరిచే స్టోర్ రూమును తనిఖీ చేశారు. బియ్యం నాణ్యతను స్వయంగా పరిశీలించినకలెక్టర్ విద్యార్థులకు ఆరోగ్యకరమైన ఆహారం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. బియ్యం తేమ గురించి ప్రత్యేకంగా ఆరా తీసిన కలెక్టర్, తేమ చేరకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, సరైన రీతిలో నిల్వ చేయాలని సూచించారు. కొత్త మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనాలు అందించాలని ఆదేశించారు. విద్యార్థులకు అందించే భోజనం మెనూ ప్రకారం ఉందో లేదో పరిశీలించారు. విద్యార్థుల నుండి ఆహార నాణ్యత, రుచిని గురించి ఫీడ్‌బ్యాక్ కూడా తీసుకున్నారు. డైనింగ్ హాల్, కిచెన్ షెడ్యూల్, ఆహారం తయారీ విధానాలు, ఉపయోగిస్తున్న పదార్థాల



నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించేందుకు హాస్టల్ పరిసరాలను శుభ్రంగా ఉంచాలని సూచించారు. టెన్త్ క్లాస్ విద్యార్థుల ప్రిపరేషన్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని ఉపాధ్యాయులకు సూచించారు.పరీక్షల్లో మెరుగైన ఫలితాలను సాధించే ందుకు విద్యార్థులకు అదనపు సహాయం అందించాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ దేవదాస్ ఆర్ సి ఓ గౌతంకుమార్ , ఉపాధ్యాయులు , సిబ్బంది పాల్గొన్నారు .

# బోయినపల్లి ప్రాంతం లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి అని వినతి

సికింద్రాబాద్ /కంటోంమ్నెట్ . 31(ప్రజాజ్యోతి )..

కంటోంమ్నెట్ బోర్డు పరిధిలోని బోయినపల్లి ప్రాంతం లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని , నకిలీ డాక్టర్లను పెట్టుకుని ఆసుపత్రులు నడిపిస్తూ ప్రజల తీస్తూ కుటుంబాలను రోడ్డున వేస్తున్న ఆసుపత్రి పైన చెర్యలు తీసుకోవాలి అని కోరుతూ కంటోంమ్నెట్ TRS నాయకుడు టింకుగౌడ్ శుక్రవారం కంటోంమ్నెట్ బోర్డు CEO ను కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు,దీనికి సానుకూలంగా స్పందించిన CEO సమస్యలపరిష్కారానికి చెర్యలు తీసుకుంటానని తెలియజేసినట్లు టీంకు గౌడ్ వెల్లడించారు , ఈ సందర్బంగా టీంకు గౌడ్ మాట్లాడుతూ .. బోయినపల్లి లోని ఆసుపత్రి నకిలీ డాక్టర్ల తో నడిపిస్తూ ప్రజలు ప్రాణాలతో చెలగాటం ఆడుతూ డబ్బులు సంపాదిస్తున్నాడని CEO దృష్టికి తీసుకు వెళ్లినట్లు వెల్లడించారు , బోయినపల్లిలో డ్రైనేజీ మంచినీటి సరఫరా ప్రధాన రహదారులు వీధిలైట్లు ఏర్పాటు సరిగా లేవని వీటి విషయంలో అధికారులు పునరాలోచించి తగిన చర్యలు తీసుకోవాలని ఆయనను కోరారు. ముఖ్యంగా బోయినపల్లిలోని విఆర్ ఆసుపత్రిలో అనేక సమస్యలు ఉన్నాయని ఈ ఆసుపత్రిలో మధుసూదన్ గౌడ్ అనే వ్యక్తి ఆసుపత్రి యాజమాన్యం,వైద్యుల నిర్లక్ష్యం వల్లే మరణించాడని ఆరోపించారు.ఈ ఆసుపత్రి వల్ల అనేక మంది అమాయక ప్రజలు ప్రాణాలు పోతున్నాయని అంతేకాకుండా ప్రమాదకరంగా ఆస్పత్రి భవనం పైన పెంట్ హౌస్ నిర్మించి ప్రజల ప్రాణాలతో చెలగాట మాడుతున్నాడని, ఆసుపత్రి వద్ద ఎలాంటి పార్కింగ్ సదుపా యాలు



లేవని అంబులెన్స్ సౌకర్యం కూడా సరిగా లేదని సిఈఓ కు వివరించినట్లు తెలిపారు .సానుకూలంగా స్పందించిన సీఈఓ బోయినపల్లిలోని సమస్యలతో పాటు విఆర్ ఆసుపత్రి పై కూడా కఠిన చర్యలు తీసుకొనున్నట్లు హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమము లో అడ్వొకేట్ సులేమాన్ , అజేయ యాదవ్ ,శ్రీకాంత్ రెడ్డి , చిన్న తదితరులు పాల్గున్నారు

# గంజాయి అమ్మకందారుడికి ఐదేళ్లు జైలు శిక్ష

## - రూ. 25 వేల జరిమానా

సంగారెడ్డి, జనవరి 31, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి:-



సంగారెడ్డి ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌లో 2009లో ఐదు కిలోల గంజాయి అమ్మకాలు చేపడుతు పట్టుబడిన మహ్మమద్ సెమీ అన్సారీ అలియస్ బిలాల్ కేసులో శుక్రవారం సంగారెడ్డి పస్టుకాస్ అడిషనల్ జిల్లా సేషన్ కోర్టు న్యాయమూర్తి కె. జయంతీ ఐదేళ్లు జైలు శిక్ష, రూ. 25 వేల జరిమానా విధించారు. వివరాల్లోకి వెళితే 2009 సంగారెడ్డి నవాబ్‌గడ్డ ప్రాంతంలో రౌడీ షీటర్‌గా ఉంటు గంజాయి అమ్మకాలు చేపడుతున్న మహ్మమద్ సెమీ అన్సారీ అలియస్ బిలాల్‌ను సంగారెడ్డి ఎక్సైజ్ ఎస్‌హెచ్‌ఓ (సీఐ) మధ్నాబాబు ఐదు కిలోల గంజాయితో పట్టుకున్నారు. సీఐ మధ్నాబాబు చార్జీ షీట్ వేయడం, కేసును స్వయంగా విచారించడంతో నిందితుడికి శిక్ష పడింది. అప్పటి సంగారెడ్డి సీఐ మధు బాబు ఇప్పుడు ధూల్‌పేట్ ఎస్‌హెచ్‌ఓగా పని చేస్తున్నారు. సంగారెడ్డి ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ నుంచి నమోదు చేసిన మూడు కేసుల్లో శిక్షలు పడడం గమర్హం. శిక్ష పడిన బిలాల్‌ను కోర్టు కానిస్టేబుల్ సి. హెచ్.రాములు బిలాల్‌ను జైలుకు తరలించారు. గంజాయి అమ్మకాలు చేపట్టిన వ్యక్తి ఐదేళ్లు శిక్షపడే విధంగా చార్జీ షీట్‌ను తయారు చేసిన సీఐ మధ్నాబాబును ఎక్సైజ్ ఎన్ ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ వి.బి.కమలాసన్ రెడ్డి అభినందించారు.

# తెల్లాపూర్ చెరువుల అభివృద్ధిపై జిల్లా కలెక్టర్ సమీక్ష



సంగారెడ్డి, జనవరి 31, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి:-

రామచంద్రపురం మండలం , తెల్లాపూర్ ప్రాంతంలోని మూడు ప్రధాన చెరువుల అభివృద్ధి, పరిరక్షణ, నీటి నిల్వ సామర్థ్యాన్ని మెరుగుపరిచే అంశాలపై శుక్రవారం జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు సమీక్ష నిర్వహించారు. చెరువుల ప్రస్తుత స్థితిగతులను అధ్యయనం చేసి, వాటి పరిరక్షణకు తీసుకోవాల్సిన చర్యల గురించి అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి లతో కలిసి సమీక్షించారు.ఈ సమీక్ష లో నీటిపారుదల శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భముగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చెరువులు, కుంటలు, నీటి వనరులను పరిరక్షించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు. వాటి పై అక్రమ ఆక్రమణలు జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. చెరువులకు అను బంధంగా ఉన్న ఎఫ్‌టిఎల్ (ఫుల్ ట్యాంక్ లెవల్), బఫర్ జోన్ పరిధులను గుర్తించి ఎలాంటి ఆక్రమణలు జరగకుండా చర్యలు తీసుకోవాలి. గతం లో చెరువుల నీటి నిల్వ స్థాయిలు, ఆక్రమణ పరిస్థితులు, పర్యావరణ మార్పులు ఎలా ఉన్నాయనే సమాచారాన్ని అందించాలని ఆదేశించారు.చెరువుల అసలు పరిమాణం, ప్రస్తుత స్థితిని పోల్చి డిజిటల్ మ్యాప్స్, సర్వే డేటా ఆధారంగా పూర్తిస్థాయి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. తెల్లాపూర్ ప్రాంతం హెచ్‌ఎండిఏ పరిధిలోని భవనాల అనుమతులను చాలా జాగ్రత్తగా పరిశీలించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు . ఎవరైనా నిబంధనలు అతిక్రమించి ఉంటే తక్షణమే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.హెచ్‌ఎండిఏ, రెవెన్యూ, నీటిపారుదల శాఖలు కలిసి సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో నీటి పారుదలశాఖ ఈ ఈ జయభీమ్ , ఆర్డీఓ రవీందర్ రెడ్డి , సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు .

## రోడ్డు ప్రమాదంలో కారు బోల్తా దంపతులకు తీవ్ర గాయాలు



కల్హే ర్. 31 జనవరి ప్రజా జ్యోతి

సంగారెడ్డి జిల్లాలోని నాందేడ్- అకోలా హైవే 161పై జరిగిన రోడ్డు ప్రమాదంలో దంపతులు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికుల సమాచారం మేరకు చౌటకూర్ మండలం సరాఫ్ పల్లి వద్ద హైవే పై ఫ్లైఓవర్ బ్రిడ్జ్ వద్ద కారు వేగ నియంత్రణ అదుపుతప్పి బోల్తా పడింది. దీంతో కారులో ప్రయాణిస్తున్న భార్యా భర్తలు గణేష్, (30 )నందన (27 )తీవ్రంగా గాయపడగా క్షతగాత్రులను నేషనల్ హైవే నిర్వహణఅంబులెన్స్‌లో సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది. నారాయణఖేడ్ నుంచి సంగారెడ్డి వైపు వెళ్తుండగా ఈ ప్రమాదం ప్రమాదం జరిగిందని ఘటన స్థానంలో ఉన్న వారు తెలిపారు. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## అంతారం గ్రామంలో సిసి రోడ్డు పనులు ప్రారంభం



చేవెళ్ల జనవరి 31(ప్రజా జ్యోతి):

అంతారం గ్రామంలో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. శుక్రవారం చేవెళ్ల మండలం అంతారం గ్రామంలో ఎంపీ ల్యాండ్స్ నిధులు ఐదు లక్షలతో గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణ పనులను చేవెళ్ల తహసిల్దార్ గ్రామ ప్రత్యేక అధికారి కృష్ణయ్య మాజీ సర్పంచ్ సులోచన అంజన్ గౌడ్ ఏఈ ప్రభాకర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అల్లి శ్రీశైలం, వీరస్వామి, రామ చంద్రయ్య, మణి కంఠ, ఎల్లయ్య, వీరాంజనేయులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## జిల్లా పశువైద్యాధికారి క్యాలెండర్ ఆవిష్కరించారు



షాబాద్ జనవరి 31(ప్రజాజ్యోతి)

రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్లో ఈరోజు పశువైద్యాధికారుల సంఘం డైరీ మరియు క్యాలెండర్ జిల్లా కలెక్టర్ శ్రీ నారాయణ రెడ్డి గారు, జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ విజయ కుమార్ రెడ్డి ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా పశువద్యాధికారుల సంఘం అధ్యక్షుడు డాక్టర్ చంద్రశేఖర్ రెడ్డి కార్యదర్శి డాక్టర్ శాంతి బాబు, సహ అధ్యక్షుడు డాక్టర్ షహీన్ షేక్, కోశాధికారి డాక్టర్ శేఖర్, ఉపాధ్యక్షుడు డాక్టర్ వంశీకృష్ణ రెడ్డి, డాక్టర్ భాను నాయక్, డాక్టర్ ఉమాకాంత్, డాక్టర్ ఆనంద్ రెడ్డి, డాక్టర్ అగ్నివేష్, డాక్టర్ కిరణ్ కుమార్ పాల్గొన్నారు..

# పేదల వైద్యం కోసం ప్రభుత్వం కృషి: డా. పి.సంజీవరెడ్డి

కల్హే ర్. 31. జనవరి ప్రజా జ్యోతి

సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఈరోజు రాష్ట్ర రాజధాని హైదరాబాదులో పేదలకు మెరుగైన వైద్యం కోసం కార్పొరేట్ తరహాలో అత్యధిక సాంకేతిక తో వైద్యం అందించేందుకు ప్రభుత్వ కృషి. చేస్తుందని ఎమ్మెల్యే సంజీవరెడ్డి తెలిపారు నూతన భవన సముదాయానికి శంకుస్థాపన సందర్భంగా ఈరోజు కార్యక్రమంలో పాల్గొంటూ హైదరాబాదులో గోషామహల్ లో శుక్రవారం ఉస్మానియా ఆసుపత్రిని 26 ఎకరాల విస్తీర్ణంలో 2000 పడకల సామర్థ్యంతో నిర్మిస్తున్న ఆసుపత్రి నిర్మాణ శంకుస్థాపనలో సీఎం రేవంత్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు. నూతన ఉస్మానియా ఆసుపత్రి అత్యాధునిక వైద్య సాంకేతికతతో కార్పొరేట్ ఆసుపత్రిని తలదన్నే రీతిలో ఉంటుందన్నారు ప్రజల యొక్క ఆయురారోగ్యాల కొరకు ప్రతిక్షణం తపిస్తుందని ప్రజల యొక్క దీవెనలు తో రెండున్నర సంవత్సర



కాల పరిధిలో కొత్త నూతన ఉస్మానియా ఆసుపత్రిని నిర్మాణం చేపట్టడం తెలంగాణ ప్రజలకు శుభ సూచకం

# పథకాలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

**- కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను మర్చిపోయారు**
**- ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి**
**- గ్రామ సభలు పెట్టి అర్హులను గుర్తించాల్సిపోయి అనారులకు పథకాలు అమలు చేస్తున్నారు**
**- కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న పథకాలు ప్రతి ఒక్కరికి అందే విధంగా చేయాలి**
**- మండలానికి ఒకే గ్రామాన్ని ఎంపిక చేయడం సరైనది కాదని ఆయన డిమాండ్ చేశారు**
**- రాయపోల్ మండల బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు కర్నాల సత్యనారాయణ**

రాయపోల్ జనవరి31(ప్రజాజ్యోతి)

పథకాల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని, మాటల ప్రభుత్వమే తప్ప చేతల ప్రభుత్వం కాదని బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు కర్నాల సత్యనారాయణ అన్నారు. శుక్రవారం రాయపోల్ లో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలను పూర్తి స్థాయిలో అమలు చేయకుండా ప్రజలను మోసచేశారని తెలిపారు. రైతులకు ఏడాది నుండి రైతు భరోసా డబ్బులను వేయకుండా నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. ప్రస్తుతం నాలుగు పథకాలు అందరికి ఇస్తామని కొందరికే ఇచ్చి చేతులు దులుపుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మండలానికి ఒక గ్రామమే అంటూ మిగతా గ్రామాల ప్రజలకు పథకాలు అందని ద్రాక్షగానే మారాయని తెలిపారు. గ్రామాల్లో భూమిలేని నిరుపేదలకు ఆత్మీయ భరోసా



అందించాలని డిమాండ్ చేశారు. స్థానిక ఎన్నికల కోసమే నాలుగు పథకాలను తెరపైకి తీసుకవచ్చారని విమర్శించారు. ఇందిరమ్మ ఇళ్లు అందరికి పేదలకు ఇస్తామని మభ్యపెడుతున్నారే తప్ప ఇచ్చింది లేదన్నారు. సన్నరకం ధాన్యానికి ఐదు వందల బోనస్ ఇస్తామని చెప్పి నేటికి చాలామంది రైతులకు బోనస్ ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కౌలు రైతులకు కూడా రైతు భరోసా అంటూ ప్రగల్భాలు పలికి నేడు కౌలు రైతులను మరిచిపోయారని చెప్పారు. బిఆర్ఎస్ హయాంలో యాసంగిలో వాగులన్నీ నిండుకుండలా మారాయని, ప్రస్తుతం వాగులన్నీ ఒట్టిపోతున్నాయని వాపోయారు.

## పదిలో మెరుగైన ఫలితాలు సాధించేలా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించాలి



**- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.**



నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి జనవరి31:

పదో తరగతి పరీక్షా ఫలితాలలో విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించేలా వారిలో ఉపాధ్యాయులు ఆత్మవిశ్వాసం పెంపొందించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు.నారాయణపేట జిల్లా కేంద్రం లోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో గత రెండు రోజులుగా జిల్లాలో 88 పాఠశాలలకు చెందిన ఆక్టివ్ టీచర్లకు కెరీర్ గైడెన్స్ అండ్ కౌన్సిలింగ్ అనే అంశంపై కొనసాగుతున్న ఓరియంటేషన్ కార్యక్రమానికి శుక్రవారం జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై ఉపాధ్యాయులనుద్దేశించి మాట్లాడారు. ఇలాంటి కార్యక్రమాలలో నేర్చుకున్న అంశాలను ఆచరణలో పెడితే ఆశించిన ఫలితం దక్కుతు ందన్నారు. నేర్చుకున్న అంశాలను పాఠశాలలోని మిగతా సబ్జెక్టుల ఉపాధ్యాయులకు వివరించాలన్నారు. ముఖ్యంగా విద్యార్థులకు పరీక్షల పట్ల భయం,ఆందోళనను తొలగించాలన్నారు.గతేడాది మాదిరిగానే ఈ సారి కూడా పది లో వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా విద్యార్థులను తీర్చిదిద్దాలన్నారు. విద్యార్థులలో పఠనాసక్తినీ పెంచాలన్నారు.వందకు వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా విద్యార్థులను అన్ని విధాలుగా సిద్ధం చేసి జిల్లాకు మంచి పేరు తీసుకువచ్చేందుకు కృషి చేయాలని సూచించారు.ఇలాంటి శిక్షణా కార్యక్రమాలను నిర్వహించిన విద్యాశాఖ అధికారిని, జిల్లా విద్యా శాఖను కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో డిఇఓ గోవిందరాజులు,ఏ ఎం వో విద్యాసాగర్, సీ ఏం ఓ రాజేందర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆడపిల్లలు అన్ని రంగాలలో ముందుకు రావాలి:భూమిక ఉమెన్స్ కలెక్టివ్





**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి జనవరి31:**

నారాయణపేట జిల్లా కొత్తపల్లి మండలంలో భూమిక ఉమెన్స్ కలెక్టివ్ ఆధ్వర్యంలో నిడ్జింత జిల్లా పరిషత్ ఉన్న పాఠశాలలో 120 మంది పిల్లలతో గేమ్స్ నిర్వహించడం జరిగింది. భూనేడు,కొత్త పల్లి,దుప్పటి గట్టు,భూనేడు,కోమ్మురు,చుట్టూ పక్కన గ్రామల పిల్లలు కుడా పాల్గొన్నారు. ముఖ్యంగా భూమిక ఉమెన్స్ కలెక్టివ్ గురించి పరిచయం చేస్తూ ఆడపిల్లల చదువు ప్రాముఖ్యత వాళ్లకి ఉన్నటువంటి,హక్కులు, అవకాశాలు,సదుపాయాలు ఆడపిల్లల స్వేచ్ఛ ,రక్షణ సమానత్వం,బాల్య వివాహాలు, బలవంతపు పెళ్లిళ్లు ఆడపిల్లల్లో ఉన్న వ్యక్తిత్వాలను బయటకు తీసుకురావడం కోసం మాట్లాడుతూ గేమ్స్ ఆడించడానికి ముఖ్య ఉద్దేశం అన్నారు. ఆడపిల్లలందరినీ అన్ని రంగాలలో ముందుకు రావాలని ఉద్దేశంతో సమానత్వంతో అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నడవాలని ఎలాంటి భయ ఆందోళన గురికాకుండా కబడ్డీ, కోకో, వ్యాచరచన, సైక్లింగ్, గేమ్స్ విజయవంతం చేసి భావితరాలకు బంగారు బాట వేయాలని ఆడపిల్ల అంటే ఇంటికే కాదు అన్ని రంగాలలో అభివృద్ధితో పాటు బాధ్యత పూర్వకంగా లక్ష్యం దిశగా తీసుకువెళ్లాలని మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి ఎంఈఓ ఆంజనేయులు భూమిక ఉమెన్స్ కలెక్టివ్ కోఆర్డినేటర్స్ నాగమ్మ పద్మ,ఈసీ మెంబర్ కొత్తపల్లి నరేష్,దుప్పటి గట్టు నరేష్ యాదవ్,నిర్జింత, పిడి కథలప్ప, టీచర్స్ లాజర్, దేవేందర్, శ్రీనివాస్,విజయ్, భీమ్ షణ్, సుజాత,విజయలక్ష్మి, కోమ్మురు శ్రీనివాసులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగం ద్వారానే పౌర హక్కులపై అవగాహన కల్పించిన తాసిల్దార్

**(ప్రజా జ్యోతి) జనవరి /31/2025**



రాజ్యాంగం ద్వారా కల్పించిన పౌర హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని మండల తహసీల్దార్ బి వెంకటేష్ అన్నారు. మండల పరిధిలోని హిందూపూర్ గ్రామంలో గురువారం పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన హక్కులకు ఎలాంటి భంగం కలిగినా చట్టపరమైన చర్యలు ఉంటాయని, భంగం కలిగించిన వారు ఎంతటి వారైనా సరే శిక్షార్హులవుతారన్నారు. కుల, మత, వర్ణబేధాలు లేకుండా ప్రతి ఒక్కరు ఐక్యమత్యం, సోదరి భావంతో ఉండాలన్నారు. అనంతరం గ్రామసభ నిర్వహించారు. అనంతరం ఏఎస్ఐ సురేంద్రబాబు మాట్లాడుతూ మాట్లాడుతూ గ్రామ ప్రజలందరూ ఐక్యతతో శాంతియుతంగా సమానత్వంతో కలిసి మెలిసి ఉండాలని, విద్యతోనే విలువలు పెరుగుతాయి కాబట్టి పిల్లలకు మెరుగైన విద్య అందేలా తల్లిదండ్రులు బాద్యతలు చేపట్టాలన్నారు. పిల్లల చదువులు మద్యలోనే ఆపివేయకుండా వారిని ప్రోత్సహించి చదివిస్తే డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం కల్పిస్తున్న పౌర హక్కులపై పూర్తి అవగాహన కలుగుతుందని గ్రామస్థులకు సూచించారు.

## ఘనంగా వాసవి కన్యకాపరమేశ్వరి దేవి ఆత్మార్పణ దినోత్సవం...



**కల్వకుర్తి,జనవరి 31( ప్రజా జ్యోతి):**



పట్టణంలోని వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో శు క్రవారం ఘనంగా వాసవి కన్యకాపరమేశ్వరి దేవి ఆత్మార్పణ దినోత్సవ కార్యక్రమం దేవాలయం చైర్మన్ పౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉదయం 5 గంటల నుంచి సుప్రభాత సేవ, అభిషేకాలు, వాసవి మాత పారాయణం, పల్లకీ సేవ, సామూహిక కుంకుమార్చన, హెూమం అగ్నిగుండం ప్రవేశం కార్యక్రమాలు నిర్వహించారు, ఆదే విధంగా మంగళహారతి అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు బోజన ప్రసాదాలు అందజేశం అని దేవాలయం చైర్మన్ పౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు వాస శేఖర్, మండల అధ్యక్షుడు గంధం కిరణ్ ప్రసాద్, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి గంప శ్రీనివాసులు జిల్లా సంఘం అధనపు కార్యదర్శి చిగుళ్ళపల్లి శ్రీధర్,వాసవి క్లబ్ అధ్యక్షుడు బాదం రాఘవేందర్, ఆర్యవైశ్య సంఘం,అవోప, వాసవి క్లబ్ అనుబంధ సంఘాలు ఆర్యవైశ్య మహిళా సంఘం అధ్యక్షురాలు మౌనిక, యువజన సంఘం అధ్యక్షుడు తరుణ్ సంఘాల నాయకులు,మహిళలలు, ఆర్యవైశ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు అని రమేష్ బాబు తెలిపారు.

## బిటి రోడ్డు మరమ్మత్తులకు నిధుల మంజూరుపై హర్షం

**– మాజీ ఎంపీపీ బోడిగె నరసింహులు గౌడ్**

**చేర్యాల ప్రజాజ్యోతి :**



మండలంలోని తాడూరు క్రాసింగ్ నుండి కమలాయపల్లి గ్రామం వరకు బీటీ రోడ్డు మరమ్మత్తులకు సీఎం రేవంత్ రెడ్డి రూ.6.127 కోట్లు మంజూరు చేయడంపై హర్షం వ్యక్తం చేశారు చేర్యాల మాజీ ఎంపీపీ బోడిగె నర్సింలు గౌడ్ సీఎం రేవంత్ రెడ్డి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క, కాంగ్రెస్ పార్టీ జనగామ నియోజకవర్గం ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు

## వసతి గృహాల వస్తువుల సరఫరాకు ఆహ్వానం

**–అదనపు కలెక్టర్ పి.అమరేందర్**

**నగర్ కర్నూల్, జనవరి 31 ప్రజాజ్యోతి**



నాగర్ కర్నూలు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న వసతి గృహాలు (28) బిసి ప్రీ మెట్రిక్ మరియు పోస్ట్ మెట్రిక్ ప్రసతి గృహాలకు అవసరమైన 26 రకాల పంట పంట పాత్రలు మరియు ఇతర సామాగ్రిని సరఫరా చేయుటకు ప్రభుత్వం నుండి గుర్తింపు పొంది ట్రేడ్ లైసెన్స్ కలిగి,ఆసక్తి గల వ్యాపారస్తుల నుండి సీల్డ్ టెండర్ కోరనైనదని జిల్లా ఆదనపు కలెక్టర్ పి.అమరేందర్ శుక్రవారం తెలిపారు. ఆసక్తి కరవారు టెండర్ ప్రాసెసింగ్ ఫీజు కింద 20,000 జిల్లా బిసి డెవలప్మెంట్ అధికారి నాగర్ కర్నూల్ పేరు మీద డిడి రూపంలో చెల్లించాలని టెండర్ షెడ్యూల్ ఫారాలను జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి అధికారి కార్యాలయం నాగర్కర్నూల్ జిల్లాలో ఫిబ్రవరి 1వ తేదీ నుండి ఫిబ్రవరి 6వ తేదీ వరకు ఉదయం 10:00 నుండి సాయంత్రం 4:00 గంటల వరకు పొందవచ్చని, పూర్తిచేసిన టెండర్ ఫారాల చివరి తేది ఈ నెల 07-2025 నాడు సాయంత్రం గంటలు జిల్లా వనుకబడిన తరగతుల కార్యాలయంలో సమర్పిం చాలన్నారు.

## యువత స్వశక్తితో వ్యాపార రంగంలో రాణించాలి...

**– మహాన్ మోటార్స్ నూతన వాహన ప్రారంభోత్సవంలో డీఎస్పీ వెంకటేశ్వర్లు..**

**కల్వకుర్తి జనవరి 31 (ప్రజా జ్యోతి):**



యువత ఒకరిపై ఆధార పడకుండా స్వశక్తి తో వ్యాపార రంగంలో ఉన్నంత గా రాణించాలని కల్వకుర్తి డీఎస్పి వెంకటే శ్వర్లు పేర్కొన్నారు. శుక్రవారం కల్వకుర్తి పట్టణంలోని మహాన్ మోటార్స్ హీరో షోరూం కంపెనీ వారి నూతన డెస్టినీ 125 సీసీ నూతన మోడల్ ద్విచక్ర వాహనాన్ని కల్వకుర్తి డీఎస్పి వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ నూతన మోడల్ ద్విచక్ర వాహనం చాలా బాగుందని వాహనం యొక్క భవిష్యత్తు ఫ్యూచర్స్ చాలా బాగున్నాయని అన్నారు. షోరూమ్ యజమానులు వాహన కొనుగోలుదారులకు కచ్చితంగా హెల్మెట్ ను ఇవ్వాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా రోడ్డు నియమ నిబంధనలు,ట్రాఫిక్ సిగ్నల్స్ ను పాటిస్తూ రోడ్డు ప్రయాణం చేయాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ నాగార్జున, ఎస్సై మాధవరెడ్డి, హీరో షోరూం యజమానులు ధన్నోజు నరేష్ చారి, బాలరాజు, ద్విచక్ర వాహన వినియోగ దారులు తదితరులు పాల్గొన్నారు.

## నిర్దేశించిన స్టాప్ లోనే బస్సులను ఆపాలి

**- రోడ్డు ప్రమాదల నివారణకు ప్రతిఒక్కరూ సహకరించాలి**

**- కల్వకుర్తి సీఐ నాగార్జున...**



**కల్వకుర్తి జనవరి 31( ప్రజా జ్యోతి):**

ఆర్టీసీ డ్రైవర్లు నిర్దేశించిన స్టాప్ లోనే బస్సులను ఆపాలని ఎక్కడపడితే అక్కడ బస్సులను ఆపి ప్రమాదాలకు గురికావద్దని కల్వకుర్తి సీఐ నాగార్జున సూచించారు. శుక్రవారం కల్వకుర్తి పట్టణంలోని ఆర్టీసీ బస్ డిపోలో మేనేజర్ సుభాషినితో స్థానిక సీఐ నాగార్జున, ఎస్సై మాధవరెడ్డి,లు సమావేశమయ్యారు. ఈ సందర్భం గా కల్వకుర్తి పట్టణంలో తరచూ చోటు చేసుకుంటున్న రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు చర్చించారు. అనంతరం సీఐ నాగార్జున మాట్లాడుతూ కల్వకుర్తి డిపో నుంచి మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, హైద్రాబాద్, దేవరకొండ,తదితర ప్రాంతాలకు వెళ్ళే బస్సులను ఆర్టీసీ డ్రైవర్లు నిర్దేశించిన స్టాప్ లోనే బస్సులను నిలపాలని అన్నారు. రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు ఆర్టీసీ డ్రైవర్లతో పాటు ప్రతిఒక్కరూ పోలీస్ సిబ్బందికి సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ షానవాజ్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

## సాఫీగా సాగిన మండల సర్వసభ్య సమావేశం

**నాగర్ కర్నూల్, జనవరి 31 ప్రజా జ్యోతి**



నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎంపీపీ సత్తవరం నరసింహారెడ్డి ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కొంత మంది అధికారులు హాజరు కాకపోవడం, సర్పంచుల పదవి కాలం కావడంతో సభ చప్పగా సాగింది. వివిధ శాఖల అధికారులు గత మూడు నెలల కాలం లో వారి వారి శాఖల పరంగా జరిగిన అభివృద్ధి ప్రగతి నివేదకను చదివి వినిపించారు.

## సమాజంలో పత్రికల పాత్ర కీలకమైనది

**-విశాల తెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరణలో డిపిఆర్ఓ**



**నాగర్ కర్నూల్,జనవరి 31 ప్రజా జ్యోతి**

సమాజంలో పత్రికల పాత్ర కీలకమైందని జిల్లా పౌర సంబంధాల అధికారి కిరణ్ కుమార్ అన్నారు. విశాల తెలంగాణ ఎడిటర్ కొండ కింది మాధవరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం డిపిఆర్ఓ కార్యాలయం లో విశాల తెలంగాణ దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ను డిపిఆర్ఓ కిరణ్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిపిఆర్ఓ కిరణ్ కుమార్ మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార మార్గం చూపడంలో పత్రికలు,పత్రికా ప్రతినిధులు ప్రధానపాత్ర పోషిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమం లో కొండకింది మాధవరెడ్డి, సీనియర్ పాత్రికేయులు పుట్టపాగ వెంకటస్వామి, కందికొండ మోహన్, హకీమ్ కిషోర్, మలి పెద్ది రమేష్, సందు యాదగిరి, పంగిడి చెరువు వెంకటస్వామి,బైరెడ్డి వెంకటరెడ్డి, అల్లంపల్లి రమేష్ బాబు,గుడి శ్రీనివాసులు,గూళ్ల చెన్నకేశవులు,డిపిఆర్ఓ సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమంలో గద్దర్ పాత్ర ప్రత్యేకమైనది

**- గద్దర్ జయంతి సందర్భంగా బిఆర్ఎస్ శ్రేణుల ఘన నివాళి**

**అందోలు, జనవరి31 (ప్రజాజ్యోతి):**



తెలంగాణ ఉద్యమంలో గద్దర్ పాత్ర ప్రత్యేకమైనదని ప్రజా యుద్ధ నౌక గద్దర్ జయంతి సందర్భంగా బిఆర్ఎస్ శ్రేణులు శుక్రవారం జోగిపేటలో ఘనంగా నివాళులు అర్పించారు. గద్దర్ జయంతిని పురస్కరించుకొని జోగిపేటలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గద్దర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాలులర్పించిన సందర్భంగా తెలంగాణలో సమస మాజ స్థాపన కోసం గద్దర్ చేసిన పోరాటాన్ని ప్రజా జీవితంలో వారికి తెలంగాణ సమాజంతో ఉన్న అనుబంధాన్ని బిఆర్ఎస్ నాయకులు గుర్తుచేసుకున్నారు. తెలంగాణ ఉద్యమంలో కీలక భూమిక పోషించిన ఉద్యమ నాయకుడు గద్దర్ అని, తెలంగాణ పోరాటంలో కెసిఆర్ వెంట నడిచిన ఉద్యమకారుడు, నిరంతరం ప్రజల ప్రగతి కోసం పరితపించి ప్రజా పక్షపాతి, కర్షక, కార్మికుల పక్షాన నిరంతర పోరాటం చేసిన వెలుగు దివ్య గద్దరన్న అని కొనియాడారు. అందోల్ నియోజక వర్గానికి చెందిన మాజీ ఎమ్మెల్యే క్రాంతన్నకు ప్రజా నౌక గద్దర్ గారితో సన్నిహిత సంబంధం వుండేదని, అందుచేతనే పలు మార్లు అందోల్ నియోజక వర్గంకు అయన వచ్చాడని అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ సభల్లో కూడా గద్దర్ పాల్గొన్నాడని గుర్తుచేశారు. కార్యక్రమంలో మాజీ ఎఎంసి చైర్మన్ డిబి నాగభూషణం చాపల వెంకటేశం, దాసరి దుర్గయ్య, పెండ గోపాల్, రొయ్యల సత్యం, కరుణాకర్, పరిపూర్ణం, శెట్టయ్య, అల్లె గోపాల్, పోసాని పేట కిష్టయ్య, దానం పల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# యువతరానికి మార్గదర్శకం నెహ్రూ యువ కేంద్రం









**- భారత దేశ యువతరానికి దిశా నిర్దేశం చేసి చైతన్య వేదిక**

**- కిషోర్ బాల్యం నుండి యువతరం వరకు సురక్ష శిక్షణ**

**- రామాయంపేటలో ముగిసిన బ్లాక్ లెవెల్ క్రీడలు**

**- క్రీడాకారులకు బహుమతి ప్రధానం**

**రామాయంపేట ప్రజా జ్యోతి జనవరి 31**

భారతదేశ యువతకు నెహ్రు యువక కేంద్రము దేశంలో మార్గదర్శకంగా నిలుస్తూ అనేక నైతిక యువనాయక శిక్షణను అందిస్తున్నదని రామాయంపేట యువజ్యోతి స్పోర్ట్స్ అండ్ యూత్ కోఆర్డినేటర్ సత్యనారాయణ అన్నారు ఆయన గత మూడు రోజులుగా రామాయంపేట బ్లాక్ లేబుల్ మేరా భారత్ యువ క్రీడా కార్యక్రమం ముగింపు సందర్భంగా ఏర్పాటైన బహుమతి ప్రధానోత్సవం పాల్గొని మాట్లాడుతూ కిషోర్ బాల్యం నుండి యువతరం వరకు యువనాయక శిబిరాలు చైతన్య శిబిరాలు క్రీడ కార్యక్రమాలను కొనసాగిస్తున్నదని ఆయన అన్నారు గత 60 సంవత్సరాలుగా దేశం మొత్తం లో అనేక యువజన సంఘాలను ఏర్పాటు చేయడంతో పాటు వాటికి సామాజిక స్పృహ కల్పించడంలో నెహ్రూ ఎక్కేంద్రం ఎంతో కృషి చేస్తుందన్నారు రామాయంపేట కు 44 సంవత్సరాలుగా అనుబంధంగా కార్యక్రమాలు కొనసాగుతున్నాయని ఆయన అన్నారు యువతరం చైతన్యాన్ని నిర్వహిస్తున్న నెహ్రు ఎక్కేంద్రం ఆధ్వర్యంలో యువతి యువకులకు ఉపాధి కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నారు అని తెలిపారు ఈ కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ డిగ్రీ కళాశాల జువాలజీ ఆచార్యురాలు డాక్టర్ కమల మాట్లాడుతూ ఆటల వల్ల మానస వికాసం శరీరంలో పేర్కొన్న మలినాలు తొలగిపోతాయన్నారు మేధస్సు మెదడు చైతన్య వంతంగా పనిచేస్తూ ఉంటుందని తెలిపారు యువతీ యువకులు బాలబాలికలు క్రీడలు కొనసాగించాలని ఆమె కోరారు ఈ కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ డిగ్రీ కళాశాల మరో జువాలజీ ఆచార్యురాలు ప్రవళిక తో పాటు ఫుట్బాల్ కబడ్డీ వాలీబాల్ షటిల్ బ్యాట్మెంటన్ రన్నింగ్ పోటీలలో గెలిచిన వారికి బహుమతి ప్రధానం జరిగింది ఈ కార్యక్రమంలో వాలీబాల్ బ్లాక్ లెవెల్ మొదటి బహుమతిని నార్సింగ్ రాహుల్ టీం గెలుచుకోగా రెండో బహుమతి రామాయపేట తండా గోపి టీం నిలిచింది షటిల్ టోర్నమెంట్లో సూర్య టీం గెలుచుకోగా రెండో బహుమతి హర్షవర్ధన్ టీం నిలిచింది ఫుట్బాల్లో యువజ్యోతి అకాడమీ మొదటి బహుమతి గెలుచుకోగా రెండో స్థానంలో హాస్టల్ టీం నిలిచింది గర్ల్స్ కబడ్డీ పోటీలలో మొదటి రెండు స్థానాలను సోషల్ వెల్ఫేర్ డిగ్రీ కళాశాల విద్యార్థులు గెల్చుకోగా రామయంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు మూడో స్థానంలో నిలిచారు వీరికి బహుమతులతో పాటు నెహ్రూ యువకేంది ఇచ్చిన ద్రోపత్రాలు కూడా అందించడం జరిగిందని యువజ్యోతి కోఆర్డినేటర్ సత్యనారాయణ తెలిపారు

## మోమిన్ పేట్ లోసిసి రోడ్ల కు మహర్దశ అభివృద్ధిలో దూసుకెళుతున్న ప్రభుత్వం





- న్యూ బస్టాండ్ నుండి కప్పల కుంట
- మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి

మోమిన్ పెట్ జనవరి 31( ప్రజా జ్యోతి )

అభివృద్ధి దిశలో ముందుకు సాగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి కి కృషి చేస్తుందని మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ సిరాజోద్దీన్ పేర్కొన్నారు శుక్రవారం మోమిన్ పెట్ మండల కేంద్రంలో శాసనసభాపతి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలో న్యూ బస్టాండ్ నుండి కప్పల కుంట వరకు సిసి రోడ్లు మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ సిరాజోదిన్ కలిసి ప్రారంభించారు ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేయడంలో ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోనికి వచ్చినంక మహిళలకు ఫ్రీ బస్సు ఉచిత కరెంటు 500 కే వంట గ్యాస్ రైతు భరోసా ఆత్మీయ భరోసా రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు మేనిఫెస్టో ఇచ్చిన హామీ నెరవేర్చడానికి కృషి చేస్తుందని అన్నారు రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వమే నని ఆయన కొనియాడారు అనేక రకాల అభివృద్ధి కి కృషి చేస్తుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ జస్ పటేల్ మైనార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అహ్మద్ మోహసిన్ రవి వెంకట్ ఉప సర్పంచ్ నర్సింలు గ్రామస్తులు నాయకులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు

## మోమిన్ పేట మండల పరిధిలోని శుక్రవారం నాడు టేకులపల్లి గ్రామములో శివస్వాముల ఆధ్వర్యంలో 108 కలిశాలతో మహా ఘట్టాభిషకం





మోమిన్ పెట్ జనవరి 31 ప్రజా జ్యోతి )

మహా పూజ ఘనంగా జరిగింది. శివ స్వాములు దుర్గామాత దేవాలయం నుండి పురవీధుల గుండా 108 కలశాలతో ఊరేగింపుగా, గొల్ల బీర్ల డోలు వాయిద్యాలతో, డిజె సౌండ్ లతో, హరిహర ద్వారములతో శివ నామస్మరణతో భారీ ఘటాభిషేక ర్యాలీని నిర్వహించారు. అనంతరం భక్తిశ్రద్ధలతో శివస్వాములు 108 కలశాల తో, పంచామృతాల, సుగంధ ద్రవ్యాలతో కలిసి శివలింగంపై మహా భిషేకం నిర్వహించారు. శ్రీ భ్రమరాంబ మల్లికార్జున ప్రాంగణంలో కలుశాలతో పాటు మహా అగ్నిగుండాలు ఏర్పాటు చేసి శివ స్వాముల గటాభిషేక పూజ తెలిపారు. మోమిన్ పేట్ మండల పరిధిలోని ఆయా గ్రామాల నుండి. చుట్టూ మండలాలైన నవపేట్. కొండాపూర్. సదాశివపేట్. మర్పల్లి. బంటారం. కోటిపల్లి. శంకర్పల్లి. సంగారెడ్డి మండలాల నుండి శివ స్వాములు పాల్గొనిరూ. టేకులపల్లి గ్రామానికి చెందిన మూమెంట్ సొసైటీ చైర్మన్ బండ విష్ణువర్ధన్ రెడ్డి అన్నదాన ప్రభువు మహా అన్నదాన ప్రసాదం వితరణ చేశారు. మల్లికార్జునస్వామి ఆల కార్యక్రమంలో ఆలయ అర్చకులు కర్ణం దిలీప్ కుమార్ గురుస్వామి గురుపదఅప్ప. మల్లేశం. శివారెడ్డి. శ్రీధర్ గౌడ్. పాండు. ప్రసాద్. కృష్ణ. వెంకట్.మహిపాల్ రెడ్డి. చంద్రశేఖర్.శివ స్వాములు పాల్గొన్నారు.

## పి.ఏ. సి.ఎస్. నిధుల దుర్వినియోగంపై డి. సి. ఓ. అధికారికి ఫిర్యాదు..

కల్హ్ ర్. 31. జనవరి ప్రజా జ్యోతి..

సంగారెడ్డి జిల్లాలోని కల్హేర్ మండలం లోని మార్డి పీ.ఏ.సీ.ఎస్. ఛైర్మన్ వెంకటేశం చేసిన నిధుల దుర్వినియోగంపై సంగారెడ్డి జిల్లా డీ.సీ.ఓ. అధికారికి వైస్ ఛైర్మన్ ఎన్నం సంగారెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలోని కార్యవర్గ సమావేశం నిర్వహించి ఫిర్యాదు చేశారు. నిధులు దుర్వినియోగం చేసిన ప్రస్తుత ఛైర్మన్ ను కార్యవర్గ సభ్యుడిగా, చైర్మన్ గా తొలగించాలని తీర్మానం చేశారు. తీర్మానాన్ని అనుసరించి చర్యలు తీసుకోవాలని కోరారు ఉన్నత అధికారికి విన్నవించారు.



## చెరువులో పడి యువకుడు గల్లంతు

- నర్సాపూర్ రాయరావు చెరువులో ఘటన



నర్సాపూర్(ప్రజాజ్యోతి)

నర్సాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రాయరావు చెరువులో పడి యువకుడు గల్లంతయ్యాడు. శుక్రవారం స్థానికులు, కుటుంబీకుల కథనం ప్రకారం నర్సాపూర్ పట్టణానికి చెందిన రాకేష్(32) భార్యా భర్తల మధ్య చిన్నచిన్న గొడవలు కాస్త పెద్దది కావడంతో భార్య, భర్తపై కోపగించుకుని నెల క్రితం పుట్టింటికి వెళ్ళింది.తరచూ తన భార్య, పిల్లలని గుర్తు చేసుకుంటూ మనోవేదన చెంది గురువారం రాత్రి అంజాధ 11 గంటల సమయానికి చెరువులో దూకి బలవన్మరణానికి పాల్పడ్డాడు .గమనించిన తన సోదరుడు కుటుంబ సభ్యులకు పోలీస్, అగ్నిమాపక కేంద్రానికి సమాచారం ఇవ్వడంతో గాలింపు చర్యలు చేపట్టిన ఫలితం లేకపోయింది.చీకటి పడటంతో గాలింపును నిలిపివేశారు.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ప్రతిష్టాత్మకంగా ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమం



జహీరాబాద్, జనవరి 31( ప్రజా జ్యోతి న్యూస్ )

జహీరాబాద్ మండలం హెూతి కే గ్రామము శివారు నందుగల తుల్జా భవాని మాత మరియు మహేశ్వరి మాత శ్రీ ఆయి మాత ఆలయము ప్రాంగ నము నందు సోమవారం శ్రీ వేణు భట్ మహారాజు ఆధ్వర్యంలో కర్ణాటక రాష్ట్రము నుండి వచ్చినవేద పండితు లచే ప్రతిష్టాత్మక మగ ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమం జరిగినది. ఇట్టి కార్యక్రమం నందున శ్రీమంత్ పూజారి గడ్డం జనార్ధన్, నరసింహా రెడ్డి సగ్గం శ్రీనివాస్, ఎర్రమల్లి సుధాకర్ ,మాణిక్యం చంద్రయ్య ,హరి, ప్రభు ,అంబదాస్, బెజగం సత్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మైల బోనం



టేక్మాల్ (ప్రజాజ్యోతి ప్రతినిధి):

మండల పరిధిలోని బొడ్మట్ పల్లిలో కురుమ సంఘం ఆధ్వర్యంలో శ్రీ బీరప్ప స్వామి జాతర మహెూత్సవ కార్యక్రమాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం మైల బోనం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.మైల బోనాన్ని గ్రామంలో నుండి ఊరేగిస్తూ వీర గంధాల వేషాధారణలతో నృత్యాలు చేస్తూ ఘనంగా ఊరేగించారు. అనంతరం బీరప్ప స్వామి దేవాలయం వద్ద ప్రత్యేక పూజ నిర్వహించి బోనాన్ని సమర్పించారు.

# పత్రికా సమాచార కార్యాలయం

**హైదరాబాద్** ఆకట్టుకునే కథనాల రూపకల్పనపై వర్క్ షాప్.. సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖతో కలిసి జేఎన్ఏఎఫ్ఏయూలో నిర్వహించిన డాన్సింగ్ ఆటమ్స్ స్టూడియోస్

వేవ్స్ లో భాగంగా నిర్వహిస్తున్న 'క్రియేట్ ఇన్ ఇండియా చాలెంజ్'లో పాల్గొనాలంటూ విద్యార్థులకు పిలుపు

31%ర్ జీుఅఋుతీఏ 2025, ఎఎసవతీుఋ్ఝుస

%అంతర్జాతీయ దృశ్య శ్రవ్య వినోద సదస్సు (వేవ్స్)లో భాగంగా నిర్వహిస్తున్న 'క్రియేట్ ఇన్ ఇండియా చాలెంజ్' పోటీల్లో యువత భాగస్వామ్యాన్ని పెంచడం కోసం నగరంలోని జవహర్ లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్, ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీలో డాన్సింగ్ ఆటమ్స్ స్టూడియోస్ తో కలిసి సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ విద్యార్థుల కోసం గురువారం వర్క్ షాప్ నిర్వహించింది.

'అన్ లాకింగ్: స్టోరీ టెల్లింగ్ వర్క్ షాప్' పేరుతో నిర్వహించిన ఈ వర్క్ షాప్ సందర్భంగా ప్రముఖ రచయిత – దర్శకురాలు, విజువల్ యానిమేషన్ స్టూడియో డాన్సింగ్ ఆటమ్స్ డైరెక్టర్ శ్రీమతి సరస్వతీ బుయ్యాల మాట్లాడుతూ.. ప్రేక్షకులకు, సంబంధిత రంగంలో నిపుణులను హత్తుకునేలా విద్యార్థులు కథలను రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు. తమలోని కథకులను ఆవిష్కరించడం ద్వారానే దేశ సృజనాత్మక భవితను దేదీప్యం చేయగలరని వ్యాఖ్యానించారు. ప్రభావవంతమైన ప్రదర్శనల రూపకల్పన ప్రధానమైన అంశమని ఆమె తెలిపారు. నిధులు, భాగస్వామ్యాలను పొందడానికి ఇది ఉపయోగపడుతుందన్నారు. మీడియా, వినోద రంగాలకు చెందిన అంతర్జాతీయ సదస్సు వేవ్స్ లో భాగంగా వచ్చే నెలలో నిర్వహిస్తున్న 'క్రియేట్ ఇన్ ఇండియా చాలెంజ్' పోటీల్లో పాల్గొనాల్సిందిగా విద్యార్థులను ఆమె కోరారు.

జేఎన్ఏఎఫ్ఏయూలో వర్క్ షాప్

క్రియేట్ ఇన్ ఇండియా ఛాలెంజ్ (సీఐసీ)కు భారత్ తో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఔత్సాహికులైన, నిపుణులైన సృజనకారుల





నుంచి విశేష స్పందన లభించింది. 70 వేల మందికి పైగా నమోదు చేసుకోగా, రిజిస్ట్రేషన్లు కొనసాగుతున్నాయి. ఈ పోటీ విభిన్న నేపథ్యాలకు చెందిన వ్యక్తులు, బృందాల దృష్టిని ఆకట్టుకుంది. తద్వారా ప్రభావవంతమైన సృజనాత్మకత, ఆవిష్కరణల కోసం సమగ్ర వ్యవస్థను ఏర్పరుస్తోంది. ప్రణాళికాబద్ధంగా ఎంపిక చేసి నిర్వహిస్తున్న 31 చాలెంజిల్లో.. సంగీతం, ప్రకటనలు, గేమింగ్, యానిమేషన్, వీఎఫ్ఎక్స్, చిత్ర నిర్మాణం, కామిక్స్, ఎక్స్ఆర్/వీఆర్, డిజిటల్ మీడియా, సోషల్ మీడియా వంటి విస్తృతశ్రేణి సృజనాత్మక విభాగాలున్నాయి. ప్రస్తుతం ఔత్సాహిక సృజనకారుల నుంచి నిపుణుల వరకు విస్తృత స్థాయిలో కళాకారులు భాగస్వాములవడానికి 25 పోటీల్లో ఇంకా అవకాశం ఉంది. దేశవ్యాప్తంగా ఉన్న కళాకారులను సాధికారులను చేయడంతోపాటు దేశంలోని సుసంపన్నమైన సృజనాత్మక విశిష్టతను చాటడం ఈ కార్యక్రమ లక్ష్యం. 28 రాష్ట్రాలు, 8 కేంద్రపాలిత ప్రాంతాల నుంచి క్రియేట్ ఇన్ ఇండియా చాలెంజిలో కళాకారులు భాగస్వాములయ్యారు.

ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ మంత్రప్రదంగా భావించే 'మేక్ ఇన్ ఇండియా, మేక్ ఫర్ ది వరల్డ్' లక్ష్యానికి అనుగుణంగా ఈ పోటీలను రూపొందించారు. 31 చాలెంజిల్లో 22 పోటీల్లో అంతర్జాతీయ స్థాయి భాగస్వామ్యానికి అవకాశం ఉంది. ఇది అంతర్జాతీయ వేదికపై భారత ప్రతిష్ఠను ఇనుమడింపజేయడం మాత్రమే కాకుండా.. దేశంలో పెద్దసంఖ్యలో ఉన్న సమర్థులైన కళాకారుల ప్రతిభను చాటుతుంది. 35 దేశాల నుంచి కళాకారులు భాగస్వాములవుతున్న ఈ కార్యక్రమం సృజనాత్మక ఉన్నతికి భారత్ ను నిలయంగా నిలపడంతోపాటు అంతర్జాతీయ సహకారాన్నీ పెంపొందిస్తోంది. 'క్రియేట్ ఇన్ ఇండియా' చాలెంజ్ సీజన్ 1 కళాకారులకు ప్రోత్సాహాన్నిస్తూ వారిని సాధికారులను చేస్తోంది. వారి ప్రతిభను చాటడానికి, గుర్తింపును పొందడానికి ఇది విశిష్టమైన వేదికను అందిస్తుంది. దేశ సృజనాత్మక రంగాన్ని బలోపేతం చేయడానికి తోడ్పాటును అందిస్తుంది.

## విద్యార్థులకు ఉపాధి

## అవకాశాలు ఇంకా మెరుగవుతాయి

### యూఎస్ కాన్సులేట్ పొలిటికల్ అండ్ ఎకనామిక్ అడ్వైజర్ ఫ్రాంక్ టెలుటో

**హైదరాబాద్ :** అమెరికా యూనివర్సిటీలలో విద్యను అభ్యసిస్తున్న, విద్యను అభ్యసించాలనుకుంటున్న విద్యార్థులకు భవిష్యత్తులో మరిన్ని ఉపాధి అవకాశాలు పెరుగుతాయని యుఎస్ కాన్సులేట్ పొలిటికల్ అండ్ ఎకనామిక్ అడ్వైజర్ ఫ్రాంక్ టెలుటో అన్నారు. బంజారా హిల్స్ లోని హయత్ ప్లేస్ హోటల్లో గ్లోబల్ ట్రీ సంస్థ ఆధ్వర్యంలో అమెరికా ఎడ్యుకేషన్ ఫెయిర్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఫ్రాంక్ మాట్లాడుతూ విద్యార్థులకు ట్రంప్ అధ్యక్షుడిగా వచ్చిన తర్వాత కొత్తగా వచ్చిన నిబంధనలు ఏమీ లేవని పాత నిబంధనలు అమలు చేస్తున్నారని అన్నారు. విద్యార్థులకు క్యాంపస్ లోపల వచ్చే పార్ట్ టైం ఉద్యోగాలు లీగల్ అని, క్యాంపస్ బయట చేసే ఉద్యోగాలు లీగల్ కాదని ఈ నిబంధనను మాత్రమే కఠిన తరం చేస్తున్నారని అన్నారు.విద్యార్థులకు సంబంధించిన ఎఫ్ఎన్, ఓపీటీ, సీపీటీ వంటి రూల్స్ ఏవీ మారలేదని తెలిపారు. గ్లోబల్ ట్రీ ఫౌండర్ శుభకర్ మాట్లాడుతూ అమెరికా యూనివర్సిటీలలో చదువుకోవాలని విద్యార్థులు తొలిసారి వీసా ఇంటర్వ్యూలకు హాజరవుతున్న విద్యార్థులు కొన్ని మెళకువలు, కొంత సబ్జెక్ట్ నాలెడ్జ్తో వీసాలను సులభంగా పొందవచ్చునిన అన్నారు. వీసా పొందేందుకు అవసరమైన మెళకువలను కూడా ఆయన వివరించారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మేకిన్ అమెరికా నినాదం వల్ల వేలాది మంది మన విద్యార్థులకు సైతం ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అన్నారు. ఈ సందర్భంగా వందకుపైగా ప్రఖ్యాత యూనివర్సిటీల ప్రతినిధులతో విద్యార్థుల సందేహాలు నివృత్తి చేస్తున్నట్లు గ్లోబల్ ట్రీ సీఈవో శ్రీకర్ తెలిపారు. ఏ యూనివర్సిటీల్లో స్కాలర్షిప్లు ఇస్తున్నారో, వసతులు, అందిస్తున్న కోర్సుల గురించి అవగాహన కల్పించినట్లు తెలిపారు.

## హైదరాబాద్ నుంచి బ్యాంకాక్

## పుకేట్ కు డైరెక్టు ప్లైట్

**రంగారెడ్డి :** శంషాబాద్ విమానాశ్రయం నుండి బ్యాంకాక్ పుకేట్ విమానాశ్రయానికి నేరుగా విమాన సర్వీసులను ఎయిర్ ఇండియా ఎక్స్ ప్రెస్ శుక్రవారం ప్రారంభించింది. బుధ, శుక్ర, ఆదివారాల్లో వారానికి 3 ట్రిప్పుల చొప్పున హైదరాబాద్ నుండి పుకెట్ కు విమానాలను నడపనుంది. హైదరాబాద్తో అంతర్జాతీయ ప్రయాణాలను అనుసం ధానం చేయడమే లక్ష్యంగా పెట్టుకుంది. హైదరాబాద్ నుండి బ్యాంకాక్ లోని పుకెట్ కు విమాన సర్వీసులను ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని ఎయిర్పోర్ట్ సీఈవో ప్రదీప్ పాణికర్ కోరారు.

## గురుకుల పాఠశాలో అగ్ని ప్రమాదం

**కొమురంభీం ఆసిఫాబాద్ :** కాగజ్నగర్ పట్టణంలోని పెట్రోల్ పంపు సమీపంలోని జ్యోతి బాపులే బాలుర గురుకుల పాఠశాలలోని వంటశాలలో గ్యాస్ లీక్ కావడంతో మంటలు ఒక్కసారిగా చెలరేగాయి. సమాచారం అందుకోగానే ఫైర్ ఇంజన్ సంఘటనా స్థలానికి చేరుకుంది. మంటలను అదుపు చేసింది. అదృష్టవశాత్తు ఎటువంటి ప్రమాదం చోటుచేసుకోలేదు

## కేతేపల్లి ఆరోగ్య కేంద్రాన్ని

## పరిశీలించిన కలెక్టర్

**నల్గోండ :** నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కేతేపల్లి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం పరిశీలించారు. డాక్టర్లు, సిబ్బంది పనితీరు బాగుందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అభినందించారు. ఆస్పత్రి ద్వారా నిర్వహిస్తున్న వైద్య సేవలపై ఆమె ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అర్చనతో ఆరా తీశారు. సాధారణ డెలివరీలు, మాతా, శిశు సంరక్షణ తదితర అన్ని అంశాల పట్ల ఆమె సంతృప్తి వ్యక్తం చేస్తూ.. ఆసుపత్రి వైద్యులు, సిబ్బందిని అభినందించారు. లేబర్ రూమ్ ను మరింత పటిష్టపరిచేందుకు చర్యలు తీసుకుంటామని, డ్రైనేజీ సమస్యను పరిష్కరిస్తామని, ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రానికి వచ్చే రహదారి వెంట లైట్లు ఏర్పాటు చేసేందుకు తక్షణమే ఆదేశాలు జారీ చేశారు. అనంతరం.. అంగన్వాడి కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేసి అంగన్వాడి కేంద్రం ద్వారా చిన్న పిల్లలకి అందిస్తున్న పౌష్టికాహారం, ఇతర బరువు తూచే యంత్రాలు, పిల్లల వివరాలు అన్నింటిని అడిగి తెలుసుకున్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ ప్రాణాలు కాపాడుకోవాలి

**కలెక్టర్ పమేలా సత్పతి**

**ఎస్ఆర్ ఆర్ కాలేజీ నుంచి సర్కస్ గ్రౌండ్ వరకు హెల్మెట్ ర్యాలీ**

**ముగిసిన రోడ్డు భద్రత మాసోత్సవం**

**కరీంనగర్ :** వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ ప్రాణాలు కాపాడుకోవాలని కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. రోడ్డు భద్రత మాసోత్సవం ముగింపు కార్యక్రమంలో భాగంగా జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఎస్ఆర్ఆర్ కాలేజీ గ్రౌండ్ లో జెండా ఊపి హెల్మెట్ ర్యాలీని రోడ్ సేఫ్టీ చైర్ పర్సన్, కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం గీతా భవన్ వద్ద ఉన్న సర్కస్ గ్రౌండ్ వరకు హెల్మెట్లు ధరించి బైక్ ర్యాలీ నిర్వహించారు. కలెక్టర్, ఇతర ఉన్నతాధికారులు హెల్మెట్ ధరించి బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్కస్ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడారు.